లోపలి పేజీల్లో
వాతావరణం.. నిత్య అధ్యయనం 8-9లో
పరిశుభ్రతకు.. పరీక్ష 10లో

ఈనాడు
జగిత్యాల
గురువారం 4 జనవరి 2018 16 పేజీలు

# రుణ విజేత

- మంజూరు, తిరిగి చెల్లింపుల్లో జిల్లాకు ప్రథమ స్థానం
- రెండోసారి రాష్ట్ర స్థాయి పురస్కారం




**బీర్‌పూర్ మండలంలోని కొల్వాయికి చెందిన చుక్క బాగ్యలక్ష్మీ పదేళ్ల క్రితం 15 మందితో కలిసి మహిళా సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. అప్పటి నుంచి ఎప్పటికప్పుడు నెల నెలా సమావేశాలతోపాటు ప్రతి నెల పొదుపు చేసుకుంటూ వస్తున్నారు. ఇందులో బ్యాంకు లింకేజీ డబ్బులతోపాటు స్త్రీనిధి నుంచి ఆదాయాభివృద్ధి కోసం రుణం తీసుకున్నారు. తిరిగి చెల్లించారు. ఆ తర్వాత కిరాణం దుకాణం కోసం రూ. 50 వేలు రుణం పొందారు. తీసుకున్న రుణాన్ని సకాలంలో చెల్లిస్తూ కుటుంబానికి ఆర్థికంగా ఆసరగా నిలుస్తున్నారు.**

**-న్యూస్‌టుడే, బీర్‌పూర్**

గ్రామీణ ప్రాంతాల్లో సూక్ష్మ రుణ వేధింపులతో ఎంతో మంది నిరుపేదలు తీసుకున్న రుణాలు చెల్లించలేక ఆత్మహత్యలు చేసుకున్నారు. వేధింపుల నుంచి విముక్తి కోసం స్వశక్తి మహిళా సంఘాల సభ్యుల కోసం 2011లో స్త్రీనిధి బ్యాంకును ప్రారంభించారు. రాష్ట్రంలోని ప్రతి మండల సమాఖ్య నుంచి రూ. 10 లక్షల పెట్టుబడి పెట్టగా రూ. 10వేల సభ్యత్వం తీసుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పట్లో రూ. 50 కోట్లు జమ చేయగా ప్రభుత్వం మరో రూ. 50కోట్లను అందించింది. ఇలా రూ. 100కోట్ల పెట్టుబడితో గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద కుటుంబాలకు వ్యక్తిగత అవసరాలకు స్త్రీనిధి నుంచి రుణాలు అందించడం ప్రారంభించి ప్రస్తుతం రూ. 2వేల కోట్ల రుణాలు అందించేలా ఎదిగింది. జిల్లాలో స్త్రీనిధి బ్యాంకు నుంచి గత మూడేళ్లలో రాష్ట్రంలోనే అత్యధికంగా రుణాలు అందిస్తూ మహిళా సభ్యుల ఆదాయాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతోంది. జిల్లాలో వరుసగా రెండోసారి రుణాల మంజూరులో ప్రథమ స్థానంలో నిలిచి అవార్డు సొంతం చేసుకుంది.

సారంగాపూర్ మండలంలోని రేచపల్లికి చెందిన జిన్న రామక్క ఆర్థిక ఇబ్బందులతో కుటుంబ పోషణ భారంగా ఉండేది. స్త్రీనిధి నుంచి రూ. 50వేల రుణం పొందారు. గ్రామంలో హోటల్ నడిపిస్తూ ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నారు. గతంలో ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొన్న రామక్క ప్రస్తుతం ఆదాయాభివృద్ధి సాధిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. గతంలో సూక్ష్మరుణ వేధింపులతో ఎంతగానో అవస్థలు పడ్డ మహిళలకు ప్రస్తుతం స్త్రీనిధి రుణాలు ఆసరాగా నిలుస్తున్నాయని రామక్క పేర్కొంటున్నారు.






### అందిస్తున్నారిలా..

స్త్రీనిధి రుణాల మంజూరు ప్రారంభించడంతో గ్రామీణ ప్రాంతాల్లో మహిళల వ్యక్తిగత అవసరాలు తీరడమే కాకుండా ఆదాయాభివృద్ధి కోసం చిన్న పరిశ్రమలను ఏర్పాటు చేసుకునేందుకు ముందుకు వచ్చారు. స్వశక్తి మహిళా సభ్యులకు రూ. 25వేలు అందించడం ప్రారంభించి ప్రస్తుతం రూ. లక్ష వరకు అందిస్తున్నారు. ఇందులో మూడు విభాగాలుగా మిగతా 2లో..



ఆరోగ్య కిట్లను అందిస్తున్న కలెక్టర్ శరత్

## ముంపు బాధిత రైతులకు
# అండగా ఉంటాం
## జిల్లా కలెక్టర్ శరత్


**సారంగాపూర్, న్యూస్‌టుడే:** రోళ్ల వాగు ప్రాజెక్టు ఆధునికీకరణతో ముంపునకు గురవుతున్న రైతులకు సరైన పరహారం అందించి, అండగా నిలుస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ పేర్కొన్నారు. బుధవారం సారంగాపూర్‌లో ముంపు రైతులతో సమావేశం నిర్వహించారు. రైతులకు ప్రభుత్వ ఉత్తర్వుల ఆధారంగా చెల్లించాల్సిన పరిహారం కంటే అదనంగా చెల్లిస్తున్నామని, ఎకరానికి రూ. 7.50 లక్షల పరిహారం అందించనున్నట్లు ప్రకటించడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. మంత్రి హరీష్‌రావు, ఎంపీ కవిత, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిలు ఆధునికీకరణ పూర్తి చేయాలని తరచూ సమీక్ష సమావేశం నిర్వహించి వివరాలు సేకరిస్తున్నట్లు చెప్పారు. ముంపు భూములలో భూములు లేని రైతుల జాబితా తయారు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయని వాటిని పూర్తి స్థాయిలో పరిశీలించి పరిహారం అందించాలని జడ్పీటీసీ సభ్యురాలు భూక్య సరళ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. మండలంలోని బట్టపల్లి వరకు ఎస్సారెస్పీ నీరు అందేలా చూడాలని రైతులు ఆయన దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులను పర్యవేక్షించి నీరు అందేలా చూస్తామని హామీచ్చారు. కార్యక్రమంలో జిల్లా సంయక్త పాలనాధికారి రాజేశం, ఆర్డీవో నరేందర్, ఎంపీపీ కొల్ముల శారద, జడ్పీటీసీ సభ్యురాలు భూక్య సరళ, ఎస్సారెస్పీ ఈఈ శ్రీనివాస్‌రావు, డీఈఈ చక్రునాయక్, తహసీల్దార్లు మిగతా 2లో..

# విదేశాలకు మన మామిడి

- తొలుగుతున్న అడ్డంకులు
- శంషాబాద్ వద్ద రెండు ప్యాక్ హౌజుల నిర్మాణం

**జగిత్యాల వాణిజ్యం, న్యూస్‌టుడే:**

**మధుర ఫలమైన మామిడిని పండించే జగిత్యాల జిల్లా రైతాంగానికి ఈసారి మంచి అవకాశం అందుబాటులోకి రానుంది... దశాబ్దాలుగా నాణ్యమైన మామిడిని పండిస్తూ ఇతర రాష్ట్రాలకు పంపిస్తున్నా.. విదేశాలకు ఎగుమతి చేయడం లేదు. గత ఏడాది భారత ప్రభుత్వ వ్యవసాయ ఆహార పదార్థాల శుద్ధి ఎగుమతుల సమాఖ్య (అపెడ) ద్వారా మామిడిని ఎగుమతి చేసేందుకు రైతుల నుంచి దరఖాస్తులను తీసుకోగా శిక్షణ సైతం చేపట్టారు.. ఈసారి హైదరాబాద్ శంషాబాద్‌లో రెండు ప్యాక్ హౌజులను నిర్మిస్తుండటంతో ఎగుమతి అవకాశాలు మెరుగయ్యాయి. ఈ క్రమంలో అపెడ జిల్లాను మొదటి ప్రాధాన్యం కింద తీసుకోవడంతో భవిష్యత్తు అవకాశాలను పెంచనుంది.**



పూతవచ్చిన మామిడిచెట్లు

ప్రతి ఏడాది హైదరాబాద్ నుంచి 720 టన్నుల మామిడి మాత్రమే విదేశాలకు చేరేవి. చిత్తూరులోనే ప్యాక్‌హౌజ్ ఉండటంతో చెన్నై నుంచే అధికంగా ఎగుమతి చేసేవారు. ఈసారి శంషాబాద్ విమానాశ్రయం సమీపంలో నిర్మిస్తున్న రెండు ప్యాక్‌హౌజ్‌లు అందుబాటులోకి రానుండటంతో వ్యాపారులు ఇక్కడి నుంచి విదేశాలకు మామిడిని ఎగుమతి చేయనున్నారు. ఈ క్రమంలో జగిత్యాల జిల్లాలోని మామిడి అత్యంత నాణ్యతగా ఉండటంతో ఎగుమతికి అనుగుణంగా పలు చర్యలు చేపట్టడం దీర్ఘకాలికంగా లాభించనుంది. గతంలో జపాన్ తదితర దేశాలకు కాయలను పంపుతుండగా దక్షిణ కొరియా, ఇరాన్, న్యూజిలాండ్ దేశాలకు భవిష్యత్తు ఎగుమతి అవకాశాలను అపెడ అందిపుచ్చుకుంది. అపెడ ద్వారా సేకరించి ఎగుమతి చేయడానికిగాను కొన్ని పద్ధతులను రైతులు పాటించాల్సి ఉంటుంది. నిర్ధేశిత మోతాదు లోపు రసాయన ఎరువులు, పురుగుమందులను వాడి ఉండాలి, సేంద్రియ ఎరువులను అధికంగా వినియోగించాలి. పండిన పండ్లలో అఫ్లాటాక్సిన్ (విషతుల్యాలు), పురుగుమందుల అవశేషాలు లేకుండా ఉండాలి. రైతులు తమ మామిడిని ఇవ్వడానికి ముందుకువచ్చి నిరుడు 190 మందివరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో చాలామంది సేంద్రియ పద్ధతులను అవలంబిస్తున్నారు. అపెడ ప్రతినిధులు వచ్చి తోటలోని కాయల నాణ్యతను పరిశీలిస్తారు. ఒకవేళ నిర్ధేశిత ప్రమాణాలుంటే ఈ పంట కాయలను తీసుకుంటారు. లేదా రైతులకు యాజమాన్యం తెలిపి వచ్చే పంట కాలం నుంచి కాయలను తీసుకెళ్లే ఏర్పాట్లు చేస్తారు. రైతుల తోటల్లో రసాయన మందుల ప్రభావం ఎక్కువుంటే రెండుమూడు సంవత్సరాలపాటు ఆచరించాల్సిన పద్ధతులను వివరిస్తారు. రైతులు ఫిబ్రవరి నెలాఖరులోగానే మందుల పిచికారిని పూర్తిచేయాలి. కాయల పెరుగుదలకు పోషకాలను అందించాలి, నేలను బట్టి నీటి తడులను సక్రమంగా అందించాలి.

### జిల్లాకు లాభమే

జగిత్యాల జిల్లాలో 11,600 మంది రైతులు 17,700 హెక్టార్లలో మామిడిని వాణిజ్య పద్ధతిన పండిస్తున్నారు. హెక్టారుకు సరాసరిగా 7-11 టన్నుల కాయల దిగుబడి వస్తుంది. జిల్లాలో సాధారణ పరిస్థితుల్లో 1,32,750 టన్నుల మామిడి కాయలు ఉత్పత్తి అవుతాయి. బంగినపల్లి, హిమాయత్, దశేరి, రసాలు తదితర రకాల కాయలను జిల్లాలోని రైతులు పండిస్తుండగా మిగతా 2లో..

# రుణ విజేత


పొదుపు సమావేశం నిర్వహిస్తున్న మహిళలు

**(మొదటి పేజీ తరువాయి)** జనరల్, మైక్రో, టైనీ రుణాలు అందిస్తున్నారు. ఈ రుణాలకు వడ్డీ లేకపోవడంతో కూడా మహిళలు తీసుకునేందుకు ముందుకు వస్తూ వ్యక్తిగత అవసరాలకు వినియోగించుకుంటున్నారు. వ్యక్తిగతంగా ఆర్థికాభివృద్ధి సాధించేందుకు రుణాలు ఎంతగానో ఉపయోగపడున్నాయి. స్త్రీనిధి నుంచి 92 రకాల అవసరాల కోసం రుణాలు అందిస్తున్నారు. ఈ ఏడాది మహిళా సభ్యుల్లోని పిల్లలకు సైకిల్, సెల్‌ఫోన్ కొనుగోలుకు కూడా అందిస్తున్నారు. వ్యక్తిగత బీమా కూడా ఉండటంతో రుణం తీసుకున్న మహిళ చనిపోయినట్లయితే రుణం మొత్తం మాఫీ అవుతుంది. గతంలో సంఘంలోని 15 మందిలో కేవలం ఆరుగురికి మాత్రమే రుణం అందించే వారు. ప్రస్తుతం అలా కాకుండా ఆరు నుంచి తొమ్మిది మందికి రుణాలు అందిస్తున్నారు. బ్యాంకు లింకేజీ ద్వారా అయితే సంఘంలోని సభ్యులందరికీ వర్తించడమే కాకుండా ఎక్కువ మొత్తంలో అందిస్తుండగా, స్త్రీనిధి నుంచి సంఘం సభ్యురాలి వ్యక్తిగత ఆదాయాభివృద్ధి కోసం అందిస్తుండటంతో ఎక్కువగా దీని నుంచే రుణం తీసుకుంటున్నారు. తీసుకున్న మహిళలు రుణాలు చెల్లించడంలోనూ రాష్ట్రంలో ఆదర్శంగా నిలుస్తుండటంతో లక్ష్యాన్ని ఏటేటా పెంచుతూ రుణాలు అందిస్తుండటం విశేషం.

### మూడేళ్లలో రాష్ట్రంలో అత్యధిక స్త్రీనిధి రుణాలు

జిల్లాలో ఏటా రూ. కోట్ల రుణాలు అందించడమే కాకుండా వాటి చెల్లింపుల్లో కూడా మహిళలు ఆదర్శంగా ఉండటంతో ప్రతి ఏటా లక్ష్యాన్ని పెంచుకుంటూ పోతూ మహిళల ఆర్థికాభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. గత మూడేళ్లుగా జగిత్యాల జిల్లా రాష్ట్రంలోనే అత్యధిక రుణాలు అందించి ఆదర్శంగా నిలుస్తోంది. ఇందులో 2014-15లో 12,457 సంఘాలకు రూ. 63.52కోట్లు, 2015-16లో 12,436 సంఘాలలోని మహిళా సభ్యులకు రూ.63.34కోట్లు, 2016-17లో 13,984 సంఘాలకు రూ.78.53కోట్లు అందించారు. గతేడాది రాష్ట్ర వ్యాప్తంగా రూ.1600కోట్లు కేటాయించగా జగిత్యాల జిల్లాలో 13,981 సంఘాలు ఉండగా ఇందులో 579 గ్రామైక్య సంఘాలకు రూ.75కోట్లు లక్ష్యాన్ని నిర్దేశించినప్పటికీ లక్ష్యానికి మించి రూ. 78.54 కోట్లు అందించి రాష్ట్రంలో ఆదర్శంగా నిలిచి ఉత్తమ అవార్డు అందుకున్నారు. జిల్లాలో గతేడాది కంటే ముందు సంవత్సరం కూడా లక్ష్యానికి మించిన రుణాలు అందించడంతో రాష్ట్రంలోనే ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రథమ స్థానంలో నిలవడంతో అప్పటి డీఆర్డీఏ పీడీ, ప్రస్తుత జగిత్యాల డీఆర్‌డీవో అరుణశ్రీకి అవార్డును అందజేయగా ఈ ఏడాది కూడా రాష్ట్ర అవార్డులను జగిత్యాల జిల్లా కైవసం చేసుకుంది. స్త్రీనిధి రుణాలు వినియోగించుకుంటూ చిన్న చిన్న పరిశ్రమలు, దుకాణాల ఏర్పాటుతో ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నారు.

### రుణవేధింపులకు విముక్తి

**- రాంనారాయణ, జిల్లా స్త్రీనిధి మేనేజర్**



స్త్రీనిధి ద్వారా రుణాలు తీసుకున్న మహిళలు ఆదాయాభివృద్ధి సాధిస్తూ తోటి మహిళలకు ఆదర్శంగా నిలుస్తున్నారు. రుణాలను సద్వినియోగం చేసుకోవడంతోపాటు తిరిగి చెల్లించడంతో రాష్ట్రంలోనే జిల్లా ఆదర్శంగా నిలిచింది. రెండేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం అవార్డు అందించడం మహిళల సహకారంతోనే సాధ్యమైంది. ఈ ఏడాది కూడా లక్ష్యానికి మించి రుణాలు అందించేందుకు ప్రణాళికలు తయారు చేసి ఇప్పటి వరకు 7901 సంఘాలలోని మహిళలకు రూ. 47.10 కోట్లు అందించాం. స్త్రీనిధి రుణాలు అందించడంతో గ్రామాల్లో రుణ వేధింపులు తగ్గడమే కాకుండా మహిళలకు పొదుపు చేసుకోవడం అలవర్చుకున్నారు.

# విదేశాలకు మన మామిడి


మామిడికాయలు (పాతచిత్రం)

**(మొదటి పేజీ తరువాయి)** ఉత్తర తెలంగాణలోనే పెద్దదైన మామిడి మార్కెట్ జగిత్యాల చల్‌గల్‌లో ఉంది. జగిత్యాల నుంచి దేశంలోని అన్ని రాష్ట్రాలతో పాటుగా బంగ్లాదేశ్ తదితర దేశాలకు సైతం కాయలను తరలిస్తారు. నాణ్యతరీత్యా జగిత్యాల మామిడికి దిల్లీ మార్కెట్‌లో మంచి గిరాకీ ఉన్నా స్థానిక రైతులకు ధరలు ఆశించినట్లు దక్కడం లేదు. ప్రతిఏటా సీజన్ ప్రారంభంలో పలికిన ధర సీజన్ ముమ్మరమయ్యే నాటికి సగానికి పడిపోవటం రైతులను తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. స్థానిక మార్కెట్‌లోనూ ఇష్టారీతిన క్రయ విక్రయాలు, కోతలతో చాలామంది రైతులు నాగ్‌పూర్‌కు నేరుగా కాయలను తీసుకెళ్లి విక్రయిస్తారు. స్థానికంగా పలికే ధరలపై అసంతృప్తితో ఉన్న రైతులు గతంలో చల్‌గల్ యార్డుకు వచ్చిన మంత్రి హరీశ్‌రావుకు సైతం తమగోడును వెళ్లబోసుకున్నారు. ఉద్యానశాఖ అధికారుల నివేదికలతో పాటుగా రాష్ట్ర ప్రభుత్వ చొరవతో ఎగుమతికి అపెడా ముందుకురావడంతో ఎగుమతి అవకాశాలు అన్నదాతలకు మంచి అవకాశంగానే చెప్పవచ్చు. రైతులు సేంద్రియ పద్ధతుల్లో పండించిన మామిడిని విదేశాలతో పాటుగా 'అపెడా' ఇచ్చే సేంద్రియ సర్టిఫికెట్‌తో మన దేశంలోని పెద్దపెద్ద కంపనీలకు, మాల్స్‌కు తరలించే వీలుంటుంది. దీంతో ధరల్లో కనీసం 30-79 శాతం వరకు అధికంగా ధరలు పలికి రైతులకు లాభిస్తుంది. సేంద్రియ పద్ధతులను పాటిస్తే మామిడి చెట్లు కూడా ఎక్కువ సంవత్సరాలు ఫలసాయాన్ని అందిస్తాయి. పర్యావరణ కాలుష్యం తగ్గుతుంది, స్థానిక వినియోగదారులకూ నాణ్యమైన పండ్లు అందుబాటులోకి వస్తాయి. సాధారణంగా ఇతర జిల్లాలతో పోలిస్తే జగిత్యాల ప్రాంత రైతులు రసాయన ఎరువులను, పురుగు మందులను చాలా తక్కువగానే వాడతారు. మరో వైపు పదేళ్లు దాటిన చెట్లకు చాలామంది రైతులు రసాయన ఎరువుల వాడకాన్ని నిలిపివేస్తారు. దీనికితోడుగా జిల్లాలో అత్యధికంగా మామిడిని ఎర్రగరప నేలల్లో పండిస్తుండగా భూమిలో పొటాష్ పోషకం సమృద్ధిగా ఉండటం, సాగునీటి వసతి, వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు, గాలిలో తేమశాతం తక్కువుండటం, పొడివాతావరణం తదితరాలతో నాణ్యత, రుచి, మన్నికరీత్యా జగిత్యాల మామిడికి దేశవ్యాప్త గుర్తింపుంది. ఈ కారణాలతో జగిత్యాల మామిడి సులువుగానే ఎగుమతికి సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో 'అపెడ' రంగప్రవేశంతో జగిత్యాల మామిడి రైతులకు దీర్ఘకాలికంగా చాలా ప్రయోజనాలు దరిచేరతాయి. ఇందుకుగాను యువరైతులు, మామిడి రైతుల సంఘాలు ప్రత్యేకంగా చొరవ తీసుకుంటేనే అన్నదాతలందరికీ లాభిస్తుంది.

### *జగిత్యాల రైతులకు ఇది మంచి అవకాశం*

**- జె.ప్రతాప్‌సింగ్, జిల్లా ఉద్యానశాఖ అధికారి, జగిత్యాల**



మామిడి కాయల ఎగుమతికి పలుమార్లు విన్నవించడంతో 'అపెడ' జగిత్యాల జిల్లాలోని పరిస్థితులను పరిశీలించి ఎగుమతికి ఎంపిక చేసింది. అపెడ జగిత్యాల జిల్లాకు అవకాశం కలిగించడం ఇక్కడి రైతులకు దక్కిన మంచి అవకాశంగా చెప్పవచ్చు. ప్రస్తుతం అపెడ అధికారులను సంప్రదించగా త్వరలోనే జిల్లాలో రైతులకు శిక్షణను ఏర్పాటు చేస్తామన్నారు. ఎగుమతి మొదలైతే జగిత్యాల మామిడికి అంతర్జాతీయ గుర్తింపు లభించి రైతులు లాభపడతారు.

### *బంగినపల్లి రకానికి ఎగుమతి అవకాశమెక్కువ*

**- డాక్టర్ సుధాకర్, అపెడ జీఎం, హైదరాబాద్**



మనదేశంలో కేసర్, అల్ఫాన్సో తదితర రకాలకు ఎగుమతి అవకాశాలున్నా బంగినపల్లికే మంచి ప్రాధాన్యం ఉంది. జిల్లాలో బంగినపల్లి రకమే అధిక విస్తీర్ణంలో సాగులో ఉన్నందున రైతులకు మంచి అవకాశంగా చెప్పవచ్చు. అపెడ, ఉద్యానశాఖ ద్వారా తరచూ సదస్సులు, శిక్షణిస్తాం, ఎగుమతికి కావాల్సిన మామిడి ప్యాక్‌హౌజ్ నిర్మాణానికి 50-75 శాతం రాయితీ ఇస్తాం. శంషాబాద్‌లో ప్యాక్‌హౌజ్‌లను నిర్మిస్తుండగా వ్యాపారులు మహారాష్ట్రలోని కొల్హాపురితో పాటుగా జగిత్యాల జిల్లానుంచి మామిడి ఎగుమతికి సిద్ధంగా ఉన్నారు.

## బలహీనవర్గాలకు రాజ్యాధికారమే లక్ష్యం

**సిరిసిల్లపట్టణం, న్యూస్‌టుడే:** బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారమే సర్వరోగనివారిణి అని బీసీ సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు, శాసనసభ్యులు ఆర్.కృష్ణయ్య అన్నారు. సిరిసిల్లలోని శివనగర్ శివాలయంలో బుధవారం జరిగిన సావిత్రిబాయిపూలే జయంతి వేడుకల్లో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం మహిళలను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దకులాల ఓట్ల శాతం తక్కువగా ఉందని, బడుగుబలహీనవర్గాల ఓట్లశాతంతోనే రాజ్యాలు ఏర్పడుతున్నాయని ఆయన అన్నారు. ఓటంటే తెల్లకాగితం కాదని రాజ్యాధికారం సాధించుకునే ఆయుధమని ఆయన అన్నారు.

## 3 లక్షల విలువైన గుట్కా పట్టివేత

**కరీంనగర్ నేరవార్తలు, న్యూస్‌టుడే :** జగిత్యాల నుంచి అక్రమంగా కరీంనగర్‌కు గుట్కా సరఫరా జరుగుతున్న సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ నిఘా ఏర్పాటు చేసి బుధవారం రూ.3 లక్షల విలువైన గుట్కాను పట్టుకున్నారు. కొన్ని రోజులుగా జగిత్యాల నుంచి గుట్కా సరఫరా జరుగుతున్న సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్, రెండో ఠాణా పోలీసలు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించారు. కరీంనగర్‌లోని శివథియేటర్ వద్ద బియ్యం నింపడానికి ఉపయోగించే సంచులతో ఉన్న వ్యక్తి పోలీసులు గుర్తించారు. వ్యక్తి ఒక్కడే ఉండటం, సంచులు ఎక్కువగా ఉండటంతో అనుమానం వచ్చిన పోలీసులు విచారించేందుకు అతని వద్దకు వెళ్తుండగా టాస్క్‌ఫోర్స్ పోలీసులను చూసి వ్యక్తి పారిపోవడానికి ప్రయత్నించాడు. అప్పటికే పథకంతో ఉన్న పోలీసులు వ్యక్తిని పట్టుకున్నారు. సంచులను తనిఖీ చేయగా దాదాపు 15 నుంచి 18 బస్తాల్లో నిషేధిత గుట్కా ఉత్పత్తులు కలిగి ఉండగా, వెంటనే అతన్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారణ జరిపి నిర్మల్ జిల్లా ఖానాపూర్‌కు చెందిన దొంతుల అక్షయ్‌గా గుర్తించారు. అక్షయ్ కొన్ని నెలలుగా ఆదిలాబాద్ జిల్లా జన్నారంకు చెందిన శేఖర్ నుంచి గుట్కాలు తీసుకొచ్చి అమ్ముతున్నట్లు విచారణలో తేలింది. అక్షయ్‌ని గుట్కా సహా రెండో ఠాణాకు తరలించారు. మరో నిందితుడు శేఖర్ పరారీలో ఉన్నాడు. దాడుల్లో టాస్క్‌ఫోర్స్ సీఐలు శ్రీనివాస్‌రావు, కిరణ్, రెండో ఠాణా సీఐ టి.మహేష్‌గౌడ్, ఎస్సై నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## నీటి కుంటలు నిర్మించుకోవాలి


రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏపీడీ సుందర వరదరాజన్

**కోరుట్ల గ్రామీణం, న్యూస్‌టుడే:** రైతులందరూ వ్యవసాయ క్షేత్రాల్లో నీటి కుంటలు (ఫాంపాండ్స్) నిర్మించుకోవాలని కోరుట్ల క్లస్టర్ ఉపాధిహామీ ఏపీడీ సుందర వరదరాజన్ పేర్కొన్నారు. బుధవారం కోరుట్ల మండలం అయిలాపూర్ మేజర్ గ్రామంలో 'ప్రధానమంత్రి క్రిషి సించాయి యోజన పథకం' కింద వర్షపు నీటి యాజమాన్యంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఏడీఏ మాట్లాడుతూ నీటి కుంటలు నిర్మించుకుంటే వర్షపు నీటిని అందులో నెలల తరబడి నిల్వ చేసుకోవడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. నీటి కుంట పరిమాణం బట్టి నీటిని నిల్వ చేసుకోవచ్చునని, ఈ నీటితో బిందు సేద్యం ద్వారా కూరగాయలను పండించుకొని అదనపు ఆదాయం పొందవచ్చని పేర్కొన్నారు. ఏవో లావణ్య, సర్పంచి రాజం, ఉపసర్పంచి లింగారెడ్డి, నరేందర్ రెడ్డి, కొంతం రాజం, సంజీవ్‌రెడ్డి, పుల్లారెడ్డి, అంజయ్య, రాజరెడ్డి, తుక్కారెడ్డి, బాబురావు, ఏఈవోలు మమత, ఫమీణ తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్ ఏజెంట్లపై ఎస్పీకి ఫిర్యాదు


ఫిర్యాదు స్వీకరిస్తున్న ఎస్పీ అనంతశర్మ

**జగిత్యాల, న్యూస్‌టుడే:** సౌదీ అరేబియాలో పని కల్పిస్తామని మోసం చేసిన గల్ఫ్ ఏజెంట్లపై పలువురు బాధితులు బుధవారం జిల్లా ఎస్పీ అనంతశర్మకు ఫిర్యాదు చేశారు. కోరుట్ల మండలం సర్పరాజ్‌పూర్‌కు చెందిన మధు, రమేశ్ గల్ఫ్‌లో ఉద్యోగం ఇప్పిస్తామని మోసం చేశాడని, వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 50 మంది జగిత్యాలకు తరలి వచ్చారు. ఎస్పీని కలిసి తమకు న్యాయం చేయాలని గోడు వెల్లబోసుకున్నారు. ఈ విషయమై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ఎస్పీ బాధితులకు హామీ ఇచ్చారు.

## ముంపు బాధిత రైతులకు అండగా ఉంటాం


రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ శరత్

**(మొదటి పేజీ తరువాయి)** వసంత, రాజేందర్, ఎంపీడీవో పుల్లయ్య, సింగిల్ విండో అధ్యక్షుడు సాగి సత్యంరావు, సర్పంచి బైరి మల్లేశం, ఎంపీటీసీ సభ్యురాలు మల్యాల సత్తమ్మ, జిల్లా రైతు సమన్వయ కమిటీ సభ్యుడు రమణ, జిల్లా సర్వేయర్ విఠల్, తదితరులు పాల్గొన్నారు.

### *కస్తూర్బా బాలికలకు ఆరోగ్య రక్షణ కిట్లు పంపిణీ*

జిల్లాలోని 14 కస్తూర్బా విద్యాలయాలకు 2200ల ఆరోగ్య రక్షణ కిట్లు అందిస్తున్నట్లు కలెక్టర్ శరత్ పేర్కొన్నారు. సారంగాపూర్ కస్తూర్బా బాలికలకు ఆరోగ్య కిట్లను అందించారు. ఈ సందర్భంగా బాలికలతో మాట్లాడుతూ.. గతేడాది పదోతరగతి ఫలితాల్లో జిల్లా అగ్రగామిగా నిలవగా అదే స్ఫూర్తితో ఈ ఏడాది సాధించాలని కోరారు. ప్రస్తుతం పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు 10జీపీఏ పాయింట్లు ఎంతమంది సాధిస్తారని అడగగా 12మంది చెతులెత్తడంతో అభినందించారు.

### తెరపై ఈనాడు



**జగిత్యాల**

బాలాజీ- ఎంసీఏ/మిడిల్‌క్లాస్ అబ్బాయి
నటరాజ్ - 2 కంట్రీస్
శ్రీనివాస - ఒక్క క్షణం
శ్రీరామ - హలో

**మెట్‌పల్లి**

లక్ష్మి- ఎంసీఏ/మిడిల్‌క్లాస్ అబ్బాయి
సాయికృష్ణ- 2 కంట్రీస్

**కోరుట్ల**

లక్ష్మి- ఎంసీఏ/మిడిల్‌క్లాస్ అబ్బాయి
కిన్నెర- హలో

# తపాలా బిళ్లల సేకరణకు ప్రోత్సాహం




## ● ఉపకార వేతనాలకు తపాలాశాఖ శ్రీకారం ● ఉమ్మడి జిల్లాలో ఈ నెల 7న పరీక్ష

**తెలంగాణచౌక్, న్యూస్‌టుడే:** తపాలాశాఖ అనగానే ఉత్తరాలు, మనీయార్డర్లు అనే భావన ఉండేది. శాస్త్రసాంకేతిక రంగంలో వచ్చిన మార్పులు, ప్రైవేట్ రంగంలో కొరియర్ వ్యవస్థ, చరవాణిలు, కంప్యూటర్లు, మెయిల్‌ల వినియోగం పెరిగిపోవడంతో తపాలశాఖ తన ప్రాభవాన్ని కోల్పోయింది. తిరిగి పూర్వవైభవం తేవడానికి, సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగుతోంది. పలు పథకాలు ప్రవేశపెట్టడంతో పాటు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలవద్దకు చేర్చుతుంది. దీంతో పాటు తపాలశాఖ ఆధ్వర్యంలో స్వాతంత్రోద్యమం, గాంధీ, నెహ్రూ లాంటి మహనీయులతో పాటు చరిత్ర, వివిధ రంగాలలో కృషి చేసిన వారిపై, ప్రపంచ తెలుగు మహాసభలు, పుష్కరాలు ఇలా పలు సందర్భాలలో తపాల బిల్లలను విడుదల చేస్తుంది. ఈ విషయంపై చాలా మందికి, ముఖ్యంగా విద్యార్థులకు అవగాహన ఉండదు. స్టాంపుల సేకరణపై విద్యార్థులను పోత్సహించడానికి కేంద్రప్రభుత్వం 2017లో దీన్ దయాళ్ స్పర్శ్ యోజన పథకాన్ని తెచ్చింది.

### దీన్‌దయాళ్ సర్శ్ యోజన

విద్యార్థులలో తపాలాబిల్లల సేకరణను ప్రోత్సహించడానికి కేంద్రప్రభుత్వం దీన్‌దయాళ్ సర్శ్ యోజన పథకాన్ని రూపొందించింది. ఈ పథకం ద్వారా స్టాంపుల సేకరణతో పాటు విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేయనున్నారు. దేశ వ్యాప్తంగా ఈ పథకం అమలు చేస్తున్నారు. దీని ద్వారా 1160 మంది విద్యార్థులు లబ్ధిపొందనున్నారు. ఇందుకోసం ప్రభుత్వ, ప్రైవేట్ (ప్రభుత్వ గుర్తింపు) పాఠశాలల్లో 6,7,8,9 తరగతులు చదువుతున్న విద్యార్థులకు ఈ అవకాశం కల్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కో తరగతి నుంచి పదిమంది విద్యార్థులు, మొత్తం 40 మంది విద్యార్థులను ఎంపిక చేసి వారికి ఉపకార వేతనాలు అందించాలని నిర్ణయించారు.

### విద్యార్థుల ఎంపిక....

దీన్‌దయాళ్ పథకం కింద ఎంపికకు తొలి దశలో 50 మార్కుల రాతపరీక్ష ఉంటుంది. ఇందులో ఉత్తీర్ణులైన వారిని 1:4 నిష్పత్తి ప్రకారం రెండో దశకు ఎంపిక చేస్తారు. రెండవ దశలో 16 తపాల బిల్లల సేకరణతో పాటు తపాలశాఖ ఇచ్చిన ప్రాజెక్ట్‌ను తయారు చేసి సమర్పించాల్సి ఉంటుంది. దీంతో పాటు వారు చదువుతున్న తరగతిలో చూపిన ప్రతిభ ఆధారంగా విజేతలను ఎంపిక చేస్తారు. ఎంపికైన విద్యార్థులకు నెలకు రూ. 500ల చొప్పున 12 నెలల పాటు (ఆరువేలు) ఉపకారవేతనాల కింద అందిస్తారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా కమిటీని ఏర్పాటు చేశారు.

### కరీంనగర్ డివిజన్‌లో 590 దరఖాస్తులు

దీన్‌దయాళ్ స్పర్శ్ యోజనకు సంబంధించి దరఖాస్తుల గడువు డిసెంబరు 29కి ముగిసింది. రాష్ట్ర వ్యాప్తంగా 7వేల దరఖాస్తులు రాగా కరీంనగర్ డివిజన్‌లో 590 దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు తపాలశాఖ కార్యాలయంలో రూ. 200లతో పిలాటెలి డిపాజిట్ కింద తల్లిదండ్రులతో కలిసి సంయుక్తంగా (జాయింట్) ఖాతాను తీస్తారు. ఇందుకు గాను తపాలశాఖ వారికి రూ. 150ల విలువగల వివిధ రకాల స్టాంపులను అందిస్తుంది. కొత్తగా వచ్చిన వాటితో పాటు పురాతన తపాల బిల్లలను పంపిస్తుంది. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈ నెల 7న పరీక్షను నిర్వహించనున్నారు. పరీక్షలో కరెంట్ ఎఫైర్స్, చరిత్ర, సైన్స్, జాగ్రఫీ, పిలాటలి అంశాలు ఉంటాయి. ఈ పథకం కింద ఎంపికైన విద్యార్థులు ఒక సంవత్సరానికి మాత్రమే ఉపకార వేతనం అందుతుంది. తిరిగి ఎంపికకు వచ్చే సంవత్సరం మరోసారి నిర్వహించే ప్రక్రియలో పాల్గొవాల్సి ఉంటుంది. ప్రతి సంవత్సరం ఎంపిక కొనసాగుతుంది.

**జిల్లాలో వచ్చిన దరఖాస్తులు**

| జిల్లా పేరు | దరఖాస్తులు |
|---|---|
| కరీంనగర్ | 161 |
| జగిత్యాల | 147 |
| రాజన్న సిరిసిల్ల | 282 |
| మొత్తం | 590 |

### విద్యార్థులకు మంచి అవకాశం

**-జె.పండరి, తపాలా శాఖ పర్యవేక్షకులు**



దీన్‌దయాళ్ స్పర్శ్ యోజన పథకం విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుంది. తపాల బిల్లలపై అవగాన కలగడంతో పాటు ఎంపికైన విద్యార్థికి నెలకు రూ. 500ల చొప్పున 12 నెలల పాటు చెల్లిస్తాం. దీంతో విజ్ఞానం పెరుగుతుంది. చరిత్ర, మహనీయుల గురించి తెలుసుకోవచ్చు. జిల్లాలో నిర్వహించే పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేశాం.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి ఈటల



పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి ఈటల, ఎంపీ వినోద్‌కుమార్

**వీణవంక, జమ్మికుంట గ్రామీణం, న్యూస్‌టుడే:** రైతుల సంక్షేమమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయంగా పని చేస్తుందని ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. బుధవారం వీణవంక మండలంలో రూ. 6 కోట్లతో నిర్మించిన వీణవంక, రామకృష్ణాపూర్, లస్మక్కపల్లి గ్రామాలలో చెక్‌డ్యామ్‌లతోపాటు రామకృష్ణాపూర్ వద్ద రూ. 4.8 కోట్లతో నిర్మించిన వాగుపై వంతెన, వీణవంకలో రూ. 18 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని కరీంనగర్ ఎంపీ వినోద్‌కుమార్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. అనంతరం సర్పంచి చిన్నాల అయిలయ్యాయాదవు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ జిల్లాలో రాబోయే ఆరు నెలల్లో కరవు అనేది లేకుండా ఉండేందుకు తగు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. 170 కిలో మీటర్ల పరిధిలో ఉన్న గోదావరి నదిపై మూడు చోట్ల ఎస్ఆర్ఎస్‌పీ స్థాయిలో ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి మధ్యమానేరుకు నీరందించనున్నట్లు తెలిపారు. ఉగాది నాటికి మండలంలోని 20 గ్రామాల పరిధిలో ఉన్న నిరుపేదలకు రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి అందిస్తామన్నారు. నలభై ఏళ్ల కాలంలో గత పాలకులు ఏరోజు రైతాంగ సమస్యల పట్ల చిత్తశుద్ధి చూపలేదని, తెలంగాణ ప్రభుత్వంలో మాత్రం రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు కావలసిన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పల్లెలకు చెక్‌డ్యాముల నిర్మాణంతో తాగు, సాగునీరుకు ఎలాంటి సమస్య ఉండదని పేర్కొన్నారు. ఎంపీ వినోద్‌కుమార్ మాట్లాడుతూ వ్యవసాయానికి 24 గంటల విద్యుత్‌ను ఇస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. రెండేళ్ల తరవాత తెలంగాణలో మిగులు విద్యుత్తు ఉండేందుకు ముఖ్యమంత్రి ప్రణాళిక సిద్ధం చేశారని, అందులో భాగంగా నల్గొండ జిల్లాలో యాదాద్రి పేరుతో, కొత్తగూడెం జిల్లాలో భద్రాద్రి పేరుతో రెండు విద్యుత్ ఉత్పాదక కేంద్రాలకు శంకుస్థాపన చేసి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. వీటితోపాటు రామగుండంలో నాలుగువేల మెగావాట్ల విద్యుత్తును త్వరలో ఉత్పత్తి చేసుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి చిన్నాల అయిలయ్యాయాదవు, ఎంపీటీసీ సభ్యురాలు గెల్లు పద్మ, జడ్పీటీసీ సభ్యుడు దాసారపు ప్రభాకర్, సింగిల్ విండో ఛైర్మన్ మాడ సాదవరెడ్డి, తెరాస మండల అధ్యక్షుడు గొర్రె రాజమౌళి, మోటం వెంకటేశ్, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న ఏజీయం రవిబాబు

# నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పథకాలు

**తెలంగాణచౌక్, న్యూస్‌టుడే :** నిరుద్యోగ యువతకు, వ్యవసాయం, అనుబంధ రంగాల్లో డిగ్రీ, డిప్లొమా చేసిన ఔత్సాహికులకు స్వయం ఉపాధి పథకాల ఏర్పాటుకు బ్యాంకుల ద్వారా రుణం, కేంద్ర ప్రభుత్వ రాయితీ(నాబార్డ్) ద్వారా వ్యవసాయ క్లీనిక్‌లు, వ్యాపార కేంద్రాలకు అవకాశం కల్పిస్తున్నట్లు నాబార్డ్ ఏజీయం డాక్టర్ రవిబాబు అన్నారు. బుధవారం కరీంనగర్‌లో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సమావేశ మందిరంలో కేంద్ర ప్రభుత్వ పథకాలైన అగ్రి క్లీనిక్, అగ్రి బిజినెస్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులు నూతన వ్యవసాయ పద్ధతులు పాటించడం, అధిక దిగుబడులు పొందడానికి, సలహాలు, సూచనలు ఇవ్వడానికి, అద్దె ప్రాతిపదికన వ్యవసాయ యంత్ర పరికరాలు ఇవ్వడానికి, దాణా పరిశ్రమ, పౌల్ట్రి, విత్తనశుద్ధి కేంద్రాలు, నర్సరీల ఏర్పాటు, నాణ్యమైన కూరగాయలు, పండ్ల మొక్కలు, భూ సారం, నీటి నాణ్యతా పరీక్షలు చేపట్టడానికి, ఎరువులు, పురుగు మందులు, నాణ్యమైన విత్తనాలు అందించడానికి, పుట్టగొడుగుల పెంపకం, శాస్త్రీయంగా పాడిపరిశ్రమ, గొర్రెల పెంపకం చేపట్టడానికి వ్యవసాయ క్లీనిక్, వ్యాపార కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడుతాయని చెప్పారు. ఈ పథకాల కింద రూ. 20 లక్షలు, ఐదుగురు సమూహం(గ్రూప్)గా ఏర్పడితే కోటి రూపాయాల వరకు రుణంగా పొందవచ్చని, ఇందులో సాధారణ విభాగం వారికి 36 శాతం రాయితీ, ఎస్సీ, ఎస్టీ, మహిళలకు 44 శాతం రాయితీని నాబార్డ్ నుంచి పొందవచ్చని వివరించారు. ఔత్సాహికులు రెండు నెలలు శిక్షణ పొందాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వి. శ్రీధర్, ఆత్మ పీడీ తేజోవతి, వేణుగోపాల్, వివిధ బ్యాంకుల అధికారులు, కేవీకే అధికారి, వ్యవసాయ, అనుబంధ రంగాల పట్టభద్రులు పాల్గొన్నారు.

# అసాంఘిక శక్తులను గుర్తించడానికే 'కార్డన్ సెర్చ్'

## ● కొండగట్టు ప్రాంతంలో విస్తృత తనిఖీలు ● 13మంది అనుమానితులను అదుపులోకి తీసుకొన్న పోలీసులు ● 31 ద్విచక్రవాహనాలు, 2 ఆటోలు, 3 వాహనాలు స్వాధీనం



అనుమానితులను ప్రశ్నిస్తున్న ఎస్పీ

**మల్యాల, న్యూస్‌టుడే:** డీజీపి ఆదేశాల మేరకు పట్టణ ప్రాంతాలతోపాటు పుణ్యక్షేత్రాల్లో అసాంఘిక శక్తులను గుర్తించడానికి కార్డన్ సెర్చ్ పేరుతో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అనంతశర్మ తెలిపారు. బుధవారం ఎస్పీ ఆదేశాల మేరకు మల్యాల మండలం కొండగట్టు (కింద) ప్రాంతంలో కార్డన్ సెర్చ్ పేరుతో దాదాపు 150 మంది పోలీసులు ఉదయం 5గంటల నుంచి 8గంటల వరకు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసులు పలువురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. సరైన పత్రాలు లేని ద్విచక్రవాహనాలను, ఇతర వాహనాలను కూడా స్వాధీనం చేసుకొన్నారు. కొన్ని దుకాణాల్లో అక్రమంగా విక్రయిస్తున్న గుట్కా ప్యాకెట్లను పట్టుకొన్నారు. అనంతరం కొండగట్టుకు చేరుకొన్న ఎస్పీ విలేకరులతో మాట్లాడుతూ ఎలాంటి గుర్తింపు పత్రాలు లేకుండా కొండగట్టు ప్రాంతంలో తిరుగుతున్న 13 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వేలిముద్రలను సేకరించినట్లు తెలిపారు. ఇరత రాష్ట్రాలు, జిల్లాల నుంచి కొండగట్టుకు వచ్చి స్థిరపడ్డ వ్యక్తులు ఎలాంటి గుర్తింపు పత్రాలు లేకుండా తిరగడంతో వారి గురించి పూర్తిస్థాయిలో విచారణ జరుపుతున్నట్లు వెల్లడించారు. ఆధునిక సాంకేతికతతో వారి వేలిముద్రలను హైదరాబాద్‌లోని నేర పరిశోధక విభాగానికి అనుసంధానించి నేరాల్లో వారికి ప్రమేయం ఉందీలేనిదీ తెల్చుకొని వదిలేస్తామని వివరించారు. కొండగట్టు పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు సరైన భద్రత కల్పించడానికి నేరాలను అరికట్టడానికి ఏ కార్డన్ సెర్చ్ చేపట్టినట్లు వివరించారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలులేని 31ద్విచక్రవాహనాలు, 2ఆటోలు, కారు, జీపు, ట్రాక్టరు స్వాధీనం చేసుకొన్నట్లు తెలిపారు. కొన్ని దుకాణాల్లో విక్రయిస్తున్న గుట్కా ప్యాకెట్లు పట్టుకొన్నప్పటికీ వాటిని సరఫరా చేస్తున్న వ్యక్తులను కూడా పట్టుకొంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు భద్రయ్య, ప్రతాప్, సీఐ శ్రీనివాస్‌చౌదరి, స్థానిక ఎస్సై నీలం రవి, ఆయా మండలాలకు చెందిన ఎస్సైలు శివకృష్ణ, కిరణ్‌కుమార్, జీవన్, రాజయ్య, మహేందర్, కిరణ్‌కుమార్, అంజయ్య, డిస్ట్రిక్ట్ గార్డ్స్, మరో 100మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రాయపేట ఎత్తిపోతల పథకానికి మహర్దశ

## రూ.22.18 కోట్లు మంజూరు

**ఈనాడు డిజిటల్, పెద్దపల్లి :** ఎస్సారెస్పీ చివరి ఆయకట్టు మండలాలైన కాల్వశ్రీరాంపూర్, ఓదెల మండలాలకు మహర్దశ రానుంది. బీడు భూములను సాగులోకి తీసుకొచ్చేందుకు ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు చేసిన ప్రయత్నం ఫలించింది. కాల్వశ్రీరాంపూర్ మండలంలో హుసెన్‌మియా వాగు ఆనకట్ట నుంచి కుడిపక్కన ఉన్న రాయపేట ఎత్తిపోతల పథకం నిర్మాణానికి మోక్షం లభించింది. బుధవారం నీటిపారుదల శాఖ రూ. 22.18 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మండలంలోని గంగారం గ్రామ పరిధిలోని రాయపేట గుట్టల ప్రాంతంలో నీటిని మళ్లించి అక్కడి నుంచి బీడుభూములకు సాగునీరందించే ఉద్దేశంతో ఇంజినీరింగ్ అధికారులు రూ. 23.90 కోట్లు అంచనా వేసి గత సంవత్సరం నివేదించారు. వచ్చే ఖరీఫ్‌లో 964 ఎకరాల ఆయకట్టుకు నీళ్లు అందించేందుకు ప్రణాళికలు రూపొందించారు. ఈ ఎత్తిపోతల పథకం సాధనకు ఇంజినీరింగ్ అధికారులు పలుమార్లు పరిశీలించి పరిస్థితులను అంచనా వేశారు. ఈ ఎత్తిపోతల పథకంలో భాగంగా హుసెన్‌మియా ఆనకట్ట నుంచి గుట్టల వద్దకు నీటిని మళ్లిస్తారు. అక్కడి నుంచి గ్రామంలోని చెరువులకు సరఫరా చేస్తారు. అత్యాధునికంగా కాలువల నిర్మాణంతో పాటు 6 మీటర్ల ఎత్తు, 15 మీటర్ల వెడల్పుతో చెరువు కట్టను నిర్మించనున్నారు.

# జగిత్యాల

## భాజపా మండల ప్రధాన కార్యదర్శి నియామకం

**రాయికల్ పట్టణం, న్యూస్‌టుడే:** భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా మండలంలోని భూపతిపూర్ గ్రామానికి చెందిన అన్నవేణి వేణును నియమించినట్లు భాజపా మండల అధ్యక్షుడు తురగ శ్రీధర్ తెలిపారు. స్థానిక నాయకులతో కలిసి మండలంలో భాజపా పార్టీ పటిష్టతలకు కృషి చేయనున్నట్లు అన్నవేణి వేణు పేర్కొన్నారు.

## సమ్మక్క-సారక్క జాతరకు సెలవు ప్రకటించాలి

**రాయికల్ పట్టణం, న్యూస్‌టుడే:** ఈనెల 29న నిర్వహించే సమ్మక్క, సారక్క జాతరకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సెలవు దినం ప్రకటించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు చెరకు మహేశ్వరశర్మ కోరారు. వైభవంగా నిర్వహించే ఈ జాతరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరవుతారన్నారు. టిపస్ మండల శాఖ అధ్యక్షుడు మల్హార్‌రావు, రాజేందర్, సాయికృష్ణ, రాజేందర్ పాల్గొన్నారు.



శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్న నియోజకవర్గ ఇంఛార్జి ఎం.సంజయ్‌కుమార్

## ఆత్మరక్షణ విద్యతో ఆత్మవిశ్వాసం

**జగిత్యాల క్రీడా విభాగం, న్యూస్‌టుడే:** ఆత్మరక్షణ విద్యను నేర్చుకోవడం వల్ల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని నియోజకవర్గ తెరాస బాధ్యుడు డాక్టర్ ఎం.సంజయ్‌కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణం ఉస్మాన్‌పురాలో ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ శిక్షకుడు మద్రిపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులను ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులపై ఒత్తిడి తగ్గాలంటే క్రీడలు తదితర విద్యాయేతర అంశాలు నేర్చుకోవడం తప్పనిసరని చెప్పారు. అనంతరం కటాస్, స్పారింగ్, బ్రేకింగ్, స్టిక్, నాంచాక్ తదితర అంశాల్లో విద్యార్థుల ప్రదర్శన ఆహుతులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో వ్యవసాయ కమిటీ ఉపాధ్యక్షుడు లియాఖత్ అలీ మొహిసిన్, ఒకినావా తెలంగాణ అధ్యక్షుడు కె.వసంత్‌కుమార్, సీనియర్ శిక్షకుడు లింగయ్య, ముస్లిం సంఘం అధ్యక్షుడు అమీనొద్దీన్, మైనారిటీ సెల్ అధ్యక్షుడు ముజాహిద్, జామా మసీదు అధ్యక్షుడు రియాజ్ ఖాన్, కౌన్సిలర్ కల్లెపల్లి దుర్గయ్య, నేహాల్ తదితరులు పాల్గొన్నారు.

## బేషరతుగా విడుదల చేయాలి

**జగిత్యాల విద్యానగర్, న్యూస్‌టుడే:** మంద కృష్ణమాదిగను బేషరతుగా విడుదల చేయాలని కోరుతూ జగిత్యాల పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు బుధవారం వినతిపత్రం సమర్పించారు. జాతీయ కార్యాలయంలో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న నాయకుడిని అరెస్టు చేయడం సరికాదని నిరసన వ్యక్తం చేశారు. అఖిల పక్షాన్ని దిల్లీకి తీసుకెళ్లాలని లేదంటే ఆందోళనను ఉద్ధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు మ్యాకల లక్ష్మణ్, పడిగెల చంద్రయ్య, ధర రమేశ్‌బాబు, దుమాల గంగారాం, దుమాల రాజ్‌కుమార్, బాలె శంకర్, సాయి, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

## రహదారి విస్తరణ పూర్తి చేయాలి

**జగిత్యాల విద్యానగర్, న్యూస్‌టుడే:** జగిత్యాల పాతబస్టాండు నుంచి గంజ్‌రోడ్డు వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ పనులను వెంటనే పూర్తి చేయాలని కోరుతూ భాజపా, భాజయుమో ఆధ్వర్యంలో కమిషనర్ సంపత్‌కుమార్‌కు బుధవారం వినతిపత్రం సమర్పించారు. కొందరు రాజకీయ నాయకుల ఒత్తిడి వల్ల విస్తరణ పనులను మధ్యలో నిలిపి వేశారని ఆరోపించారు. అసంపూర్తిగా వదిలివేయడం వల్ల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని తక్షణం విస్తరణ పనులను పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో భాజపా, భాజయుమో నాయకులు ఏసీఎస్ రాజు, అరవ లక్ష్మి, సీపెల్లి రవీందర్, సిరికొండ శ్రీనివాస్, మదన్‌మోహన్, మ్యాన మహేశ్, పట్టణ శాఖ అధ్యక్షులు ఆన్‌కార్ సుధాకర్, ఆముద రాజు, కిషోర్‌సింగ్, ప్రజోత్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య సిబ్బందికి సమదుస్తుల పంపిణీ

**జగిత్యాల పట్టణం, న్యూస్‌టుడే:** పారిశుద్ధ్య సిబ్బందికి ఛైర్‌పర్సన్ విజయలక్ష్మి బుధవారం సమదుస్తులు పంపిణీ చేశారు. కార్మికులు నిబద్ధతతో పనిచేసి స్వచ్ఛ సర్వేక్షణ్‌కు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో గాజుల రాజేందర్, అనుమల్ల కృష్ణహరి, అనుమల్ల జయశ్రీ, గుగ్గిళ్ల హరీష్, పుప్పాల గంగాధర్, బాలె లత తదితరులు పాల్గొన్నారు.

# నెరవేరనున్న కల

### 2వేల ఎకరాలు సాగులోకి ✦ రూ. 26.90 లక్షల నిధులు మంజూరు



ఎడారిగా మారిన అంతర్గాం ఊర చెరువు

**న్యూస్‌టుడే, జగిత్యాల గ్రామీణం:** చుట్టూ నీటి కాలువలు ఉన్నా ఆ గ్రామంలో చుక్క నీరు ఆగదు.. చెరువు ఉన్నా అందులోకి నీటిని చేర్చే వరద కాలువలు ఆక్రమణకు గురయ్యాయి. రెండు వేల ఎకరాలు బీడుగా మారాయి. ఎస్సారెస్పీ కాలువ నుంచి చెరువుకు నీరు చేరేలా చూడాలని అక్కడి రైతులు దశాబ్దాలుగా కోరుతున్నా పట్టించుకునే వారే కరవయ్యారు. తాజాగా ఎంపీ కవిత చొరవతో ఎట్టకేలకు నిధులు మంజూరయ్యాయి. రైతుల దశాబ్దాల కల త్వరలో నెరవేరనుంది.

జగిత్యాల మండలం అంతర్గాం గ్రామం పక్క నుంచి శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కాకతీయ కాలువ వెళుతోంది.. కాలువ కిందిభాగంలో గ్రామస్థులకు చెందిన భూములు తక్కువ ఉన్నాయి. కాలువ పైభాగాన గ్రామస్థులకు చెందిన వ్యవసాయ భూములున్నాయి. భూములకు నీరందించే ఊర చెరువు ఉన్నా ఆ చెరువులోకి వర్షపునీరుతో నిండటం లేదు. చెరువులోకి నీళ్లు చేరే వరద నీటి కాలువ ఆక్రమణలతో గతంలో కనుమరుగైంది. దాదాపు దశాబ్దం కాలం నుంచి చెరువులోకి చుక్క నీరు రావడం లేదు. చెరువులోకి నీరు చేరకపోవడంతో బోరుబావులు, వ్యవసాయ బావులపైనే ఆధారపడి సాగు చేసుకుంటున్నారు. శివారులో ఉన్న ఊర చెరువు పూర్తి స్థాయిలో నీరు నిండితే 2వేల ఎకరాలు సస్య శ్యామలమవుతాయి. చెరువులో నీరు నింపేందుకు శాశ్వత పరిష్కారం కోసం మల్యాల మండలం రాంపూర్ వద్ద వరద కాలువకు తూం ఏర్పాటు చేస్తే వరద కాలువలో నీటితో చెరువు నింపవచ్చు. వరద కాలువకు, చెరువుకు దూరం రెండు కిలోమీటర్లు ఉండగా తూం ఏర్పాటుతో పాటు, కాలువ నిర్మాణం చేపట్టేందుకు సమస్యను ఎంపీ కవిత దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను విన్న ఆమె మంత్రి హరీష్‌రావుతో మాట్లాడి నీటిపారుదల శాఖ నుంచి రూ.26.90 లక్షల నిధులను మంజూరు చేయించారు. ఈ పనులను ఇటీవల చొప్పదండి ఎమ్మెల్యే బొడిగె శోభ శంకుస్థాపన చేశారు. ఎట్టకేలకు నిధులు మంజూరు కావడం, కాలువ నిర్మాణ పనులు సాగుతుండటంతో వచ్చే ఖరీఫ్ వరకు చెరువులో నీరు నిండి రెండు వేల ఎకరాల భూములు సాగులోకి రానున్నాయని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. త్వరగా పనులు పూర్తి చేస్తే తమకు మేలు చేకూరుతుందని అంతర్గాం గ్రామ రైతులు కోరుతున్నారు. వ్యవసాయ భూములు సాగులోకి రావడమేకాక, భూగర్భ జలాలు పెరగనున్నాయి.

### నిత్యం నీళ్లు ఉండే అవకాశం

కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా మల్యాల మండలం రాంపూర్ వద్ద రివర్స్ పంపింగ్ ద్వారా వరద కాలువలో ఏడాది పాటు నీరుండేందుకు పంపింగ్ పనులు చురుగ్గా సాగుతున్నాయి. తూం నిర్మాణం చేపడితే దాని ద్వారా నిత్యం చెరువులోకి నీళ్లు నింపే అవకాశం ఉంది. ఒక వేళ రివర్స్ పంపింగ్ పనులు ఆలస్యమైనా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి వరద కాలువ ద్వారా నీటిని విడుదల చేసే సమయంలోనూ చెరువులోకి నీరు నింపవచ్చు. ఇప్పటికే మల్యాల మండలం పోతారం చెరువులోకి గత ఏడాది కాలంగా తూం నిర్మాణం చేపట్టి చెరువును నింపుకుంటున్నారు. పోతారం చెరువులోకి నీరు నిండే విధంగా అంతర్గాం చెరువులోకి నీరు నింపేందుకు పనుల రూపకల్పన చేశారు. మొత్తానికి తూం నిర్మాణంతో అంతర్గాం గ్రామస్థుల కల నిజం కానుంది.

### గ్రామస్థుల కల నిజమైంది

**-నక్కల రాధ, సర్పంచి, అంతర్గాం**



అంతర్గాం గ్రామస్థులు ఎన్నో ఏళ్లుగా చెరువులో నీరు నింపాలని కోరుతున్నారు. మొత్తానికి ఎంపీ కవిత చొరవతో మంత్రి హరీష్‌రావు నిధులు మంజూరు చేయడంతో అంతర్గాం గ్రామ సస్యశ్యామలం కానుంది. చెరువులో నీళ్లు నిండితే సాగు, తాగు నీటి సమస్య తీరనుంది.

### సాగు, తాగు నీటికి ఇబ్బంది ఉండదు

**-డాక్టర్ సంజయ్‌కుమార్, గ్రామస్థుడు**



తూం నిర్మాణం కోసం నిధులు మంజూరు కోరగానే పార్లమెంటు సభ్యురాలు కవిత మంత్రి హరీష్‌రావుతో మాట్లాడి నిధులు మంజూరు చేయించారు. పంటకాలువకు నీరంది చెరువుకు జలకళ సంతరించుకోనుంది. చెరువులోకి నీరు చేరితే రెండు వేల ఎకరాల భూములు సాగులోకి వచ్చి వరి పంటలు వేసుకునే వీలుకలుగుతుంది. మంత్రి, ఎంపీతో మాట్లాడి జూన్‌కల్ల పనులు పూర్తయ్యేలా చూస్తాం.

## రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన తప్పనిసరి

**మోతె(జగిత్యాల గ్రామీణం):** మహిళలు రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన పెంచుకుని వైద్యపరీక్షలు చేయించుకోవాలని జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ జయ్‌పాల్‌రెడ్డి మహిళలకు సూచించారు. జగిత్యాల మండలం మోతె గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో మహిళలకు రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించడంతోపాటు వైద్యపరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 40 ఏళ్ల దాటిన మహిళలు తప్పనిసరిగా రొమ్ముక్యాన్సర్‌పై వైద్యపరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచి అయిల్నేని రమాదేవి, ఎంపీటీసీ సభ్యుడు శ్రీరాముల గంగాధర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



మోతెలో వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న జిల్లా ఉప వైద్యాధికారి

## సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండాలి

**రామాజీపేట(రాయికల్), న్యూస్‌టుడే:** యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండాలని సీఎల్పీ ఉపనేత జీవన్‌రెడ్డి అన్నారు. రామాజీపేట గ్రామంలో రామకృష్ణ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో గత వారం రోజుల నుంచి నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి, తెరాస నియోజకవర్గ బాధ్యులు సంజయ్‌కుమార్ మాట్లాడుతూ.. గ్రామంలో వలంటీర్లు చేపట్టిన సామాజిక సేవను కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీపీ పడాల పూర్ణిమ, జడ్పీటీసీ సభ్యురాలు గోపి మాధవి, సర్పంచి వాసరి రవి, ఎంపీటీసీ సభ్యుడు బెజ్జంకి మోహన్, ఉపసర్పంచి లింగారెడ్డి, ఎంఈవో శ్యాంసుందరాచారి, కళాశాల కరస్పాండెంట్ రామకృష్ణ, పోగ్రాం అధికారి ఏశాల గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న జీవన్‌రెడ్డి

## వృద్ధురాలు మృతి

**బీర్‌పూర్:** ప్రమాదవశాత్తు మంటలంటుకుని ఓ వృద్ధురాలు మృతి చెందినట్లు ఎస్‌ఐ ఆరోగ్యం తెలిపారు. గ్రామానికి చెందిన చీర్నేని లచ్చవ్వ(65) అనే వృద్ధురాలు ఇంట్లో ఒంటరిగా నివసిస్తూ మంగళవారం బజ్జీలు చేసుకుంటుంది. ప్రమాదవశాత్తు లచ్చవ్వ చీరకు మంటలంటుకున్నాయి. వెంటనే బంధువులు మంటలార్పి జగిత్యాల ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్‌ఐ తెలిపారు.

## వ్యక్తి ఆత్మహత్య

**టీఆర్‌నగర్(జగిత్యాల గ్రామీణం):** జగిత్యాల మండలం టీఆర్‌నగర్‌కు చెందిన కోటగిరి జగదీశ్వర్(56) అనే వ్యక్తి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. మనస్తాపం చెందిన అతను బుధవారం ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటనపై జగిత్యాల రూరల్ ఎస్సై ఇ. కిరణ్‌కుమార్ పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. జగదీశ్వర్‌కు భార్య, కొడుకు, కూతురు ఉన్నారు.

## ముగ్గురిపై కేసు నమోదు

**జగిత్యాల గ్రామీణం, న్యూస్‌టుడే:** జగిత్యాల మండలం టీఆర్‌నగర్‌కు చెందిన అలిశెట్టి బాలకృష్ణపై అదే గ్రామానికి చెందిన ఉస్సేషా, వజీర్, సల్మాన్ అనే ముగ్గురు వ్యక్తులు దాడి చేసి కొట్టారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై ఇ. కిరణ్‌కుమార్ తెలిపారు.

## కారులో వచ్చారు.. మేకలను ఎత్తుకెళ్లారు

**సారంగాపూర్, న్యూస్‌టుడే:** సారంగాపూర్ మండలంలోని బట్టపల్లి శివారులోని చింతలపల్లెలో బొల్లవేని సుధాకర్‌కు చెందిన మేకలను దొంగలు ఎత్తుకెళ్లారు. ఇంటి సమీపంలో ఉంచిన మేకలను గుర్తుతెలియని ముగ్గురు వ్యక్తులు కారులో వచ్చి మూడు మేకలను కారులో వేసుకుని మరో మేకను వేసుకుంటుండగా సుధాకర్ కూతురు చూసి తండ్రికి తెలపడంతో వెంటనే బయటకు వెళ్లే సరికి కారుతో సహ పరారయ్యారు. గతంలోనూ పలుగ్రామాల్లో ఇలా కారులో వచ్చి మేకలను ఎత్తుకెళ్తుండటంతో గొర్రెలు, మేకల యజమానులు ఆందోళన చెందుతున్నారు.

# జగిత్యాల

## పురవాణిలో 11 దరఖాస్తులు

**జగిత్యాల పట్టణం, న్యూస్‌టుడే:** పురపాలక సంఘంలో ప్రతి బుధవారం నిర్వహించనున్న 'పురవాణి'లో 11 దరఖాస్తులు వచ్చాయని అధ్యక్షురాలు విజయలక్ష్మి తెలిపారు. వీటికి సంబంధించిన సమస్యలను పరిష్కరిస్తామన్నారు. మౌలిక వసతుల కల్పన, పలు సమస్యలపై దరఖాస్తులు వచ్చినట్లు ఆమె పేర్కొన్నారు. పట్టణవాసులు తమ సమస్యల పరిష్కారానికి పురవాణి వినియోగించుకోవాలని ఆమె కోరారు.



# సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**జగిత్యాల ధరూర్‌క్యాంపు, న్యూస్‌టుడే:** సావిత్రిబాయి పూలే 187వ జయంతి సందర్భంగా బుధవారం జగిత్యాలలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కస్తూర్బా గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు మిఠాయిలు పంపిణీ చేశారు. . సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గాజుల నాగరాజు, చింతల గంగాధర్, కౌన్సిలర్ గాజుల రాజేందర్, జిల్లా ఉద్యోగుల సంఘం కన్వీనర్ సంకూరి వెంకటేశ్, మున్నూరుకాపు సంఘం నాయకుడు వొడ్నాల రాజశేఖర్, వీరశైవ సమాజం జిల్లా అధ్యక్షుడు కంది కైలాసం, నీలమోహన్, డాక్టర్ బోగ ప్రవీణ్, శివక్రాంతి, శివతేజ, శివప్రసాద్, ప్రిన్సిపల్ గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

* జగిత్యాలలో టీబీసీఐకాస, మహిళా ఐకాస ఆధ్వర్యంలో ఉపాధ్యాయినులు భాగ్యలక్ష్మి, ప్రియాంక, సుల్తానాలను సన్మానించారు. పూలే జయంతిని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని ఐకాస అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ కోరారు. సింగం భాస్కర్, బండారి విజయ్, శ్రీమంజరి, ఆరిఫ్, నాగరాజు తదితరులున్నారు.

**జగిత్యాల వాణిజ్యం:** ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన పూలే జయంతి వేడుకల్లో జిల్లా స్థాయి జిజ్ఞాస పోటీల్లో విజయం సాధించిన విద్యార్థినులను పిల్లల వైద్యనిపుణుడు ఎల్లాల శ్రీనివాస్‌రెడ్డి అభినందించారు. జగిత్యాలలోని టీమాస్ జిల్లా కార్యాలయంలో జరిగిన పూలే జయంతి వేడుకలో జిల్లా కన్వీనర్ నక్క విజయ్, తిరుపతి నాయక్, రాజునాయక్, గాజుల శంకర్, శ్రీనివాస్, ప్రవీణ్, పరశురాం, రాంలక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జరిపిన పూలే జయంతి వేడుకలో జిల్లా అధ్యక్షుడు నకుమల్ల నర్సయ్య, ఎంఈవో నారాయణ, ప్రధాన కార్యదర్శి మానుపాటి శ్రీనివాస్, రాష్ట్ర నిర్వాహక అధ్యక్షుడు గిరిమల్ల చిట్టిబాబు, ఆకురాజు, బండారి రమేశ్, గంగాధర్, లక్ష్మీనారాయణ, జనార్ధన్‌రావు, శశిధర్, మురళి, సుదర్శన్, శ్రీనివాస్, నరేందర్, ప్రవీణ్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.


రాయికల్‌లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహిస్తున్న విద్యార్థులు

**రాయికల్ పట్టణం, న్యూస్‌టుడే:** మండల కేంద్రంలోని విశ్వశాంతి ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. బాలిక విద్యకు ఆమె చేసిన సేవలను కొనియాడారు. స్వయం పాలన దినోత్సవంలో ఉపాధ్యాయ బాధ్యతలు నిర్వహించి ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మచ్చ గంగాధర్, లలిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**రాయికల్:** బాలికల విద్యా వ్యాప్తికి సావిత్రిబాయి పూలే చేసిన సేవలు మరువలేనివని తెలంగాణ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు దాసరి రామస్వామి అన్నారు. తెలంగాణ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో భారత దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను భూపతిపూర్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. అయోధ్య గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమాల్లో భూపతిపూర్ ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి, వేల్పుల గంగారాజం అయోధ్య ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పొన్నం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**తుంగూర్(బీర్‌పూర్):** బీర్‌పూర్ మండలంలోని తుంగూర్ ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సారంగాపూర్ మండలంలోని నాగునూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాపర్తి విజయలక్ష్మి, కొప్పుల వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.


ఉపాధ్యాయినులను సన్మానిస్తున్న దృశ్యం

**జగిత్యాల విద్యానగర్ :** జగిత్యాల పట్టణంలోని కొత్త బస్టాండు కూడలిలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సావిత్రిబాయి పూలే 187వ జయంతి కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కేవీపీఎస్, అంబేడ్కర్ యువజన సంఘం, పీఎఫ్ఐ నాయకులు కాయితి శంకర్, ముద్దం ప్రకాశ్, రాజేశ్‌ప్రవీణ్, రవీందర్, రాజేందర్, రాంలక్ష్మణ్, గంగారాం, సాజిద్, షఫీ, లాజరస్; శ్రీహరి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

* జగిత్యాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను చేపట్టారు. తొలితరం మహిళా ఉద్యమకారిణి, మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, రచయిత్రిగా ఆమె అందించిన సేవలను స్మరించుకున్నారు. కులవ్యతిరేక ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించి స్త్రీల హక్కుల పోరాటం చేసిన మహనీయురాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు అక్రమాలిక్, ప్రణీత్, రమేశ్, షాహిద్, పాల్గొన్నారు.



భూపతిపూర్ ప్రభుత్వ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహిస్తున్న దృశ్యం

## కాలమానిని ఆవిష్కరణ

**జగిత్యాల వాణిజ్యం, న్యూస్‌టుడే:** తెలంగాణ టీచర్స్ యూనియన్ జిల్లాశాఖ రూపొందించిన కాలమానినిని కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ బుధవారం జగిత్యాలలో ఆవిష్కరించారు. టీటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నునావత్ రాజు, వుజగిరి జమునారాణి, రాష్ట్ర కార్యదర్శి రెడ్డిమల్ల మాణిక్యం, సాతాల నర్సయ్య, గణేశ్, ఆనంద్‌కుమార్, అశోక్, రాజేందర్ పాల్గొన్నారు.

## చనిపోయిన గొర్రెలకు పరిహారం ఇవ్వాలి

**జగిత్యాల వాణిజ్యం, న్యూస్‌టుడే:** చనిపోయిన రాయితీ గొర్రెలకు సంబంధించి పెంపకందారులకు పరిహారం చెల్లించాలని తెలంగాణ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు బల్కం మల్లేశ్‌యాదవ్ కోరారు. బుధవారం జగిత్యాలలో సమావేశం జరిపి మల్లాపూర్ మండలశాఖ అధ్యక్ష కార్యదర్శులుగా ఎలకుసి రాజేందర్, మరిగెడ్డి మహేశ్‌లను నియమించారు. జనాభా ప్రాతిపదికన యాదవులకు రిజర్వేషన్ కల్పించాలని, చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వేల్పుల స్వామియాదవ్, ఎల్క భగవాన్, రమేశ్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

## యువతకు శిక్షణతో ఉద్యోగావకాశాలు

**జగిత్యాల పట్టణం, న్యూస్‌టుడే:** తెలంగాణ ప్రభుత్వం యువతకు వివిధ అంశాల్లో శిక్షణ ఇస్తూ ఉద్యోగావకాశాలు పొందేందుకు మార్గం సుగమం చేసిందని బీఎస్ఎన్ఎల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ సుకన్యశ్యాం అన్నారు. టాస్క్ ఆధ్వర్యంలో నలంద డిగ్రీ కళాశాలలో ట్యాలీ జీఎస్టీ కార్యక్రమంలో భాగంగా పది రోజుల శిక్షణను బుధవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తమ సంస్థకు టాస్క్‌తో ఉన్న ఒప్పందం మేరకు ఈ శిక్షణనిస్తున్నామని గ్రామీణ ప్రాంత యువతకు ఇది దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో బీఎస్ఎన్ఎల్ సీనియర్ అకౌంట్ అధికారి శ్రీకాంత్, శిక్షకులు వెంకటరెడ్డి, టాస్క్ ఉమ్మడి జిల్లా మేనేజర్ గంగాప్రసాద్, కరస్పాండెంట్ శ్రీపాద నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్ర చెరువు ముంపు భూముల పరిశీలన

**బీర్‌పూర్, న్యూస్‌టుడే:** బీర్‌పూర్ మండలంలోని తుంగూర్ ఎర్ర చెరువు చెక్ డ్యాం నిర్మాణంతో ముంపు భూములను కలెక్టర్ శరత్ పరిశీలించారు. చెక్ డ్యాం నిర్మాణంతో వృథా నీటికి అడ్డుకట్ట వేయడమే కాకుండా పలు గ్రామాల భూములు సస్యశ్యామలం కానున్నాయన్నారు. అనంతరం రోళ్లవాగు ప్రాజెక్టు నిర్మాణపు పనులను పరిశీలించి, బీర్‌పూర్‌లో హరితహారంలో నాటిన మొక్కలకు నీరు పోశారు. మండలంలోని కందెనకుంట గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో జేసీ నరేందర్, ఆర్డీవో నరేందర్, ఎంపీపీ శారద, సర్పంచి ముక్కా శంకర్, ఈఈ నారాయణరెడ్డి, డీఈఈ శశిభూషన్, ఏఈలు దివ్య, భాస్కర్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## జీవన్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**అల్లీపూర్(రాయికల్),న్యూస్‌టుడే:** మండలంలోని అల్లీపూర్ గ్రామంలో తెరాస ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. 24 గంటలు విద్యుత్తు సరఫరా చేస్తుంటే జీవన్‌రెడ్డి రైతులకు 24 గంటల విద్యుత్తు వద్దని అనడం సరికాదన్నారు. అనంతరం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో తెరాస గ్రామ శాఖ అధ్యక్షుడు ఎర్రవేని తిరుపతి, సర్పంచి బాలె శోభరాణి, నాయకులు బాలెశేఖర్, మోర వెంకటేశ్వర్లు, పడాల సత్యం, ఎంబారి వెంకటేష్, తదితరులున్నారు.

## మట్టిపెల్లలు పడి ఇద్దరికి తీవ్రగాయాలు

**సారంగాపూర్, న్యూస్‌టుడే:** సారంగాపూర్ మండలంలోని రంగపేటలో వ్యవసాయ బావిలో పూడికతీస్తుండగా ఇద్దరిపై మట్టిపెల్లలు పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. గ్రామానికి చెందిన దాసండ్ల దాసు, సలేంద్రి కొమురయ్యలు క్రేను నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరి క్రేను ద్వారా గ్రామానికి చెందిన ఓ రైతు వ్యవసాయ బావిలో పూడిక తీస్తుండగా మట్టిపెల్లలు మీద పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే జగిత్యాల ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండటంతో కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు.

## రోళ్లవాగు ఆయకట్టుకు నీటి విడుదల

**బీర్‌పూర్, న్యూస్‌టుడే:** బీర్‌పూర్ మండలంలోని రోళ్లవాగు ప్రాజెక్టు ద్వారా ఆయకట్టు రైతులకు బుధవారం నీటిని విడుదల చేశారు. వారబందీ పద్ధతి పాటిస్తారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 19అడుగులు కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో తొమ్మిది అడుగులు మాత్రమే ఉండగా ఆయకట్టు రైతులకు రోజు 80 క్యూసెక్కుల చొప్పున నీటిని అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డీఈఈ చక్రునాయక్, ఏఈ కుసుమ, పీతాంబర్‌రావు పాల్గొన్నారు.

## వ్యాపారులు నిబంధనలు పాటించాలి


ఈపోస్ యంత్రాలద్వారా అమ్మకంను పరిశీలిస్తున్న ఏడీఏ రాజేశ్వర్

**జగిత్యాల వ్యవసాయం, న్యూస్‌టుడే:** రసాయన ఎరువులతో పాటుగా విత్తనాలు, పురుగుమందులు అమ్మే వ్యాపారులు తప్పనిసరిగా అన్నిరకాల నిబంధనలను పాటించాలని జగిత్యాల ఏడీఏ డి.రాజేశ్వర్ పేర్కొన్నారు. బుధవారం జగిత్యాల అర్బన్, జగిత్యాల రూరల్ మండలాలతో పాటుగా డివిజన్‌లోని పలు దుకాణాల్లో తనిఖీలు చేపట్టారు. ఈపోస్ యంత్రంతో రసాయన ఎరువులను అమ్మిన తరువాత నిల్వలు ప్రతిరోజూ నమోదు చేసి అధికారులకు సమర్పించాలన్నారు. ధరల సూచికలు, ఎరువుల నిల్వలను దుకాణం ఎదుటగల బోర్డుపై ప్రదర్శించాలన్నారు. ఈపోస్ యంత్రంతో కాకుండా విడిగా రైతులకు ఎరువులను అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఏడీఏ హెచ్చరించారు.

## నిరంతర సరఫరాతో రైతులకు లబ్ధి

**జగిత్యాల వాణిజ్యం, న్యూస్‌టుడే:** వ్యవసాయానికి 24 గంటల త్రీఫేజ్ సరఫరాతో రైతులకు ఎంతగానో ఉపయుక్తంగా ఉంటుందని జగిత్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు శీలం ప్రియాంక పేర్కొన్నారు. బుధవారం మార్కెట్ కమిటీ పాలకమండలి సభ్యులతో కలిసి సమావేశం జరిపారు. 24 గంటల సరఫరాను ప్రారంభించిన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ఖాజా లియాఖత్‌ఆలీ, సభ్యుడు బోనగిరి నారాయణ, బొడిగెం మహేందర్‌రెడ్డి, గడ్డం రమణారెడ్డి, పునుగోటి కమలాకర్‌రావు, కచ్చు లత, నాడెం శంకర్, దేవరశెట్టి జనార్ధన్, రంగు వేణుగోపాల్ పాల్గొన్నారు.

*24 గంటల విద్యుత్తు సరఫరాపై తెరాస సంబరాలు*

**మోరపల్లి(జగిత్యాల గ్రామీణం):** 24గంటల పాటు విద్యుత్తు సరఫరా చేయడంపై జగిత్యాల మండలం మోరపల్లిలో తెరాస నాయకులు రైతులతో కలిసి సంబరాలు నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో తెరాస మండల అధ్యక్షుడు రౌతు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.


ఇళ్ల నిర్మాణాలను ప్రారంభిస్తున్న ఎంపీపీ పూర్ణిమ

## రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం ప్రారంభం

**కట్కాపూర్(రాయికల్), న్యూస్‌టుడే:** మండలంలోని కట్కాపూర్ గ్రామానికి గతంలో 20 రెండు పడక గదుల ఇళ్లు మంజూరుకాగా నిర్మాణ పనులను బుధవారం ఎంపీపీ పడాల పూర్ణిమ ప్రారంభించారు. ఇళ్ల నిర్మాణాలు ఇప్పటికే ఆలస్యమయ్యాయని పనులను త్వరితగతిన పూర్తిచేసేలా చూడాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో సర్పంచి రాధ, ఉప సర్పంచి ముద్దసాని లింగన్న, పంచాయతీరాజ్ ఏఈ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# EENADU CLASSIFIEDS

## BUSINESS SERVICES

ప్రముఖ కంపెనీ యందు బిస్కెట్స్, నామికిన్స్, రస్కు మార్కెటింగ్ చేయుటకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలలో మండలాల వారిగా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. సంప్ర॥ 96666 77714, 99897 36231.

## WANTED DEALERS/AGENTS

**40 సంవత్సరాలు** చరిత్ర కలిగిన MNC (Multi National Company) లో డిస్ట్రిబ్యూటర్లుగా గొప్ప అవకాశం. For Health & Wealth (No Investment). ✆ 95027 14027.

**ప్రముఖ టెలిమార్కెటింగ్** కొరకు డీలర్స్ డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. Franchise కొరకు సంప్రదించండి. 8142657223, 040 38163916.

## BUSINESS OFFER

**రూ॥ 250/-లకే** క్యాండిల్స్ & ధూప్‌స్టిక్స్ శిక్షణ. క్యాండిల్ మెటీరియల్‌తో పాటు ధూప్‌స్టిక్ మెటీరియల్ ఉచితం. ఇతర ఫీజుతో 9 రకాల ప్రొడక్ట్స్ నేర్పించబడును. GK క్యాండిల్స్, KNR. Cell: 83741 47277/ 91604 32855.

**హోల్‌సేల్ వస్త్రవ్యాపారులకు** మావద్ద ఆల్ శారీస్, డ్రస్‌మెటీరియల్స్, షూటింగ్ షర్టింగ్స్ మ్యానుఫ్యాక్చరింగ్ కాస్ట్‌కు లభించును. Hyd: 7095930991/ 9121017798/ E/G ద్వారపూడి: 7337530469

**థర్మాకోల్ & పేపర్ ప్లేట్స్,** టీ కప్స్, అగరబత్తి తయారీ మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్, (నో ఛార్జెస్). స్కై ఇంజినీరింగ్, ఉప్పల్, Hyd - 81063 70234.

**PUTHRA A&M** ప్రైలి॥ కంపెనీకి మీ ప్రాంతంలో ఫ్రాంచేజీలు ఏర్పాటుకై సంప్ర: visit: www.mycashinon.com Wanted Sales Exe 93948 47777, 040 - 48507777

**తక్కువ పెట్టుబడితో** నెలకు 3-5 కిలోల బరువును తగ్గించు (3 పూటలా తింటూనే) ప్రోడక్ట్సును మా॥ చేయుటకు డిస్ట్రిబ్యూటర్స్ కా॥ నో సైడ్ ఎఫెక్ట్స్ & రిజల్ట్‌లేనిచో డబ్బువాపసు. ✆ 9618048137.

## FOR SALE

**Medical Equipment** for sale 1) IVF Equipment Complete, 2) 6.5 A.C. Unit, 3) 50 MA X-Ray Plant with table & all Accessories for sale. As an Where in Karimnagar. Cell: 94400 62272, 94400 77955.

## SOLAR PRODUCTS

**సోలార్, గృహ,** వాణిజ్య, వ్యవసాయ అవసరాల కొరకు Renew Eenergy Solution మీకు Solar loan ప్రభుత్వ రాయితీతో అందించబడును. సెల్: 86390 19963.

Book Your 5 Lines Classified Advertisement for
B & W Rs. 285/- Only
Colour Rs. 335/- Only
GST 5% Applicable in Classifieds on any day
For further details Contact:
Karimnagar:
99590 97631
80087 09949
80087 09947

## PROFESSIONAL SERVICES

## ASTROLOGY

**సాయిదుర్గ జ్యోతిష్యాలయం.** ఉచితంగా జ్యోతిష్యం చెప్పబడును. ఒక్క ఫోన్ కాల్ ద్వారా పరిష్కారం చూపబడును. Cont: 8073032626

## PERSONAL CLASSIFIEDS

## LOST

**Gopu Sanjay** S/o Mogili Knr లోని I Town Police Station దగ్గరలో Bike మీద వెళ్తుంతుడగా నా యొక్క Pass Port పోయినది. Pass port File no: HYDA09959396 దొరికిన వారు తిరిగి తెచ్చియగలరు. Cont: 96403 41905.

**MD అస్లంనయాక్** పాస్‌పోర్ట్ నం: L-8035745 రజియా బేగం పాస్‌పోర్ట్ నం: L-8035511 ఎక్కడో పోగొట్టుకున్నారు. ఎవరికైనా దొరికితే ఈ నంబర్‌కి కాల్ చేయ్యండి. 79934 73059, MD. అస్లంనయాక్ రేకుర్తి, 3-22, KNR.

## PROMOTION GREETINGS

పదోన్నతి శుభాకాంక్షలు



గౌ॥ శ్రీ గంగాధర రమేష్‌బాబు

కర్తవ్య నిర్వహణలో అకుంఠిత దీక్షా దక్షతలతో అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శిస్తూ విశిష్ట సేవలందిస్తున్న మా చిన్ననాటి మిత్రుడు మరియు శ్రేయోభిలాషి అయిన గౌ॥ శ్రీ గంగాధర రమేష్‌బాబు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (CI)గా పదోన్నతి పొంది, రామగుండం ట్రాఫిక్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (CI)గా వెళుతున్న శుభసందర్భంగా ఇంకా ఇలాంటి మరెన్నో పదోన్నతులు పొందాలని ఆశిస్తూ... హృదయపూర్వక శుభాకాంక్షలతో...

ఇట్లు మీ మిత్రులు



Md.జాకీర్‌హుస్సేన్
TRS మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు గంగాధర మండలం



కొండ పర్శురాంగౌడ్
గోపాల్‌రావుపేట

పదోన్నతి శుభాకాంక్షలు



గౌ॥ శ్రీ పి.కుమారస్వామి

కర్తవ్య నిర్వహణలో అకుంఠిత దీక్షా దక్షతలతో అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శిస్తూ విశిష్ట సేవలందిస్తూ నా క్లాస్‌మేట్ గౌ॥ శ్రీ పి.కుమారస్వామి Inspector (CI) (Cyber Crime Ramagundam Commissionerate)గా పదోన్నతి పొంది, ఇలాంటి మరెన్నో పదోన్నతులు పొందాలని ఆశిస్తూ... హృదయపూర్వక శుభాకాంక్షలతో...

ఇట్లు మీ క్లాస్‌మేట్



గొల్లపెల్లి సత్యనారాయణ
గ్రా॥ పైడిపెల్లి
మరియు క్లాస్‌మేట్స్

## REAL ESTATE

## PLOT FOR SALE

**మంచిర్యాల రైల్వే** స్టేషన్, బస్ స్టాండ్ నుండి 2 1/2 km దూరంలో 426 చ॥గ॥ల భూమి, ఒకే కాంపౌండ్‌లో Construction చేసియున్న రెండు (2 BHK) ఇండ్లు కలిపి అమ్మబడును. సం॥ 80082 56555.

## TO-LET

**KNR హౌజింగ్‌బోర్డ్** కాలనీ M.I.G-1, 207 గల ఇల్లు అద్దెకు ఇవ్వబడును. Cont: 98490 06329, 96522 04074.

## JOBS

Ignis Careers Pvt Ltd., An English Training Frim is Recruiting Sales/ Marketing: 3 Years Exp. in School Related Business, Banking, Insurance Etc., Salary: 20K to 30K. Locations: Karimnagar, Warangal. Apply with CV/ Resume to hr@igniscareers.com, ✆ 91007 78563/ 99890 27755. (Call Between Mon-Sat 9.30 AM- 6 PM)

**Training in** Practical Accounts with Inventory in Tally erp9 Incomtax, GST, TDS, M.S.Office Internet & Online Tax Payments etc, with Job Cont: Star Computer Education, 98482 15050.

**Req Civil** Eng(JR/SR) with 2 to 15 yrs Exp To work in Railway BGLINE Project. ✆ 82973 13335. E-mail: irpinfratech@yahoo.in.

**Requires- DSBA,** DPBA, LP. Age: 30-35 Yrs, Edu: Graduate, Experiance: Morethan 2 Yrs, Digital Owned Tab/ Ipad. Ph: 8328430354.

**Hyd లో 5 స్టార్** హోటల్స్‌లో పనిచేయుటకు హెల్పర్స్ కావలెను. జీతం:12,000. రూం+మీల్స్ ఫ్రీ. డైరెక్ట్‌జాబ్. Age: 18-28. Cont: 9581678034/ 9912074715.

**కరీంనగర్ జిల్లాలోని** గ్రానైట్ క్వారీలకు, హాస్పిటల్స్‌కు, సెక్యూరిటీగార్డ్లు కావలెను. గ్రానైట్‌లో 8500+ రూం+ ఫుడ్ ఫ్రీ. ఆధార్, ఫోటో, బ్యాంక్ ఖాతాతో కలవండి. సన్‌రైజ్ హాస్పిటల్, రఘురాం. 96668 77880.

**హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో** 24 గం.లు వృద్ధులకు సేవచేయడాన్కి, పిల్లలను చూస్కోవడాన్కి 100 మంది ఆడ/మగవారు కావలెను. జీతం:10 వేలు. భోజనం+వసతి ఫ్రీ. ✆ 7032025222

**పెద్దవారికి సేవచేయుటకు** ఇంటిపని, వంట పనిచేయుటకు స్త్రీలు కావలెను. రూమ్+భోజనం+వసతి కల్పించబడును. జీతం 10-11 వేలు, Hyd. సంప్ర: 72860 26405, 94914 70610.

**నర్సింగ్‌కేర్, పేషెంట్‌కేర్** కొరకు M/F హెల్త్‌కేర్ అసిస్టెంట్స్ కావలెను. ఉచిత ట్రైనింగ్ + ఫ్రీవసతి + భోజనం జీ॥ 8000-16500/- + బోనస్. ✆ 9966310431/ 7799087387

**సేల్స్‌మెన్స్/ సేల్స్‌గర్ల్స్** మరియు హెల్పర్స్ కావలెను. మాధురి సారి సెంటర్, హోల్‌సేల్ చీరెల ప్రత్యేక దుకాణము, మదీనా కాంప్లెక్స్ దగ్గర, కరీంనగర్.

Job Supported Medical Coding & CPC Training @ Joshi Medicode, Petrol Pump, HNK, Ph: 9032695333, www.joshimedicode.com.

**Hydలో Airtel** షోరూంలో వర్క్ చేయటానికి స్మార్ట్‌ఫోన్ వున్నవారు Promoterగా కావలెను. Sal: 10,000/- + PF + ESI + Inc. ✆ 83418 26472.

PDR Constructionsలో పనిచేయుటకు Accountant's (Tally& Excel), సూపర్‌వైజర్స్ (Diploma or B.Tech in Civil), Licensed, Tippen & Tractor Driver's కావలెను. 94937 17804, 70322 66616.

## MARKETING / SALES

**Start Your Business.** Imported & Organic Products. Best Career in Karimnagar. 9000100080/ 9014533344.

**MNC, రియల్‌ఎస్టేట్** కంపెనీ M/F, పార్ట్/ ఫుల్ మార్కెటింగ్, ఫీల్డ్ ఆఫీసర్స్ RA/ RO/ RM, రిటైర్డ్ ఎంప్లాయిస్ & LIC, చిట్స్ ఏజెంట్స్/ టైలర్స్/బ్యూటీషియన్స్, Sat/ Sun, వర్క్ చేయుటకు కావలెను. 8639431009, 7989037487

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

# మహిళల సమగ్రాభివృద్ధికి పాటుపడిన సావిత్రిబాయి

**రాంపూర్(కరీంనగర్), న్యూస్‌టుడే :** మహిళల సమగ్రాభివృద్ధికి, విద్యారంగాన్ని విస్తరించేందుకు సావిత్రిబాయి పూలే ఎనలేని కృషి చేశారని జడ్పీ ఛైర్‌పర్సన్ తుల ఉమ పేర్కొన్నారు. స్థానిక జడ్పీ సమావేశ మందిరంలో బుధవారం జరిగిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో మాట్లాడారు. మనధర్మ శాస్త్రంలో చెప్పిన విధంగా మహిళలను నాలుగు గోడల మధ్యనే ఉంచాలన్న నిబంధనలను అతిక్రమించి పోరాడి విద్యనభ్యసించడమే గాకుండా తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా స్థానాన్ని సుస్థిరం చేసుకున్న సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఆమె ఆశయాలను ఆదర్శంగా తీసుకొని నేటి మహిళలు ముందుకుసాగాలని కోరారు. ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ మహిళల హక్కుల కోసం నిశ్శబ్ద విప్లవాన్ని తీసుకొచ్చిన ఘనత సావిత్రిబాయి పూలేకు దక్కుతుందన్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో పద్మజారాణి, పర్యవేక్షకులు శ్రీనివాస్, రాజేదర్, మహేందర్, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు ఏనుగు రవీందర్‌రెడ్డి, కవులు అన్నవరం దేవేందర్ ఓడ్నాల కిషన్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు సావిత్రబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



నివాళులు అర్పిస్తున్న జడ్పీ ఛైర్‌పర్సన్ ఉమ, ఎమ్మెల్సీ నారదాసు

# 6న కోటి లింగాలలో బోటింగ్ ప్రారంభం

**వెల్గటూరు, న్యూస్‌టుడే:** వెల్గటూరు మండలం కోటిలింగాలలో కొద్ది రోజులుగా వాయిదా పడుతూ వస్తున్న పర్యాటక శాఖ బోటింగ్ ఈ నెల 6న ప్రారంభం కానుంది. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు చేస్తున్నారు. శ్రీపాద ఎల్లంపల్లి జలాశయం నిల్వ నీటితో నిండు కుండలా ఉన్న గోదావరి తీరం బోటింగ్‌తో పర్యాటక శోభ సంతరించుకోనుంది. ఇప్పటికే ఇక్కడ పర్యాటక శాఖ ద్వారా సమకూర్చిన రెండు బోట్లున్నాయి. గతేడాది డిసెంబర్ 4న వాటిని ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ మేరకు ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర పర్యాటక సంస్థ ఛైర్మన్ పేర్వారం రాములును కలిసి ప్రారంభోత్సవానికి ఆహ్వానించారు. కాగా వెల్గటూరు-కోటిలింగాల మార్గమధ్యంలో అలుగు ఒర్రెపై వంతెన నీట మునిగి ఉండటం కొంత ప్రతిబంధకంగా మారింది. ఆ తర్వాత మరోసారి కూడా ప్రారంభానికి నిర్ణయించినా అనివార్య కారణాల వల్ల వాయిదా పడింది. ప్రస్తుతం రాకపోకలకు ఉన్న ప్రతిబంధకం తొలగిపోవడం, బ్యాక్‌వాటర్ కూడా కొంత మేరకు తగ్గడం ప్రారంభానికి అనుకూలంగా మారింది. దీంతో ఈ నెల 6న నూతన సంవత్సర కానుకగా పడవ ప్రయాణానికి మార్గం సుమగమమైంది. ప్రస్తుతానికి పర్యాటక శాఖ పడవలకు చారిత్రక ప్రముఖులు శాతకర్ణి, పులోమావి పేర్లతో నామకరణం చేశారు. వీటిలో శాతకర్ణి పడవను కోటిలింగాల నుంచి లక్షెట్టిపేట మీదుగా ఎల్లంపల్లి జలాశయం వరకు, పులోమావి కోటిలింగాల నుంచి లక్షెట్టిపేట రేవు వరకు వెళ్లి అక్కడి నుంచి రాయపట్నం వంతెన వరకు నడిపించేలా ప్రాథమికంగా నిర్ధరించారు. ఈ మేరకు ప్రారంభానికి అన్ని ఏర్పాటు చేసినట్లు ఎంపీపీ శ్రీనివాసరావు తెలిపారు. కోటిలింగాలను పర్యాటకంగా అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు పూర్తిస్థాయిలో చర్యలు చేపడతామన్నారు.

# విద్యార్థులు సమాజానికి మార్గదర్శకులుగా నిలవాలి

## మానవ విలువల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు సత్యంగౌడ్

**హుజూరాబాద్ పట్టణం:** విద్యార్థులు లక్ష్యంతో చదివి, సమాజానికి మార్గదర్శకులుగా నిలవాలని మానవ విలువల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నాగుల సత్యంగౌడ్ సూచించారు. బుధవారం వసతి గృహ విద్యార్థులకు సమాజంలో విద్యార్థి పాత్ర అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. చదువుపై ఏకాగ్రతను ప్రదర్శిస్తే విజ్ఞాన సముపార్జన జరుగుతుందన్నారు. అప్పుడు మానసిక ప్రశాంతత అనే సాధనంతో భవిష్యత్‌లో ఎన్నో విజయాలను సాధించినవారిగా నిలుస్తామని సూచించారు. విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ వారితో కేక్ కట్ చేయించారు. తరగతుల వారిగా పరీక్షల్లో ప్రతి నెలా మంచి ప్రతిభను కనబరిచే విద్యార్థులకు ప్రతిభా ప్రశంసా పత్రాలను అందచేశారు. ఆయన వెంట ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు రుద్రారపు రాంచంద్రం, సంస్థ సభ్యులు శ్రీహరి, శ్రీనివాస్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందచేస్తున్న సత్యంగౌడ్ తదితరులు

# జాతీయ స్థాయి ఐస్ స్కేటింగ్ పోటీలకు ఖని విద్యార్థి



తరుణ్‌కిశోర్

**రాంమందిర్‌ఏరియా, న్యూస్‌టుడే:** ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఐస్‌స్కేటింగ్ అండర్-17 విభాగంలో గోదావరిఖని సిద్దార్థ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి తరుణ్‌కిషోర్ అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు స్కేటింగ్ శిక్షకులు ఎం.కృష్ణమూర్తి తెలిపారు. ఈ నెల 4, 5 తేదీల్లో దిల్లీలో జరిగే జాతీయ స్థాయి ఐస్‌స్కేటింగ్ పోటీల్లో అతడు పాల్గొంటాడని చెప్పారు. ఈ సందర్భంగా తరుణ్‌కిషోర్‌ను పాఠశాల యాజమాన్యంతో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

## ఈనాడు-ఈటీవీ తెలంగాణ నిర్వహిస్తున్న ముత్యాల ముగ్గుల పోటీ

### జనవరి, 2, 2018 విజేతలు

1. డి. అనిత, హైదరాబాద్; 2. జ్యోతి, ఖమ్మం; 3. కె. మాధవీలత, హన్మకొండ; 4. వి.విజయలక్ష్మి, హైదరాబాద్; 5. వి.ఉష, చెన్నై; 6. టి. సరళ, మంచిర్యాల్; 7. ఏ.రాధిక, గోదావరిఖని; 8. జె. నవ్యశ్రీ, ఖమ్మం; 9. ఏ. శ్రీలక్ష్మి, అడశర్లపాడు, ఖమ్మం; 10. వై. జయ, బెల్లంపల్లి. విజేతల వివరాలు ఈనాడు డాట్ నెట్‌లో చూడవచ్చు.

# జేఆర్‌ఎఫ్‌కు ఎంపికైన ఎస్సారార్ విద్యార్థి



నరేశ్

**శాతవాహన విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే :** యూజీసీ నిర్వహించిన నెట్ జేఆర్‌ఎఫ్(జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్)కు స్థానిక ఎస్సారార్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ విద్యార్థి ఎంపికయ్యారు. ఎంఏ తెలుగు విద్యార్థి నన్నె నరేశ్ గత నవంబర్‌లో జరిగిన నెట్‌కు హాజరయ్యారు. మంగళవారం పరీక్ష ఫలితాలు వెలువడగా నరేశ్ జేఆర్‌ఎఫ్‌కు ఎంపికయ్యారని కళాశాల తెలుగు విభాగం అధిపతి డాక్టర్ కె.మల్లారెడ్డి తెలిపారు. పరిశోధనకు మూడేళ్ల పాటు నెలకు రూ.32,000 ఫెలోషిప్, ఆ తర్వాత నెలకు రూ.35,750 చొప్పున సంవత్సరం వరకు ఫెలోషిప్ లభిస్తుందని పేర్కొన్నారు. కళాశాల విద్యార్థి జేఆర్‌ఎఫ్‌కు ఎంపికవడంపై ప్రిన్సిపల్ పి.నితిన్, అధ్యాపకులు, సహచర విద్యార్థులు అభినందనలు తెలిపారు.

# అప్పుల బాధతో ఇద్దరు రైతుల ఆత్మహత్య

**సారంగాపూర్, న్యూస్‌టుడే:** ఉన్న ఊరిలో సరైన ఉపాధి లేదు.. పంటలో సరైన దిగుబడి రాలేదు.. అప్పు చేసి విదేశాలకు వలస వెళ్లినా అక్కడ కూడా ఉపాధి దొరక లేదు. అప్పటికే చేసిన అప్పులు భారమై ఓ యువరైతు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన జగిత్యాల జిల్లా సారంగాపూర్‌లో చోటు చేసుకుంది. ఏఎస్‌ఐ వలీ బేగ్, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... సారంగాపూర్ మండల కేంద్రానికి చెందిన అత్తిని భూమయ్య, లక్ష్మిలకు ఏకైక కుమారుడు అత్తినేని మైపాల్(30). వారికి అయిదెకరాల భూమి ఉండగా మరో రెండెకరాలు కౌలుకు తీసుకుని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఉన్న భూమిలో సరైన దిగుబడి రాకపోవడమే కాకుండా సరైన గిట్టుబాటు లేకపోవడంతో అప్పులు చేసి రెండు మార్లు విదేశాలకు వెళ్లాడు. అక్కడా సరైన ఉపాధి లభించకపోవడంతో ఏడాది క్రితం తిరిగి వచ్చాడు. తల్లిదండ్రులతోపాటు తాను వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మొన్నటి ఖరీఫ్‌లో తనకు ఉన్న భూమితోపాటు కౌలుకు తీసుకున్న భూమిలో సన్నరకాల వరి ధాన్యం సాగు చేశాడు. కనీసం ఎకరాన ఏడు క్వింటాళ్ల దిగుబడి కూడా రాకపోవడంతో ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయాడు. వ్యవసాయ బావి తవ్వించడానికి మరో రూ.2లక్షల అప్పుచేశాడు. అప్పటికే రూ.5లక్షల వరకు అప్పులు ఉండటం తీర్చే మార్గం కనిపించకపోవడంతో మంగళవారం భార్య రజిత, కుమారుడు రాజును అత్తగారిళ్లు మండలంలోని అర్పపల్లిలో దింపివచ్చాడు. తిరిగి వచ్చిన మైపాల్ రాత్రి పురుగుల మందు డబ్బాతో తనగదిలోకి వెళ్లి సేవించాడు. ఇది గమనించని తల్లిదండ్రులు బుధవారం ఉదయం 7గంటలు దాటినా మైపాల్ లేవకపోవడంతో గదిలోకి వెళ్లి చూసే సరికి మృతి చెంది ఉన్నాడు. భర్త మృతి తట్టుకోలేక రజిత స్వల్ప అస్వస్థకు లోనై సారంగాపూర్ అస్పత్రిలో చికిత్స పొందుతోంది. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఏఎస్‌ఐ బేగ్ తెలిపారు.

## కల్వచర్లలో ...


మృతుడు లింగయ్య

**కల్వచర్ల (సెంటినరీకాలనీ), న్యూస్‌టుడే :** రామగిరి మండలం కల్వచర్ల కుర్మపల్లికి చెందిన రైతు చెలుకల లింగయ్య(40) అప్పుల బాధ భరించలేక క్రిమి సంహారక మందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డాడు. మృతుడి కుటుంబసభ్యులు, రామగిరి పోలీసుల కథనం మేరకు... లింగయ్య తనకున్న రెండెకరాల్లో పత్తి సాగు చేయటంతో పాటు గొర్రెల కాపరిగా పనిచేస్తున్నాడు. గత రెండేళ్లుగా ఆశించిన స్థాయిలో దిగుబడి రాలేదు. పెట్టుబడి కోసం తెచ్చిన అప్పులను తీర్చే విషయంలో లింగయ్యకు అతని భార్య శంకరమ్మకు గొడవలు జరుగుతున్నాయి. కలత చెందిన లింగయ్య మంగళవారం రాత్రి ఇంటి ఆవరణలోని గొర్రెల షెడ్డులో క్రిమిసంహారక మందు తాగాడు. అతని కుటుంబసభ్యులు గమనించి కొన ఊపిరితో ఉన్న ఆయనను తొలుత పెద్దపల్లిలోని ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించటంతో వైద్యుల సూచన మేరకు కరీంనగర్‌లోని ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్యతోపాటు ఇద్దరు కుమారులు చందు, రాజు ఉన్నారు. రామగిరి ఏఎస్సై రత్నం ఘటన స్థలానికి చేరుకొని వివరాలను నమోదు చేసుకొన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొన్నట్లు ఎస్సై శంకరయ్య తెలిపారు.

# జగిత్యాలలో చోరీ

**జగిత్యాల, న్యూస్‌టుడే:** జగిత్యాల కృష్ణానగర్‌లో మంగళవారం రాత్రి చోరీ జరిగింది. అల్లె రమేశ్ అనే వ్యక్తి ఇంటికి తాళం వేసి జాబితాపూర్‌లోని బంధువుల ఇంటికి వెళ్లగా బుధవారం వచ్చి చూసేసరికి ఇళ్లు తాళం పగులగొట్టి ఉంది. ఇంట్లోని రెండు తులాల బంగారం, రూ.13వేల నగదు పోయినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పట్టణ సీఐ ఆర్ ప్రకాశ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా వేలి ముద్రల నిపుణులు ఎస్సై రాజు నమునాలను సేకరించారు.

## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
### ప్రాంతీయ కార్యాలయం (R.B.O.), గోదావరిఖని
### బంగారు ఆభరణముల వేలము ప్రకటన

ఈ దిగువ తెలుపబడిన బంగారు నగలు తాకట్టుపై అవసరాల నిమిత్తము అప్పు తీసుకొనియున్నారు. వారికి మేము వివిధ తేదీలలో నోటీసులు పంపిననూ వారి నుండి ఎలాంటి సమాధానము లేదు. కావున సదరు ఖాతాదారుల ఆభరణములను తేది: 19-1-2018 శుక్రవారం రోజున సా॥ 4 గంటలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఈ క్రింది శాఖల ఆవరణలో బహిరంగ వేలము వేయుటకు నిర్ణయించడమైనది.

***వేలము షరతులు:***
(1) వేలములో పాల్గొనువారు ముందుగా రూ॥ 10,000/- డిపాజిట్ చేయవలెను. (2) వేలము ముగిసిన వెంటనే పాట పొందిన వారు మొత్తం పైకమును చెల్లించి ఆభరణములను పొందవలెను. (3) ఏ కారణము లేకుండా వేలము రద్దు చేయుటకు లేదా వాయిదా వేయుటకు బ్రాంచి మేనేజర్‌కు అధికారము కలదు. (4) పాడిన పాటను పాట పైకమును స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు బ్రాంచి మేనేజర్‌కు అధికారము కలదు. (5) బంగారు నగలను విడివిడిగా గాని మొత్తంగా గాని వేలము వేయుటకు బ్రాంచి మేనేజర్‌కు అధికారం కలదు.

***ఖాతాదారులకు ముఖ్య గమనిక:***
1. నోటీసు చేరనివారు దీనిని అఖరి నోటీసుగా భావించవలెను.
2. వేలము వేయగా వచ్చిన డబ్బును అప్పుకు జమ చేసిన తర్వాత కూడా అప్పు మిగిలిన యెడల సదరు అప్పుదారుల నుండి కోర్టు ద్వారా అప్పు వసూలు చేయబడును. ఇట్టి కోర్టు మరియు బ్యాంకు ఖర్చులను కూడా అప్పుదారుడే భరించవలసి యుండును.
3. పూర్తి వివరములకు బ్రాంచి మేనేజర్ గారిని స్వయంగా సంప్రదించగలరు.

| క్రమ సం. | ఖాతా నెం. | పేరు, చిరునామా | రుణ మొత్తం | ఆభరణముల నికర బరువు గ్రా॥లలో |
|---|---|---|---|---|
| | **కార్గిల్ చౌక్ బ్రాంచ్, కోరుట్ల (20137)** | | | |
| 1. | 62485455137 | శ్రీ గద్దె స్వప్న, ఇ.నెం. 2-93 గ్రా॥ వూట్‌పల్లి, మం॥ కథలాపూర్ | రూ. 23,000 | 11.16 |
| 2. | 62487070528 | సంగ శివప్రసాద్, ఇ.నెం. 1-1-900/1, గ్రా॥ బీమునిదుబ్బ, మం॥ కోరుట్ల | రూ. 43,000 | 20.38 |
| 3. | 62487657324 | సంగ శివప్రసాద్, ఇ.నెం. 1-1-900/1, గ్రా॥ బీమునిదుబ్బ, మం॥ కోరుట్ల | రూ. 1,08,000 | 50.7 |
| | **బస్టాండ్ బ్రాంచ్, ధర్మపురి (20141)** | | | |
| 1. | 34823938381 | దుగ్గిల రవి, ఇ.నెం. 16-89, గ్రా॥ బుద్దేశపల్లి | రూ. 23,500 | 13.2 |

తేది: 04-01-2018 సం/-, ప్రాంతీయ అధికారి (R.M.)
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, గోదావరిఖని

# బస్టాండ్‌లోని దుకాణాలపై టాస్క్‌ఫోర్స్ దాడులు


తనిఖీ చేస్తున్న టాస్క్‌ఫోర్స్ అధికారులు

**కరీంనగర్ నేరవార్తలు, న్యూస్‌టుడే :** కరీంనగర్ బస్టాండ్‌లోని వివిధ దుకాణాల్లో అధిక ధరలకు అమ్మకాలు జరుపుతున్నారనే సమాచారంతో టాస్క్‌ఫోర్స్, జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారులతో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహించారు. బస్టాండ్‌లోని వివిధ రకాల తినుబండారాలు, పానీయాలు, ఇతర వస్తువులు అధిక ధరలకు అమ్ముతున్న షాహిద్ మొయినోద్దీన్‌కు చెందిన సిప్రా కూల్ పాయింట్, నవీద్ పాషాకు చెందిన రాయల్ కూల్ పాయింట్, కమలేష్‌కు చెందిన ధి బేకరీ, కర్రె కిరణ్‌కు చెందిన వెంకటరమణ కూల్ డ్రింక్స్ దుకాణం, నవాబ్ పాషాకు చెందిన రాయల్ కూల్ సాయింట్‌పై దాడులు నిర్వహించారు. కూల్‌డ్రింక్స్, తినుబండారాలను అధిక ధరలకు అమ్ముతుండగా పట్టుకొని కేసు నమోదు చేసి దాదాపు రూ.10వేల వరకు జరిమానా విధించారు. ఇప్పటికైనా దుకాణ యజమానులు అధిక ధరలకు అమ్మకాలు చేయకూడదని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని టాస్క్‌ఫోర్స్ అధికారులు తెలిపారు. దాడుల్లో టాస్క్‌ఫోర్స్ సీఐలు శ్రీనివాసరావు, కిరణ్, ఎస్సై నాగరాజు, జిల్లా లీగల్ మెట్రోలజీ ఆఫీసర్ రత్నప్రభ తదితరులు పాల్గొన్నారు.

# అనుమానితులతో అప్రమత్తం : సీపీ


కారీలు, సమోసాల తయారీ కేంద్రంలో తనిఖీ చేస్తున్న సీపీ కమలాసన్‌రెడ్డి

**కరీంనగర్ నేరవార్తలు, న్యూస్‌టుడే :** అనుమానాస్పదంగా కనిపించే వారితో అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ వి.బి కమలాసన్‌రెడ్డి అన్నారు.. కాలనీవాసులు ప్రశ్నించి వివరాల్లో పొంతన లేకుంటే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. బుధవారం కరీంనగర్‌లోని సుభాష్‌నగర్ ప్రాంతంలో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 5 గంటల నుంచి 8 గంటల వరకు పోలీసులు తనిఖీలు నిర్వహించారు. అనంతరం సీపీ మాట్లాడుతూ.. తనిఖీల్లో ఎలాంటి అక్రమ కార్యకలాపాలు వెలుగులోకి రావడం లేదంటే ప్రజలకు మంచిరోజుల వచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు. సరైన ధ్రువపత్రాలు లేని 32 ద్విచక్రవాహనాలు, నాలుగు ఆటోలు, గడువుతీరిన వంటనూనె, చాక్లెట్లు, గుట్కాను స్వాధీనం చేసుకున్నారు. 50 పైగా మందికి పైగా మంది కాలనీవాసులు హాక్-ఐ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారు.

**12 సీసీ కెమెరాల ఏర్పాటు :** నేనుసైతం కార్యక్రమంలో భాగంగా సుభాష్‌నగర్‌లో 12 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునేందుకు కాలనీవాసులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. కార్పొరేటర్ గంట శ్రీనివాస్, విశ్రాంత ఆబ్కారీ ఇన్‌స్పెక్టర్ దవుడ రాములు, మల్లేష్‌గౌడ్, వెంకట్‌రంగు తదితరులను కమిషనర్ అభినందించారు. వారం రోజుల వ్యవధిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు.

# చెల్లని చెక్కు ఇచ్చిన ఉద్యోగికి జైలు

**కరీంనగర్ న్యాయవార్తలు, న్యూస్‌టుడే :** చెల్లని చెక్కు ఇచ్చిన ప్రభుత్వ ఉద్యోగికి ఆరు నెలల జైలు శిక్ష, రూ.50వేల జరిమానా విధిస్తూ కరీంనగర్ స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కె.రాజన్న తీర్పు చెప్పారు. ఫిర్యాదు కథనం మేరకు.. కరీంనగర్ పట్టణంలోని సిక్కువాడికి చెందిన సర్దార్ రాజ్‌పాల్‌సింగ్ ఎల్ఎండీ కాలనీలోని సీనియర్ ఇంజినీరింగ్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న బుర్ర శ్రీనివాస్ ఇద్దరు పరిచయస్తులు.. 2008 మార్చి 27న అవసరాల నిమిత్తం శ్రీనివాస్ రూ.లక్ష రాజ్‌పాల్‌సింగ్ వద్ద అప్పుగా తీసుకుని పత్రం రాసిచ్చాడు.. అప్పు తిరిగి చెల్లించాలని శ్రీనివాస్‌ను కోరగా 2010 ఆగస్టు 31న రూ.1,58,000లకు చెక్కురాసి రాజ్‌పాల్‌సింగ్‌కు ఇచ్చాడు. చెక్కును డబ్బులు పొందడానికి రాజ్‌పాల్‌సింగ్ బ్యాంకులో జమచేయగా శ్రీనివాస్ ఖాతాలో చెక్కుకు సరిపడా డబ్బు లేదని తిరిగి ఇచ్చారు. దీనిపై శ్రీనివాస్‌కు నోటీసు పంపించినా ఎలాంటి స్పందన రాలేదు. రాజ్‌పాల్‌సింగ్ తన న్యాయవాది పిప్పల్లపల్లి ప్రభాకర్‌రావు ద్వారా కోర్టులో ఫిర్యాదు దాఖలు చేశారు. సాక్ష్యాధారాలు పరిశీలించిన న్యాయమూర్తి రాజన్న బుధవారం నిందితుడైన బుర్ర శ్రీనివాస్‌కు ఆరు నెలల జైలు శిక్షతో పాటు రూ.50వేల జరిమానా విధించారు. జరిమానా సొమ్ము నుంచి రూ.25వేలు నష్టపరిహారంగా ఫిర్యాదుదారుకు చెల్లించాలని తీర్పులో పేర్కొన్నారు.

## ఖైదీ మృతిపై 9న విచారణ

**జగిత్యాల :** జగిత్యాల సబ్‌జైలులో గత సంవత్సరం ఫిబ్రవరి 3 తేదీన ఖైదీ మృతి చెందిన సంఘటనపై ఈ నెల 9న న్యాయ విచారణ జరపనున్నట్లు జగిత్యాల ఆర్డీవో డాక్టర్ ఘంటా నరేందర్ తెలిపారు. హుజూరాబాద్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన బావురు అలియాస్ అంద్రెల్లి జీవన్‌సింగ్(44)ను జగిత్యాల పట్టణ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండుకు పంపించగా సబ్‌జైలులో విచారణ ఖైదీగా ఉన్న అతను అనారోగ్యానికి గురికావడంతో జగిత్యాల జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ సంఘటనపై ఎవరైనా సాక్ష్యం ఇవ్వదలిస్తే ఆ రోజు మధ్యాహ్నం 3 గంటలకు హాజరు కావాలని ఆయన తెలిపారు.

## అత్యాచార ఘటనపై ఏసీపీ విచారణ

**కదంబాపూర్(సుల్తానాబాద్), న్యూస్‌టుడే :** సుల్తానాబాద్ మండల కేంద్రం మార్కండేయకాలనీకి చెందిన ఓ బాలిక (16)పై మండలంలోని కదంబాపూర్‌కు చెందిన ఇద్దరు యువకులు బండి శ్రీనివాస్, పెద్ది నగేశ్‌లు అత్యాచారం చేసిన వీడియోలు ఆన్‌లైన్లో కనిపించిన ఘటనపై బుధవారం ఏసీపీ హబీబ్‌ఖాన్ విచారణ చేపట్టారు. బాధిత బాలికను, తల్లిదండ్రులను, చుట్టు పక్కల వారిని విచారించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఘటనపై సమగ్ర విచారణ చేసి నిందితులను త్వరగా అదుపులోకి తీసుకుంటామన్నారు. ఘటనకు సంబంధించి డబ్బులు డిమాండ్ చేసిన మధ్యవర్తులను కూడా అదుపులోకి తీసుకొని నిందితులను న్యాయస్థానంలో హాజరు పరుస్తామన్నారు. బాధిత మైనర్ బాలిక పెద్దపల్లి ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఆన్‌లైన్లో ఉన్న వీడియోను తీసేసేలా పోలీసు కమిషనర్ విక్రంసింగ్ దుగ్గల్ గూగుల్ సంస్థకు లేఖ రాస్తామన్నారు. ఆయన వెంట సీఐ రాములు, ఎస్సై దేవేందర్ ఉన్నారు.

# ట్రాలీ ఆటో ఢీకొని చిన్నారి మృతి
## డ్రైవర్ నిర్లక్ష్యంతో ప్రమాదం


మృతి చెందిన నితిక్

**వెల్గటూరు, న్యూస్‌టుడే:** ఊరిలోకి కుర్చీలు అమ్మేందుకు వచ్చిన ట్రాలీ ఆటో డ్రైవర్ నిర్లక్ష్యం ఓ చిన్నారిని చిదిమేసిన ఘటన వెల్గటూరు మండలం కొత్తపేటలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై మహేందర్ కథనం ప్రకారం సిరిగిరి రాజు బుధవారం జగిత్యాల నుంచి ట్రాలీ ఆటోలో కుర్చీలు అమ్మేందుకు కొత్తపేటకు వచ్చాడు. మ్యాకల బక్కయ్య ఇంటి ముందు ఆటో నిలిపి ఉంచగా స్థానికులు కుర్చీలు కొనుగోలు చేసుకున్నారు. అనంతరం రాజు ఎలాంటి జాగ్రత్తలు పాటించకుండా నిర్లక్ష్యంగా ఆటోను వెనక్కి తీశాడు. అక్కడే సమీపంలో నానమ్మ మల్లమ్మతో కలిసి ఉన్న కొత్తపల్లి నితిక్(2)ను ఆటో ఢీకొట్టింది. చిన్నారి కింద పడటంతో తలకు బలమైన గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే నితిక్‌ను ద్విచక్రవాహనంపై చికిత్స కోసం ధర్మారం ఆస్పత్రికి తరలించారు. తీవ్ర రక్తస్రావంతో పరిస్థితి విషమించడం వల్ల అక్కడి నుంచి కరీంనగర్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. అప్పటివరకు ఆడుతూ పాడుతూ ఉన్న చిన్నారి మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. మృతుడి తండ్రి విజయ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆటో డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు.

## బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా M/s. సరస్వతి రైస్ టెక్ ప్రై. లిమిటెడ్, రిజిష్టర్డ్ ఆఫీస్, జీడిమెట్ల, హైద్రాబాద్ దీనికి ప్రాతినిధ్యం వహించుచున్న శ్రీ కోడూరి దేవదాస్, S/o. భూమయ్య, R/o. ఓబులాపురం, Dist: రాజన్న సిరిసిల్ల గారలు ఈ క్రింద షెడ్యూల్‌లో చూపబడిన ఎ. 5-28 గుంటల వ్యవసాయ భూమి శ్రీ చింత రాజమల్లయ్య @ రాజమల్లు మరియు చింత లక్ష్మీదేవవ్వ @ లక్ష్మీదేవమ్మ గారల నుండి విక్రయ దస్తావేజు నెం. 7319/2017 తేది. 22.12.2017 SRO వేములవాడ ద్వారా కొనుగోలు చేసి అట్టి ఆస్తిపై ఋణం పొందగోరి ఆంధ్రాబ్యాంక్, బస్‌స్టేషన్ కాంప్లెక్స్, కరీంనగర్ గారిని సంప్రదించినారు. మరియు అదే సమయంలో పై దస్తావేజు యొక్క మూడు (3) లింక్ దస్తావేజులు నెం. 1113/1998 మరియు 1114/1998 తేది. 11-5-1998 మరియు 2471/1999 తేది 13.12.1999 SRO వేములవాడ గల వాటిని పోగొట్టుకున్నట్లు తెలియపర్చుచున్నారు.

**షెడ్యూల్ ఆస్తి వివరములు:**

రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ ఉపరిజిస్ట్రేషన్ జిల్లా వేములవాడ, రాజన్న సిరిసిల్ల జిల్లా కోనారావుపేట మండలం కొలనూర్ గ్రామ పరిధిలోని వ్యవసాయ భూమికి సంబంధించిన వివరములు:

1) దస్తావేజు నెం. 1113/1998 లోని భూమి విస్తీర్ణం ఎ. 1-29 గుంటలు సర్వే నెం. 593/A కు సంబంధించిన హద్దులు: తూర్పు: A.లక్ష్మన్‌రావు గారి ఖుష్కి భూమి, పడమర: చింత రాజమల్లు గారి ఖుష్కి భూమి, ఉత్తరం: గుట్ట, దక్షిణం: A.పాపారావు గారి ఖుష్కి భూమి.
2) దస్తావేజు నెం. 1114/1998 లోని భూమి విస్తీర్ణము ఎ. 1-05 గుంటలు సర్వే నెం. 586/A కు సంబంధించిన హద్దులు: తూర్పు: చింత రాజమల్లు గారి ఖుష్కి భూమి, పడమర: గుట్ట, ఉత్తరం: గుట్ట, దక్షిణం: A.పాపారావు గారి ఖుష్కి భూమి,
3) దస్తావేజు నెం. 2471/1999 లోని భూమి విస్తీర్ణము ఎ. 1-05 గుంటలు సర్వే నెం. 586/A & ఎ. 1-29 గుంటలు సర్వే నెం. 593/A. ఈ క్రింది హద్దులు: కలిగియున్నది. (Sy. No. 586/A) తూర్పు: లింగుల ఎల్లారెడ్డి గారి ఖుష్కి భూమి, పడమర: అయిలినేని హన్మంతరావు గారి ఖుష్కి భూమి, ఉత్తరం: కనుకుంట్ల సంజీవరావు గారి ఖుష్కి భూమి, దక్షిణం: A.పాపారావు గారి ఖుష్కి భూమి, (Sy. No. 593/A) తూర్పు: L.ఎల్లారెడ్డి గారి ఖుష్కి భూమి, పడమర: చింత లక్ష్మీదేవమ్మ గారి ఖుష్కి భూమి, ఉత్తరం: K.సంజీవరావు గారి ఖుష్కి భూమి మరియు గుట్ట, దక్షిణం: A.పాపారావు గారి ఖుష్కి భూమి.


కావున పైన తెలిపిన దస్తావేజులకు మరియు ఋణ మంజూరీకి సంబంధించి ఎవరికైనా ఏవైనా అభ్యంతరములు ఉన్నచో నేటి నుండి (7) రోజులలోగా తగు ఆధారాలతో ఈ క్రింది అడ్రస్‌లో సంప్రదించగలరు. లేనియెడల ఎవరికి ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి బ్యాంక్ వారు ఋణ మంజూరీకై తదుపరి చర్యలు గైకొనగలరు.

**తదనంతరపు ఆక్షేపణలు చెల్లనేరవు.**

తేది: 3-1-2018 Sd/-, **VENGALDAS SRINIVAS,** Advocate
H.No. 9-1-123, Behind Karimnagar Function Hall
Bhagathnagar, Karimnagar-505001. Cell: 98490 72850

# చకాచక్... రూబిక్ క్యూబ్

● కేవలం 2 నిమిషాల్లోపు పూర్తి చేస్తున్న విద్యార్థులు



**జగిత్యాల క్రీడావిభాగం, న్యూస్‌టుడే:** క్రమ షడ్భుజి ఆకారంలో ఉండే రూబిక్ క్యూబ్‌లోని రంగులను కలపడం అంటే చాలా మందికి సరదా. ఒకో వైపు ఒకే రంగు కలిగిన తొమ్మిది గళ్లు.. ఇలా ఆరు వైపులా ఆరు రకాల రంగుల గళ్లుండేదే రూబిక్ క్యూబ్. అయితే ఆరు వైపులా ఉండే ఆరు రకాల రంగుల గళ్లను ఒకదానితో ఒకటి సంబంధం లేకుండా కలిపి ఉంచిన క్యూబ్‌ను, తిరిగి ప్రతి వైపు ఒకే రంగు గళ్లు ఉండేలా కలపడమే ఇందులో ప్రత్యేకత. ఇది పైకి సరదాగా కనిపించినప్పటికీ, రంగుల గళ్లను కలిపిన వారికి తెలుస్తుంది ఇందులో కష్టమెంతో. అయితే అలవోకగా రంగుల గళ్లను రెండు నిమిషాలలోపు కలిపి రూబిక్ క్యూబ్‌ను పూర్తి చేయడం సాధారణంగా మారగా, మెదడుకు మరింత పదును పెట్టి ముని వేళ్లను అతి వేగంగా కదిలిస్తూ కేవలం 4 నుంచి 5 క్షణాల్లో లక్ష్యాన్ని చేరడం ప్రస్తుతం ప్రపంచ రికార్డుగా ఉంది. ఈ కోవలో ప్రపంచ రికార్డు కోసం సాధన చేస్తూ ఒక్కో అడుగుతో ముందుకు సాగుతున్న జిల్లాలోని పలువురు విద్యార్థులపై 'న్యూస్‌టుడే' కథనం.

## ప్రపంచ రికార్డును అధిగమిస్తా!



జగిత్యాల పట్టణానికి చెందిన కోటగిరి శరణ్య క్రమ షడ్భుజి ఆకారం కలిగిన రూబిక్ క్యూబ్‌లోని రంగుల గడులను విభజించి ఒకే రంగు గడులను వేగంగా ఒకే వైపు కలపడంలో ప్రతిభ కనబరుస్తోంది. తండ్రి రవికుమార్ వ్యాపారి కాగా, తల్లి ధనలక్ష్మి గృహిణి. జ్యోతి ఐఐటీ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న శరణ్య నాలుగేళ్లుగా రూబిక్స్ క్యూబ్‌లోని రంగులను వేగంగా కలపడం కోసం సాధన చేస్తోంది. పాఠ్యాంశాలను క్రమం తప్పకుండా అధ్యయనం చేయడంతో పాటు, ఇంటి వద్ద ప్రతి రోజు సాధన చేస్తూ ప్రస్తుతం 1 నిమిషం 58 సెకండ్లలో పూర్తి చేస్తోంది. షటిల్ బ్యాడ్మింటన్, చదరంగంలో క్రీడలను సైతం సాధన చేస్తున్న శరణ్య రూబిక్ క్యూబ్‌లో రికార్డు సాధించడం లక్ష్యమని పేర్కొంది.



## మెకానికల్ ఇంజినీర్‌ను అవుతా

జగిత్యాలకు చెందిన కట్ల విశ్వనేత్రకు చదువుతో పాటు, క్రీడల్లో రాణించాలని తపన. తండ్రి రఘు కేబుల్ ఆపరేటర్ కాగా, తల్లి విజయలక్ష్మి గృహిణి. మెదడుకు పదునుకు బెట్టే అవకాశం ఉన్న రూబిక్ క్యూబ్‌ను ఎంచుకొని గత రెండేళ్లుగా దీక్షగా సాధన చేస్తున్నాడు. సమయం దొరికితే చాలు, క్యూబ్‌ను చేతిలోకి తీసుకొని సాధన చేయడం అలవర్చుకున్నాడు. దీంతో మొదట్లో పది నిమిషాల పాటు సమయం తీసుకోగా, ఇప్పుడు కేవలం 1 నిమిషం 49 సెకండ్లలో క్యూబ్‌ను పూర్తి చేస్తున్నాడు. కబడ్డీ, చదరంగం క్రీడలను ఆసక్తిగా సాధన చేస్తుండగా, క్యూబ్‌లో ప్రపంచస్థాయిలో రాణించడంతో పాటు, భవిష్యత్తులో మెకానికల్ ఇంజినీర్‌గా స్థిరపడటం ఆశయమని చెప్పాడు.

## అంతర్జాతీయ రికార్డు లక్ష్యం

జగిత్యాల పట్టణానికి చెందిన సయ్యద్ సమీర్ రూబిక్ క్యూబ్ అంశంలో రాణిస్తున్నాడు. తండ్రి సయాద్ వెల్డింగ్ కార్మికుడు కాగా, తల్లి జరీనా గృహిణి. జగిత్యాల పట్టణంలో తొమ్మిదో తరగతి చదువుతున్న సమీర్ రూబిక్ క్యూబ్‌పై ఆసక్తితో గత మూడేళ్లుగా కఠోర సాధన చేస్తున్నాడు. పాఠ్యాంశాలను క్రమం తప్పకుండా అధ్యయనం చేయడంతో పాటు, ఇతర క్రీడల జోలికి వెళ్లకుండా క్యూబ్‌పైనే దృష్టి సారించి సాధన చేసి పట్టు సాధిస్తున్నాడు. మొదట్లో 20 నిమిషాల్లో క్యూబ్‌లో రంగులను కలిపిన సమీర్, ప్రస్తుతం కేవలం 1 నిమిషం 29 సెకండ్లలోనే పూర్తి చేస్తున్నాడు. అంతర్జాతీయ రికార్డును సాధించడంతో పాటు, వైద్యునిగా సేవలందించడం లక్ష్యమని పేర్కొన్నాడు.





## వైద్యురాలిగా సేవలందిస్తా!


జగిత్యాలకు చెందిన బోగ సాయిసోనాల్‌కు రూబిక్ క్యూబ్‌పై మక్కువ. తండ్రి గంగాధర్ వ్యాపారి కాగా, తల్లి అనురాధ గృహిణి. జగిత్యాలలోని ప్రైవేటు పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న సాయిసోనాల్ గత మూడేళ్లుగా రూబిక్ క్యూబ్‌ను ప్రతి రోజు కనీసం గంట పాటు సాధన చేస్తోంది. మొదట్లో రూబిక్ క్యూబ్‌లోని రంగులను కలిపేందుకు అరగంట పాటు సమయం తీసుకోగా, క్రమం తప్పకుండా సాధన చేస్తూ ప్రస్తుతం 1 నిమిషం 52 సెంకడ్లలోనే పూర్తి చేస్తోంది. ప్రపంచ రికార్డును అధిగమించడంతో పాటు, వైద్యురాలిగా పేదలకు సేవలందిస్తానని పేర్కొంది.

## ఐఐటీలో ప్రతిభే లక్ష్యం!



జగిత్యాల పట్టణానికి చెందిన గట్ల సాత్విక్ నారాయణ చదువుతో పాటు, క్రీడల్లోనూ రాణిస్తున్నాడు. తండ్రి సత్యనారాయణ కంప్యూటర్ ఆపరేటర్ కాగా, తల్లి అన్నపూర్ణ గృహిణి. నాలుగో తరగతి చదువున్న సాత్విక్ రూబిక్ క్యూబ్‌పై మక్కువతో రెండేళ్లుగా సాధన చేస్తున్నాడు. వారానికి మూడు రోజులు తీరిక వేళల్లో మాత్రమే సాధన కోసం సమయం కేటాయిస్తున్నాడు. మొదట్లో రూబిక్ క్యూబ్‌లోని రంగులను కలపడం కొంత కష్టమైనప్పటికీ, ప్రస్తుతం 1 నిమిషం 59 సెకండ్లలో పూర్తి చేస్తున్నాడు. మరింత సమయం సాధన చేసి ప్రపంచ రికార్డును సాధించడంతో పాటు, ఐఐటీ పూర్తి చేసి ఉన్నత ఉద్యోగంలో స్థిరపడటం లక్ష్యమని పేర్కొన్నాడు.

# వాతావరణం.. నిత్య అధ్యయనం



● ఆధునిక సాంకేతికత.. నమోదు ఆసక్తికరం

● రాష్ట్రంలో రెండోది.. 12 జిల్లాలకు శాస్త్రవేత్తల సేవలు

**జగిత్యాల వ్యవసాయం, న్యూస్‌టుడే:** వాన..చలి..ఎండ.. గాలి.. తుపాను.. తేమ ఇలాంటి అంశాలను నిత్యం మనం వార్తల్లో వచ్చే వాతావరణ సమాచారంలో చూస్తుంటాం.. ఈ మార్పులను మన జిల్లాలోనూ నమోదు చేస్తుంటారు. నిత్యం అధ్యయనం చేస్తూ తాజా సమాచారం రైతులు చేరవేస్తుంటారు ఇక్కడి శాస్త్రవేత్తలు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కచ్చితమైన వివరాలు అందిస్తున్నారు. ఇటీవలి ఎండవేడిమి, అకాలవర్షాలు, రాళ్లవానలు, బెట్ట, ఉక్కబోత, చలి, తేమశాతంలో హెచ్చుతగ్గులు తదితరాలతో ప్రతికూల వాతావరణం నెలకొని పైర్లపై అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. ఆహార, వాణిజ్య, కూరగాయల పంటల్లో కనీస పెట్టుబడి సాధించలేని దుస్థితికి వాతావరణ మార్పులు కారణంగా నిలుస్తున్నాయి... అధిగమించాల్సిన అంశాలపై శాస్త్రవేత్తలు పరిశోధనలను ముమ్మరం చేశారు... తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్‌లో ఒక వాతావరణ అధ్యయన కేంద్రం ఉండగా మరోటి జగిత్యాల మండలం పొలాస ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనస్థానంలో ఉంది... ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లోని వాతావరణ స్థితిగతుల అధ్యయనంతో పాటుగా పైర్లసాగులో ప్రతివారం సలహాలను పొలాస శాస్త్రవేత్తలు అందిస్తున్నారు. వాతావరణ మార్పులు, పంటల్లో నెలకొనే సమస్యలు, అధిగమించే అంశాలపై శాస్త్రవేత్తలు, అభ్యుదయ రైతుల అభిప్రాయాలు, పొలాస కేంద్రం ద్వారా అందిస్తున్న వాతావరణ కేంద్రం విశేషాలపై 'న్యూస్‌టుడే' అందిస్తున్న ప్రత్యేక కథనమిదీ.

## అనేక విధాలుగా ప్రభావం చూపిస్తుంది



**- డాక్టర్ పి.రేవతి, వాతావరణ పరిశీలన శాస్త్రవేత్త**

వాతావరణ మార్పులు అన్నిరంగాల కన్నా వ్యవసాయ రంగాన్ని చాలా ఎక్కువగా ప్రభావితం చేస్తాయి. రైతులు సలహాలను తప్పనిసరిగా పాటించేలా బులెటిన్లను విడుదల చేస్తున్నాం. ఇతర దేశాలతో పోలిస్తే మనప్రాంతంలోని వాతావరణ అంచనాల్లో కచ్చితత్వం కాస్తా తక్కువగా ఉండగా ఇటీవల సేవలను చాలా వరకు మెరుగు పరుస్తున్నారు. మధ్యాకాలికంగా తుపాన్లు తదితర సూచనలను అంచనా వేస్తున్న గంటల వ్యవధిలో దిశనుమార్చుకునే మబ్బులను, వర్షపాతాన్ని పూర్తిగా అంచనా వేయలేకపోతుండటంతో నష్టం వాటిల్లుతోంది. ప్రస్తుతం 12 జిల్లాల కేంద్రంగా పొలాస పరిశోధనాస్థానం నుంచి వెలువరిస్తున్న వాతావరణ సూచనలను రైతులు తప్పనిసరిగా పాటించాలి.

## వందశాతం కచ్చితత్వం

పొలాస పరిశోధనస్థానంలో ఎనిమిది రకాలుగా వాతావరణ స్థితిగతులను అంచనా వేస్తారు. ఇవన్నీకూడా ప్రతిరోజూ శాస్త్రవేత్తల పర్యవేక్షణలోనే పరిశీలించి నమోదు చేస్తారు. వీటితో పాటుగా పరిశోధనస్థానంలోనే ఆటోమెటిక్ వెదర్ స్టేషన్‌కూడా పనిచేస్తుంది. ఆటోమెటిక్ వెదర్‌స్టేషన్ పూర్తిగా ఉపగ్రహం, పుణె వాతావరణ కేంద్రం పర్యవేక్షణలో పనిచేస్తూ ప్రతిరోజూ అన్ని అంశాలను గ్రాఫ్ మాదిరిగా కంప్యూటర్‌లో రికార్డు చేస్తుంది. ఆటోమెటిక్ వెదర్‌స్టేషన్ ద్వారా నమోదయ్యే గణాంకాలు, శాస్త్రవేత్తలు ప్రతిరోజూ నమోదుచేసే గణాంకాలు వందశాతం కచ్చితత్వంతో ఉండటం విశేషంగా చెప్పవచ్చు.




పొలాసలోని వాతావరణ అధ్యయన కేంద్రం

## గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతల గణన

చెక్కతో చేసి, నిర్దేశిత పరిమాణంగల రంధ్రాలతో కూడిన ఈ పెట్టెలో కనిష్ఠ, గరిష్ఠ ఉష్ణోగ్రతలను కొలిచే ఆల్కహాలిక్, పాదరసం ధర్మామీటర్లు ఉంటాయి. రాత్రి పూట నమోదయ్యే అత్యల్ప ఉష్ణోగ్రతలను రికార్డుచేసి కనిష్ఠంగా, పగటిపూట మధ్యాహ్నం నమోదయ్యే అత్యధిక ఉష్ణోగ్రతను నమోదుచేసి ఆ రోజుకు కనిష్ఠ, గరిష్ఠ ఉష్ణోగ్రతలుగా నిర్ధారిస్తారు. ఈ ఉష్ణోగ్రతల ఆధారంగానే నెలవారీ, సంవత్సరం వారీగా సగటును తీసి స్థానియ యాజమాన్యాన్ని నిర్దేశిస్తారు.



స్టెఫెన్‌సన్ స్క్రీన్

## నీటి ఆవిరిశాతం లెక్కించే మీటర్

వాటర్ ఎవాపరింగ్ మీటర్‌ద్వారా నేలనుంచి గాలిలోకి ఆవిరయ్యే నీరు తేమశాతాన్ని గణించవచ్చు. భూమిలోని పైపొర వరకు ఏర్పాటు చేసిన పరికరంలో ప్రతిరోజూ ఉదయం నిండుగా నీరు పోస్తారు. తదుపరి మధ్యాహ్నం 2 గంటల తరువాత ఈ పరికరంలో తగ్గే నీటి పరిమాణాన్ని బట్టి ఆవిరిశాతాన్ని లెక్కిస్తారు. నీరు తేమ ఆవిరిశాతం వర్షాకాలం నుంచి డిసెంబరు జనవరి వరకు 2గా ఉంటే మార్చిలో 4 శాతం, మేలో 8 శాతం వరకుంటుంది. దీంతో ఆవిరిశాతం ఎక్కువున్న సమయాలను బట్టి మొక్కలను నీరందించే అంశాలను నిర్దేశిస్తారు.



ఎవాపరింగ్ మీటర్

## ఎండ వేడిమి అంచనా ఇలా..



ఎండ తీవ్రతను నమోదుచేసే సన్‌స్క్రీన్ రికార్డర్

భూతద్దం తయారీకి వినియోగించే గ్లాసుతో తయారు చేసిన ఈ పరికరం ఎండవేడిమిని గ్రహిస్తుంది. గ్లోబుమాదిరిగాగల ఈ రికార్డర్‌కు దిగువన గ్రాఫ్‌తో కూడిన కాగితపు అట్టను అమరుస్తారు. ఎండ తీవ్రతను బట్టి కాగితపు అట్ట కాలుతుంది. సెన్సస్ మాదిరిగా కాలిన అట్టనుబట్టి ఎండవేడిమిని అంచనా వేస్తారు. రోజులో ఎన్నిగంటలు సూర్యరశ్మి ఉంది, ఎంత వేడిమి ఉత్పత్తయ్యింది అనే అంశాలను అంచనావేస్తారు. ఎండవేడిమిని బట్టి అన్నిరకాల పంటల్లోనూ సాంకేతికత సిఫారసులు చేస్తారు.

## నేల ఉష్ణోగ్రతలనూ ..

మన శరీర ఉష్ణోగ్రతలను లెక్కించే మాదిరిగానే భూమిలో నెలకొనే ఉష్ణోగ్రతలను కూడా ఈ సాయిల్ ధర్మామీటర్ ద్వారా లెక్కిస్తారు. నేలలో 3 సెం.మీ లోతులో ఒక ధర్మామీటర్, 15 సెం.మీ లోతులో రెండవది, 30 సెం.మీ లోతులో 3వ ధర్మామీటర్ ఉంటుంది. వీటి ద్వారా నేల ఆయా పొరల్లోని ఉష్ణోగ్రతలను లెక్కిస్తారు. తద్వారా నేల ఉష్ణోగ్రతలను బట్టి కలిగే మార్పులు, వివిధ పంటల సాగులో చేపట్టాల్సిన యాజమాన్యంను నిర్దేశిస్తారు.




సాయిల్ ధర్మామీటర్

## గాలి ఏ దిశలో వస్తుందో..

గాలి వీస్తున్న దిశను గుర్తించేలా వేగాన్ని నమోదు చేసేలా విండ్ డైరెక్టర్, కప్‌ఎనిమో మీటర్ రికార్డర్‌లు పనిచేస్తాయి. ఏ దిశనుంచి గాలి ఏ దిశవైపు వీస్తున్నది, రోజులో ఎన్నిగంటలపాటు ఎటునుంచి ఎటు గాలి వీచింది నమోదు చేస్తారు. కప్‌ఎనిమో మీటర్ ద్వారా గాలివేగాన్ని కూడా లెక్కించి నమోదు చేస్తారు. ఫలితంగా మన ప్రాంతంలో గాలిదిశ, వేగంను అనుసరించి చేపట్టాల్సిన వాతావరణ ఆధారిత చర్యలను నిర్దేశిస్తారు. గాలిలోని తేమ శాతాన్నికూడా ప్రత్యేక పరికరం ద్వారా లెక్కిస్తారు. గాలి, తేమనుబట్టి పంటల్లో చర్యలను సిఫారసు చేస్తారు.



గాలిదిశను తెలిపే విండ్ డైరెక్టర్

## వర్షపాతం లెక్కింపు ఇలా

రెయిన్‌గేజ్‌గా పిలవబడే వర్షమానిని భూఉపరితలం నుంచి భూమిలోపల గల సిలిండర్‌ద్వారా ఏర్పాటు చేస్తారు. పైనుంచి కింద వరకు సమాంతర వైశాల్యం కలిగిన పరికరంలో 24 గంటల్లో పడే చినుకులు దిగువనగల సిలిండర్‌లోని మిల్లీమీటర్ల స్కేల్‌ద్వారా రికార్డు చేయబడతాయి. ఫలితంగా ఎంత ఎత్తుగా వర్షం కురిసిందనేది మిల్లీమీటర్లు, లేదా సెంటీమీటర్లుగా నమోదు చేస్తారు. మెరైన్ సిలిండర్‌ద్వారా సేకరించే వర్షపాత వివరాలు కచ్చితంగా ఉంటాయి.



వర్షమానిని

# టి-వ్యాలెట్.. తృతీయ స్థానం

● ప్రజలకు చేరువలో ప్రభుత్వ యాప్ ● రాణించిన జగిత్యాల జిల్లా వీఎల్‌ఈలు




నగదు ప్రోత్సాహకాలను అందుకుంటున్న వీఎల్‌ఈలు

**రాయికల్ పట్టణం, న్యూస్‌టుడే:** పెద్ద నోట్ల రద్దు..బ్యాంకు ఖాతాలకు ఆధార్, పాన్‌కార్డుల అనుసంధానం.. జీఎస్టీ అమలు తరువాత ప్రతి ఒక్కరూ ఆన్‌లైన్ చెల్లింపులపైనే ఆధార పడుతున్నారు. ఆన్‌లైన్ చెల్లింపుల కోసం పలు బ్యాంకులు, ప్రైవేటు యాప్‌లు ప్రజలకు అందుబాటులోకి రాగా రాష్ట్ర ప్రభుత్వం టి వ్యాలెట్ పేరుతో యాప్‌ను రూపొందించింది. రాష్ట్ర ఐటీ మంత్రి కె. తారకరామారావు గత ఏడాది జులై 1న ఆ యాప్‌ను ఆరంభించారు. వ్యాలెట్ పై ప్రచారం, అవగాహన కల్పించే బాధ్యతలను తెలంగాణ ఇన్‌ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ అసోసియేషన్(టీఐటీఏ)కు అప్పగించింది. కనీసం లక్ష మందికి అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ సంస్థ తెలంగాణ స్టేట్ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్ సర్వీసెస్ డిపార్ట్‌మెంట్(ఈఎస్‌డీ) సంయుక్త సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా మీసేవ, పౌర సేవా కేంద్రాల ద్వారా ఉపాధి పొందుతున్న వీఎల్‌ఈ(విలేజ్ లెవల్ ఎంటర్‌ప్రెన్యూర్)లకు అప్పగించడంతో '100కె డిజిథాన్' పేరుతో గత ఏడాది సెప్టెంబర్‌లో వారం రోజుల పాటు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు రూపొందించి. దీంతో ఈ వీఎల్‌ఈలు గ్రామాల్లో కళాశాలలు, యువజన సంఘాల సభ్యులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసి డిజిటల్ చెల్లింపులు, టి వ్యాలెట్ వినియోగించే తీరు, ఆ యాప్‌లోని అంశాలపై అవగాహన కల్పించారు. యాప్ రిజిస్ట్రేషన్‌లకు ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించి వీఎల్‌ఈలు సమష్టిగా కృషి చేయడంతో టి వ్యాలెట్ రిజిస్ట్రేషన్లలో జగిత్యాల జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా మూడో స్థానంలో నిలిచింది. అదిలాబాద్ జిల్లా 20,555 రిజిస్ట్రేషన్లతో మొదటి, 15175 రిజిస్ట్రేషన్లతో నిర్మల్ జిల్లా రెండో స్థానంలో నిలవగా 13,707 రిజిస్ట్రేషన్లతో జగిత్యాల జిల్లా మూడో స్థానంలో నిలిచింది.

### నలుగురికి నగదు ప్రోత్సాహకాలు

టి వ్యాలెట్ రిజిస్ట్రేషన్లలో జిల్లా వ్యాప్తంగా నలుగురు వీఎల్‌ఈలు ప్రత్యేక చొరవ చూపి అత్యధిక రిజిస్ట్రేషన్లు చేయగా ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఒక్కొక్కరికి రు.5వేలు ప్రోత్సాహకం అందించడంతోపాటు ప్రశంస పత్రం, జ్ఞాపిక ఈఎస్‌డీ రాష్ట్ర కమిషనర్ వెంకటేశ్వరావు చేతుల మీదుగా అందుకున్నారు. అంతర్జాల నివేదిక ప్రకారం ఇప్పటి వరకు ఈ యాప్‌ను ఇప్పటివరకు 3,10,913 మంది రిజిస్ట్రేషన్ చేసుకొని ప్రభుత్వ విభాగాల్లో 81,236, ప్రైవేటు విభాగంలో 3,19,306 లావాదేవీలు నిర్వహించారు. ఇందులో చరవాణి ద్వారానే 2,60,392 లావాదేవీలు నిర్వహించారు.

## డిజిటల్ చెల్లింపులపై అవగాహన పెంచుకోవాలి



**- గూడ రమేష్, మీసేవ వీఎల్‌ఈ, ఇబ్రహీంపట్నం**

ప్రతి దానికి నగదు చెల్లింపులపై ఆధారపడకుండా డిజిటల్ చెల్లింపులపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి. డిజిథాన్ కార్యక్రమంలో భాగంగా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ప్రత్యేకంగా టి వ్యాలెట్ నమోదు శిబిరాన్ని ఏర్పాటు చేయడంతో రెండు రోజుల్లోనే 573 మంది చరవాణుల్లో టి వ్యాల్‌ట్‌ను యాప్‌ను రిజిస్ట్రేషన్ చేశాం. నాతో పాటు జిల్లాలో గొల్లపల్లి మండలం చిల్వాకోడూరు వీఎల్‌ఈ స్వామిగౌడ్, మెట్‌పల్లి విఎల్‌ఈ ముక్కా వినాయక్, ఇబ్రహీంపట్నం మండలం బండలింగాపూర్ గ్రామం వీఎల్‌ఈ రేండ్ల శ్రీనివాస్‌కు ఒక్కొక్కరికి రు.5వేల వంతున పారితోషికం అందుకున్నాం.

## సద్వినియోగం చేసుకోవాలి



**- మమత, ఈ-డిస్ట్రిక్ మేనేజర్, జగిత్యాల**

డిజిటల్ తెలంగాణ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న డిజిటల్ సౌకర్యాలపై ప్రజలు మరింత అవగాహన పెంచుకోవాలి. నగదు రహిత సేవలు, లావాదేవీలకు, బిల్లుల చెల్లింపులకు టి వ్యాలెట్ మేలైన, సులువైన విధానం. ఈ విధానంపై గ్రామాల్లోని సాధారణ ప్రజలకు అవగాహన కల్పించాల్సిందిగా మీసేవ నిర్వాహకులను ఆదేశాలు జారీ చేశాం. జిల్లా పాలానాధికారి, సంయుక్త పాలనాధికారి సూచనలతో పీఎంజీ దిశ, టి వాలెట్ వినియోగంపై గ్రామాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు రూపొందిస్తున్నాం.

# యువత.. భవిత

## విభిన్న రంగాల్లో యువకుల ఉద్యోగాలు

**రాయికల్, న్యూస్‌టుడే:** పదో తరగతి, ఇంటర్ పూర్తి కాగానే ఇంజినీరింగ్ లేదా వైద్య రంగంలోనే స్థిరపడాలని ఆశపడతారు. ఆ దిశగా చదువుతూ లక్ష్యాన్ని చేరుకుంటారు. అలా కాకుండా విభిన్న రంగాలను ఎంచుకుంటే జీవితంలో స్థిరపడొచ్చని నిరూపిస్తున్నారు గ్రామీణ యువకులు. వృత్తివిద్య కోర్సులను ఎంచుకుని అభివృద్ధి చెందుతున్నారు. రాయికల్ మండలంలోని పలువురు యువకులపై 'న్యూస్‌టుడే' కథనం.

## పల్లె యువకుడు....పాక శాస్త్రంలో ప్రతిభ

విభిన్న రంగాల్లో రాణించాలనే సంకల్పంతో యువత వంటలపై మక్కువ చూపుతోంది. రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామానికి చెందిన ప్రొద్దుటూరి ఆకాష్‌రెడ్డి తల్లిదండ్రులు కవిత అంగన్‌వాడి టీచర్ కాగా తండ్రి యుగేందర్‌రెడ్డి ఉపాధి కోసం గల్ఫ్‌వెళ్లాడు. ఆకాష్‌రెడ్డి పదో తరగతి వరకు రాయికల్ విశ్వశాంతి పాఠశాలలో చదివారు. ఇంటర్ ఎంపీసీ విభాగంలో కరీంనగర్‌లో పూర్తి చేసి తండ్రి కోరిక మేరకు హైదరాబాద్‌లోని శారద కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్‌లో డిగ్రీ పూర్తి చేశారు. వృత్తిలో నైపుణ్యం సంపాదించి కళాశాలలో ఉత్తమ మార్కులు సాధించడమే కాకుండా ఈటీవీ- అభిరుచి కార్యక్రమంలో పాల్గొని నూతన వంటకాల తయారీలో భాగంగా 'చెనా షాహి కోఫ్త కర్రి' పై ప్రదర్శన ఇచ్చారు. గ్రామీణ ప్రాంతం నుంచి వెళ్లి హోటల్ మేనేజ్‌మెంట్ చేయడమే కాకుండా నూతన వంటల తయారీలో ప్రావీణ్యం సాధిస్తున్నాడు.



అభిరుచి బృందంతో ఆకాష్‌రెడ్డి

## ఓడలో ఉద్యోగం

రాయికల్ మండల కేంద్రంలోని కేశవనగర్‌కు చెందిన సింగని భూమయ్య-లక్ష్మిల కుమారుడు సింగని సురేష్ పదో తరగతి వరకు విశ్వశాంతి పాఠశాలలో చదవగా ఇంటర్ విద్యను స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్తి చేశారు. అందరిలా డిగ్రీలు చేయకుండా విభిన్నంగా చదవాలని తన తండ్రి ప్రోత్సాహంతో కాకినాడ ఓడరేవులో మర్చంట్ నేవి శిక్షణ కేంద్రంలో డిప్లొమా పూర్తి చేసి అక్కడే రేవులో ఏడాది శిక్షణ పూర్తి చేశారు. అనంతరం యూరప్‌లోని సైప్రస్‌లోని ఓడరేవులో డెక్క్యారెట్‌గా ఉద్యోగం చేస్తున్నారు. విమానాలలోనే కాకుండా ఓడలో సైతం ఉద్యోగాలు అనేకం ఉంటాయని డిప్లొమాలతోనే ఉద్యోగాలు సాధించవచ్చని తెలిపారు. పడవ ప్రయాణం, దేశాల మధ్య సరకులు రవాణా చేసే పడవలలో ఉద్యోగం చేయవచ్చని పేర్కొన్నారు. నావలో ప్రయాణించడానికి సి.టి.సి.(కంటిన్యూస్ డిశ్చార్జ్ సర్టిఫికెట్- నావలో ప్రయాణించే పాస్‌పోర్టు) అర్హత ఉంటుదన్నారు.

## యువత పోటీలేని కోర్సులను ఎంచుకోవాలి



**- సింగని సురేష్, రాయికల్**

యువత అత్యధికంగా పోటీ ఉన్న కోర్సులపైనే ఆధారపడటంతో నిరుద్యోగ సమస్య ఉత్పన్నం అవుతోంది. పోటీలేని కోర్సులను ఎంచుకుని చదవడంతో ఉద్యోగ సాధన సులభంగా మారడంతో పాటు నూతన కోర్సుల ద్వారా ఉపాధి వేగంగా అభివృద్ధి చెందుతుంది. విమానాలలో మాదిరి ఓడరేవులలో ఉద్యోగాలు అనేకం ఉంటాయి, అవగాహన లేక మన ప్రాంతంలో ఎవరూ ముందుకు రావడం లేదు.

## వంటలు చేయడమంటే మక్కువ



**- ఆకాష్‌రెడ్డి, భూపతిపూర్**

చిన్నప్పటి నుంచి వంటలంటే ఇష్టం కావడంతో ఇంజినీరింగ్ లాంటి చదువులు కాకుండా హోటల్‌మేనేజ్ కోర్సు పూర్తి చేశాను. పట్టణాలలోని త్రీ, ఫైవ్‌స్టార్ హోటళ్లలో మంచి డిమాండ్ ఉండటంతో పాటు విదేశాలలో ఉద్యోగాలకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. ఈ రంగంలో పోటీతత్వం తక్కువగా ఉండటంతో పాటు ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

దేశవ్యాప్తంగా స్వచ్ఛ సర్వేక్షణ్-2018 పేరుతో పారిశుద్ధ్యంపై ర్యాంకులు నిర్ణయించడానికి కేంద్ర ప్రభుత్వం సర్వే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అందులో లక్ష జనాభా లోపు, లక్ష నుంచి 10 లక్షలు వరకు, 10 లక్షలకు పైబడిన జనాభా ఉన్న నగరాలు, పట్టణాలను వేర్వేరుగా ఎంపిక చేయగా కరీంనగర్, రామగుండంతో పాటు మున్సిపాలిటీలు, నగరపంచాయతీలు పోటీ పడుతున్నాయి. ఆయా పట్టణాలు, నగరాల్లో పరిశుభ్రతపై ర్యాంకుల నిర్ధారణకు స్వతంత్ర సంస్థ పర్యటించి సర్వే చేపట్టనుంది.



| | | |
|---|---|---|
| డివిజన్లు : 50 | నగర విస్తీర్ణం : 23.85చ.కి.మీ | జనాభా (2011): 2,61,185 |

| కుటుంబాలు: | నివాసిత గృహాలు: | పారిశుద్ధ్యకార్మికులు: | వాహనాలు: | చెత్త రిక్షాలు: |
|---|---|---|---|---|
| 79082 | 52వేలు | 966 | 38 | 150 |

రోజు చెత్త సేకరణ : 185 మె.ట

# పరిశుభ్రతకు.. పరీక్ష



రోడ్లపై చెత్త వేయకుండా ముగ్గులు వేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

- స్వచ్ఛ సర్వేక్షణ్-2018 పోటీలో కరీంనగర్
- ఈనెల 8, 9న స్వతంత్ర సంస్థ ఆధ్వర్యంలో సర్వే


న్యూస్‌టుడే, కార్పొరేషన్

కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో 50 డివిజన్లు ఉండగా పారిశుద్ధ్య పనుల నిర్వహణ మెరుగుపర్చడానికి అధికార యంత్రాంగం మూడు నెలలుగా ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించింది. చెత్త సేకరణ మొదలుకొని మురుగు కాల్వలు శుభ్రం చేయించడం, వీధులను శుభ్రంగా ఊడిపించడం, తడిపొడి చెత్త సేకరణ చేపట్టి వేరుగా తరలించడం, డంపింగ్‌యార్డుల్లో చెత్త తగ్గించడం, బహిరంగ మలమూత్ర విసర్జన చేయకుండా కట్టడి చేయడం, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా జరిమానాలు విధించడం, లిట్టర్ ఫ్రీ రోడ్డులలో ప్రత్యేకంగా డబ్బాలు ఏర్పాటు చేస్తుండటంతో గతం కంటే పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుపడింది. ఈసారి పారిశుద్ధ్య పనులు, స్వచ్ఛతపై అవగాహన సమావేశాలు నిర్వహించి ప్రజల్లో చైతన్య కార్యక్రమాలు నిర్వహించారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మెరుగైన స్థానం సంపాదించడానికి చర్యలు చేపట్టారు.




నగరంలోని చెత్త రహిత బోర్డు ఏర్పాటు

ఏ అంశానికి ఏ మేర మార్కులు




**మెరుగైన 'స్థానం' కోసం కుస్తీలు :** జాతీయ పారిశుద్ధ్య విధానం కింద 2014-15 సంవత్సరంలో సర్వే నిర్వహించింది. ఇందులో ఆరుబయట మల విసర్జన, ప్రజా మరుగుదొడ్ల ఉపయోగం, చెత్త సేకరణ, వ్యర్థాల నిర్వహణ, మురుగునీరు విసర్జితాల నిర్వహణ, తాగునీటి శుద్ధి లాంటి అంశాలను ప్రామాణికంగా తీసుకున్నారు. ఆ సమయంలోనూ దేశంలో లక్ష దాటిన నగరాలు, పట్టణాలను ఎంపిక చేసుకొని 476 పట్టణాలు, నగరాల్లో పట్టణాభివృద్ధి శాఖ ర్యాంకులు ప్రకటించింది. ఆ సమయంలో కరీంనగర్ నగరానికి పరిశుభ్రత పాటించడంలో 259వ ర్యాంకు, రామగుండం నగరానికి 142వ స్థానం లభించింది. 2017 సంవత్సరంలో 201 ర్యాంకు సాధించింది. అదే స్థాయిలో ఈ ఏడాది మరోమారు పరిశుభ్రత పరీక్ష జరగబోతోంది. పరిశుభ్రతను పకడ్బందీగా చేపట్టి స్థానాన్ని ముందుకు తీసుకెళ్లడానికి పాలకవర్గ సభ్యులు, అధికారులు కుస్తీలు పడుతున్నారు.

**4041 నగరాలు.. 4000 మార్కులు :** స్వచ్ఛ సర్వేక్షణ్‌లో సర్వేలో నగరాల సంఖ్యతో పాటు కేటాయింపులు, మార్కుల సంఖ్యను పెంచేశారు. గతేడాది 476 పట్టణాల్లో ర్యాంకింగ్ నిర్వహించగా.. ఈ సారి 4041 పట్టణాలు ఎంపిక చేయగా అందులో 4 వేల మార్కులు కేటాయించారు. గతేడాది 2000 మార్కులను పరిగణలోకి తీసుకోగా ఈసారి 4000 మార్కులకు పోటీ పడాల్సి ఉంటుంది. ఈ సారి ప్రతి అంశానికి మార్కులు కీలకం కానున్నాయి. నగరపాలక సంస్థ అందించే వివరాలు(సర్వీస్ లెవల్ ప్రోగ్రెస్), క్షేత్రస్థాయి పరిశీలన, ప్రజల అభిప్రాయాలు వంటి అంశాలపై పోటీ ఉండగా.. ఈసారి బల్దియా ఇచ్చే వివరాలకు, క్షేత్రస్థాయి పరిశీలన, ప్రజల అభిప్రాయాలకు అధిక మార్కులు కేటాయించారు.



ఇళ్లలలో తడిపొడి డబ్బాలు అందజేస్తున్న నగర మేయర్ రవిందర్‌సింగ్

## 440 మైనస్ మార్కులు

స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే చేసే సమయంలో అధికారులు ఇచ్చిన వివరాల ప్రకారం క్షేత్రస్థాయి పరిశీలనలో తేడాలు ఉంటే మైనస్ మార్కులు ఉండనున్నాయి. మొత్తం 42 అంశాల్లో 440 మార్కులు మైనస్ ఉండగా క్షేత్రస్థాయి పరిశీలన, ప్రజల అభిప్రాయాలు, బల్దియా నివేదిక అన్ని సరిసమానంగా ఉండాల్సి ఉంటుంది.

## 8, 9న స్వచ్ఛతపై కేంద్ర బృందం సర్వే

కరీంనగర్‌లో ఈనెల 8, 9న రెండు రోజుల పాటు స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే జరగనుంది. కేంద్రం నుంచి కార్వే కన్సల్టెన్సీ స్వతంత్ర సంస్థ బృందం పర్యటించనుంది. నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ, స్వచ్ఛభారత్ అమలు పర్యవేక్షణ చేసి మార్కులు వేయనున్నారు. మార్కులు సాధించాలంటే ముఖ్యంగా క్షేత్రస్థాయిలో అడిగే ప్రశ్నలకు మెరుగ్గా సమాధాలు ఇవ్వడం, బహిరంగ ప్రదేశాల్లో పరిశుభ్రంగా ఉంచడం అత్యంత ప్రధానం. అదేవిధంగా ఆన్‌లైన్‌లో, స్వచ్ఛత యాప్‌లో పారిశుద్ధ్యంపై ఫిర్యాదులు చేయాల్సి ఉంటుంది.

## స్వచ్ఛత యాప్‌లో 20వ ర్యాంకు

నగరవాసులు స్వచ్ఛత యాప్, సిటీజన్ బడ్డీ ఉపయోగించుకుంటే దానికి 100 మార్కులు నిర్ణయించారు. గతేడాది ఏప్రిల్ 1 నుంచి డిసెంబర్ 31వ వరకు డౌన్‌లోడ్ చేసుకున్న ఆధారంగానే ర్యాంకు నిర్ణయిస్తారు. 1-20వ ర్యాంకు వస్తే 100 మార్కులు రానుండగా అందులో కరీంనగర్ నగరపాలికకు 20వ ర్యాంకు రాగా 100 మార్కులు సాధించింది. ఇందులో మొత్తం 924 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా అందులో వచ్చిన ఫిర్యాదులను 65.1 శాతం పరిష్కరించారు. దీని గడువు జనవరి 31 వరకు పెంచగా.. స్వచ్ఛతలో మార్కులు సాధించాల్సిన అవసరం ఉంది.

## సర్వేక్షణ పోటీలో పరిశీలించేవి..

- ప్రజల్లోకి పారిశుద్ధ్యంపై పౌరసేవల అమలుకు స్వచ్ఛత యాప్
- సామాజిక మాధ్యమంలో నగరపాలక వివరాలు ప్రదర్శన
- కార్మికులకు బయోమెట్రిక్ హాజరు నమోదు
- తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరణ
- పారిశుద్ధ్యంలో యూజర్ ఛార్జీలు, లిట్టర్ ఫ్రీ రోడ్డుపై జరిమానాల విధింపు
- బహిరంగ మలమూత్ర విసర్జన రహిత నగరంగా గుర్తింపు
- శౌచాలయాలు పరిశుభ్రంగా ఉంచడం
- అందుబాటులో మరుగుదొడ్ల ఏర్పాటు
- డంపింగ్‌యార్డులో చెత్త పేరుకుపోకుండా చెత్తను తిరిగి ఉపయోగించుకునేందుకు కంపోస్టు యార్డు, ప్రాసెసింగ్ అమలు
- ప్రతిరోజు పారిశుద్ధ్య కార్మికుల సంఖ్య ప్రదర్శన
- 100శాతం ప్రతిరోజు ఇళ్ల నుంచి చెత్త సేకరణ
- లిట్టర్ ఫ్రీ రోడ్లపై 100 మీటర్లకు ఒక చెత్త డబ్బా ఏర్పాటు
- ఏ మేర చెత్త తీసుకెళ్తున్నారో లెక్కించాలి.
- వీధుల్లో ఉండే చెత్త సేకరణ పాయింట్స్, సామూహిక మరుగుదొడ్ల ప్రదేశాలు మ్యాపుల ద్వారా గుర్తింపు
- స్వచ్ఛభారత్‌పై హోర్డింగ్స్ ఏర్పాటు

## స్వచ్ఛత కోసం ప్రజలు సహకరించాలి



**- కె.శశాంక, కమిషనర్, నగరపాలిక**

ఇళ్లలో ఉన్న తడిపొడి చెత్త డబ్బాలు వాడాలి.. రోడ్లపై ఎక్కడా చెత్త చెదారం వేయకూడదు. స్వచ్ఛత యాప్ డౌన్‌లోడ్ చేసుకొని నగరవాసులు అభిప్రాయాలు తెలుపాలి. పరిశుభ్ర నగరంగా ఉంచేందుకు బోర్డులు ఏర్పాటు చేశాం. స్వచ్ఛతకు సహకరించాలి.

# ప్రజలను మభ్య పెడుతున్న ప్రభుత్వం

**సుభాష్‌నగర్(కరీంనగర్):** ఆచరణ సాధ్యం కాని హామీలిస్తూ ప్రజలను ప్రభుత్వం మభ్య పెడుతోందని తెపీసీసీ అధికార ప్రతినిధి ప్యాట రమేశ్ ధ్వజమెత్తారు. బుధవారం కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీలో ఒక రకంగా, బయట మరో రకంగా సీఎం మాట్లాడుతున్నారని చెప్పారు. రైతు ఆత్మహత్యలు జరుగుతున్నా పట్టించుకోకుండా కాంగ్రెస్‌పై ఎదురుదాడికి దిగుతున్నారన్నారు. పేదలను మరింత పేదలుగా ఉంచేందుకే ప్రభుత్వం వ్యవహరిస్తోందని, బోధన రుసుం చెల్లించడం లేదని, విద్యాసంస్థల్లో కనీస సౌకర్యాలు లేవన్నారు. రాష్ట్రంలో ఇసుక మాఫియాతో భూగర్భ జలాలు అడుగంటాయన్నారు. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన విద్యుత్తు ప్రాజెక్టులతో ఇప్పుడు నిరంతర కరెంటు ఇస్తున్నారన్నారు. రోడ్లు దారుణంగా మారినా మంత్రి తుమ్మలకు కన్పించడం లేదన్నారు. భూసేకరణపై 3020 దరఖాస్తులు వచ్చాయని, రైతులకు కనీసం నష్టపరిహారం ఇవ్వడం లేదన్నారు. సమావేశంలో నాయకులు దిండిగాల మధు, బాసెట్టి కిషన్, మునీందర్, వీరారెడ్డి, సతీష్‌కుమార్, అంజయ్యగౌడ్, క్రిష్ణ, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## ఐలా అధ్యక్షుడిగా సునీల్



**మెట్‌పల్లి, న్యూస్‌టుడే:** ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ మెట్‌పల్లి శాఖ అధ్యక్షుడిగా వేముల సునీల్, ప్రధాన కార్యదర్శిగా కోరుట్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా బైరి వెంకటేశ్, కీరి దినేశ్, కార్యదర్శులుగా ద్యావరశెట్టి సంతోష్, ఎలాల గణేశ్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా పడిగెల శ్రీనివాస్, ఎం. వెంకటనర్సయ్య, కోశాధికారిగా విజయ్‌కుమార్, అధికార ప్రతినిధులుగా రాజాగౌడ్, ప్రతాప్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షుడు పసునూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి.

# ఈ పంటకే పెట్టుబడి రాయితీ ఇవ్వాలి: జీవన్

**గొల్లపల్లి, న్యూస్‌టుడే:** ఎకరానికి రూ.4 వేల చొప్పున ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పెట్టుబడి రాయితీని ఈ రబీ నుంచే అమలు చేయాలని సీఎల్పీ ఉప నేత టి.జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన గొల్లపల్లి మండలం రాఘవపట్నంలో విలేకరులతో మాట్లాడుతూ ఖరీఫ్‌లో అకాల వర్షాలు, వరికి దోమపోటు, పత్తికి గులాబీ రంగు పురుగు వల్ల పంట దిగుబడి సగానికి పడిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ప్రభుత్వానికి రైతు సంక్షేమంపై చిత్తశుద్ధి ఉంటే వారిలో ఆత్మస్థైర్యం నింపేలా ఈ పంట నుంచే పెట్టుబడి రాయితీ అమలు చేయాలన్నారు. రైతుబంధు పథకంలో పంటను గోదాముల్లో నిలువ చేసుకుని వడ్డీ రాయితీ రుణాలు అందించి ఉంటే ఇప్పుడు రైతుకు క్వింటాలు ధాన్యానికి సుమారు 500 లాభం చేకూరేదన్నారు. ఇప్పటివరకు ధరల స్థిరీకరణ కోసం ఒక్క రూపాయి కూడా వెచ్చించలేదన్నారు. అకాల వర్షాలు, చీడ పీడలతో పంటలు తీవ్రంగా నష్టపోతే రాష్ట్ర ప్రభుత్వం భేషజాలకుపోయి కేంద్రానికి పంట నష్టం నివేదిక పంపించకపోవడంతో కేంద్ర ప్రభుత్వం అందించే సాయాన్ని పొందలేకపోయామన్నారు. ఇది కేవలం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమేనన్నారు. ప్రభుత్వంపై రైతుల్లో వస్తున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికే 24 గంటల విద్యుత్తు అందిస్తున్నామని ప్రకటిస్తున్నారని, ఇది ప్రచార ఆర్భాటమే తప్ప రైతులకు మేలు జరిగే పరిస్థితులు లేవన్నారు. రోజంతా కరెంటుతో భూగర్భ జలాలు అడుగంటుతాయన్నారు. 14 టీఎంసీల ఎస్సారెస్పీ నీటిని మధ్యమానేరుకు తరలించడంతో ఆ పర్యవసనాన్ని ఆయకట్టు రైతులు అనుభవిస్తున్నారన్నారు. ఆయకట్టులో చెరువులు, కుంటల్లో ఇప్పటివరకు చుక్క నీరు చేరలేదని జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. సమావేశంలో జడ్పీ మాజీ ఛైర్మన్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తాండ్ర సురేందర్, ముస్కు నిశాంత్‌రెడ్డి, జలేంధర్‌రెడ్డి, మధుసూదన్, కిరణ్, నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీఎల్పీ ఉప నేత జీవన్‌రెడ్డి

# రైతులకు పెద్దపీట వేసిన ఘనత కాంగ్రెస్‌దే

**సుభాష్‌నగర్(కరీంనగర్), న్యూస్‌టుడే :** ఉమ్మడి రాష్ట్రంలో రైతుల సంక్షేమానికి పెద్దపీట వేసిన ఘనత కాంగ్రెస్‌దేనని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గందె మాధవి అన్నారు. బుధవారం కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. తెరాస అధికారంలోకి వచ్చిన మూడేళ్ల వ్యవధిలో రైతులకు చేసిందేమి లేదని, ఒక్క రుణమాఫీ సైతం ఏకకాలంలో చెల్లించలేదన్నారు. ఒక్క విద్యుత్తు ప్రాజెక్టులు తీసుకు రాలేదని, కాంగ్రెస్‌లో ప్రారంభించిన ప్రాజెక్టులతో ఇప్పుడు నిరంతర విద్యుత్తు అందిస్తున్నామని పేర్కొంటుందని విమర్శించారు. వైఎస్ హయాంలో రైతులకు ఉచిత విద్యుత్తు ఇచ్చారని, రూ.1300 కోట్ల మొండి బకాయిలు మాఫీ చేశారన్నారు. ఏకకాలంలో రైతులకు రూ. లక్ష రుణాలు మాఫీ చేశారన్నారు. అభద్రత భావంతో స్థాయి లేని తెరాస నేతలు సీఎల్పీ నేత జీవన్‌రెడ్డిని విమర్శించడం మానుకొని ఈ మూడేళ్ల కాలంలో రైతులకు ఏం చేశారో తెలుసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు చెర్ల పద్మ, నాయకులు నిఖిల్ చక్రవర్తి, బాసెట్టి కిషన్, వీరారెడ్డి, మునీందర్, సురేందర్, మహేశ్, బ్రహ్మం తదితరులు ఉన్నారు.




కిట్స్- నిగమ జట్ల మధ్య హోరాహోరీ పోరు...




శ్రీచైతన్య- శ్రీఅరుణోదయ జట్ల మధ్య ఆసక్తిగా సాగిన పోటీ

# విజేత ఎవరో..?

## 'ఈనాడు స్ప్రైట్ ఈసీసీ కప్-2017'.. తుది సమరం నేడు



కరీంనగర్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే : 'ఈనాడు స్ప్రైట్ ఈసీసీ కప్-2017' జూనియర్స్, సీనియర్స్ విభాగంలో కరీంనగర్ జిల్లా ఛాంపియన్ ఎవరనేది మరి కొన్ని గంటల్లో తేలనుంది. 11 రోజులు.. 1000కి మందికి పైగా క్రీడాకారులు పోటీ పడుతూ ఛాంపియన్ ట్రోఫీ సాధించాలనే తపనతో శ్రమించారు. నేడు జూనియర్, సీనియర్స్ విభాగాల్లో తుది సమరం జరగనుంది. నారాయణ విద్యాసంస్థల సహకారంతో 'ఈనాడు' స్ప్రైట్ ఈసీసీ కప్-2017 పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. ఈ టోర్నీ జిల్లా స్పాన్సర్‌గా ట్రినిటి విద్యా సంస్థలు వ్యవహరిస్తోంది. బుధవారం గౌరిశెట్టి వెంకయ్య మెమోరియల్(ఎస్సారార్) క్రీడా మైదానంలో పోటీల్లో తలపడుతూ క్రీడా స్ఫూర్తిని చాటుకున్నారు.

**ఢీ అంటే.. ఢీ**

ఎస్సారార్ కళాశాల క్రీడామైదానంలో బుధవారం జరిగిన పోటీల్లో ఇరు జట్ల క్రీడాకారులు ఢీ అంటే ఢీగా తలపడుతూ ఫైనల్ పోటీల్లో పాల్గొనేందుకు గట్టి పోటీ ఇచ్చారు. ఉదయం జరిగిన మొదటి సెమీఫైనల్ పోటీల్లో కమలా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ సింగాపూర్, నిగమ ఇంజినీరింగ్ కళాశాల పెద్దపల్లి జట్లు తలపడ్డాయి. తొలుత నిగమ జట్టు బ్యాటింగ్ చేపట్టి 13.5 ఓవర్లకే 51 పరుగులు చేసి ఆల్ అవుట్ అయింది. తరువాత బ్యాటింగ్ చేసిన కమలా జట్టు 9.5 ఓవర్లలోనే 6 వికెట్ల నష్టానికి 55 పరుగులు చేసి నాలుగు వికెట్లు తేడాతో విజేతగా నిలిచింది. కమలా జట్టుకు చెందిన బౌలర్ రోహిత్ 2.4 ఓవర్లలో 3 పరుగులు మాత్రమే ఇచ్చి 5 వికెట్లు తీసుకొని జట్టు గెలుపునకు కృషి చేశాడు. రెండో సెమీఫైనల్‌లో శ్రీఅరుణదయ డిగ్రీ కళాశాల కోరుట్ల, శ్రీచైతన్య డిగ్రీ, పీజీ కళాశాల గోదావరిఖని జట్లలో తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీచైతన్య జట్టు 15 ఓవర్లలో 98 పరుగులు చేసి ఆల్ అవుట్ అయింది. ఇందులో తేజ 30 పరుగులు చేశాడు. తరువాత బ్యాటింగ్ చేపట్టిన శ్రీఅరుణోదయ జట్టు 12 ఓవర్లలో ఒక్క వికెట్ నష్టపోయి 99 పరుగులు చేసింది.. అరుణోదయ జట్టుకు చెందిన సోహెల్ 41, అస్లాం 39 పరుగులు చేసి జట్టును గెలిపించారు.



5 వికెట్లు తీసుకున్న రోహిత్

**ఫైనల్స్ ఇలా..**

- **జూనియర్స్ విభాగం :** ఉదయం 8.30 గంటలకు ట్రినిటి జూనియర్ కళాశాల సాలెహెనగర్- ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇల్లంతకుంట.
- **సీనియర్స్ విభాగం :** మధ్యాహ్నం 12.30 గంటలకు కమలా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ సింగాపూర్- శ్రీఅరుణోదయ డిగ్రీ కళాశాల కోరుట్ల.

## ఏడు అడుగుల కొండచిలువ పట్టివేత

జ్యోతినగర్, న్యూస్‌టుడే: జ్యోతినగర్ సమీపంలోని మేడిపల్లిలో ఓ ఇంట్లో చొరబడిన కొండచిలువను రామగుండానికి చెందిన జిలానీపాషా బుధవారం సాయంత్రం పట్టుకున్నారు. స్థానిక హన్మాన్ ఆలయం సమీపంలో ఓ ఇంట్లోకి వచ్చిన కొండచిలువను స్థానికులు గమనించి జిలానీపాషాకు సమాచారం ఇచ్చారు. 7 అడుగుల పొడవున్న ఆ కొండచిలువను అతడు చాకచక్యంగా పట్టుకున్నారు. అనంతరం దాన్ని బసంత్ నగర్ సమీపంలోని అటవీ ప్రాంతంలో విడిచిపెట్టినట్లు చెప్పారు.



కొండచిలువను చూపిస్తున్న జిలానీపాషా

# ఏంజెల్స్ స్పోర్ట్స్‌వేర్‌పై టాస్క్‌ఫోర్స్ దాడి

కరీంనగర్ నేరవార్తలు, న్యూస్‌టుడే : ఎలాంటి అనుమతులు లేకుండా, ట్యాక్స్ చెల్లించకుండా వివిధ రాష్ట్రాల నుంచి తీసుకొచ్చిన స్పోర్ట్స్ బూట్లు, దుస్తువులు అమ్మకాలు చేస్తున్న కరీంనగర్‌లోని క్రిస్టియన్ కాలనీలోని ఏంజెల్ స్పోర్ట్స్ వేర్‌లో టాస్క్‌ఫోర్స్, కమర్షియల్ ట్యాక్స్, తూనికలు కొలతలు అధికారులు సంయుక్తంగా దాడులు చేశారు. భారీ మొత్తంలో వివిధ బ్రాండ్స్ గల క్రీడా వస్తువులు ఉండగా జిల్లా లీగల్ మెట్రోలజీ అధికారికి అప్పగించి కేసు నమోదు చేసి రూ.25వేల జరిమానా విధించారు. అలాగే టాక్స్ చెల్లించకుండా తీసుకొచ్చిన విషయంలో కమర్షియల్ టాక్స్ అధికారులకు అప్పగించగా వారు మొత్తం స్టాక్‌ను లెక్కించి విచారణ జరుపుతున్నట్లు, పూర్తి విచారణ అనంతరం తగు విధంగా జరిమానా విధించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**హోటల్‌లో టాస్క్‌ఫోర్స్ తనిఖీలు :** కరీంనగర్‌లోని ఒకటో రాణా ముందు పెట్రోలు బంకు పక్కనున్న హోటల్‌లో బిర్యాని, అల్పాహారం, పచ్చడి, ఇతర ఆహార పదార్థాలు సరిగా లేక, అందులో తొళ్లు, కీటకాలు, పురుగులు వస్తున్నాయన్న ఫిర్యాదుతో టాస్క్‌ఫోర్స్, ఆహార తనిఖీ అధికారి సంయుక్తంగా తనిఖీలు చేశారు. ఆహార పదార్థాల తయారీలో సరైన పద్ధతులు పాటించాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని.. లేదంటే.. చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హోటల్ యజమానులను హెచ్చరించారు. దాడుల్లో టాస్క్‌ఫోర్స్ సీఐలు శ్రీనివాస్‌రావు, కిరణ్, ఎస్సై నాగరాజు, ఆహార తనిఖీ అధికారి రాజేంద్రనాథ్, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.



స్పోర్ట్స్‌వేర్‌లో తనిఖీ చేస్తున్న అధికారులు

## వసతి గృహ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

హుజూరాబాద్ పట్టణం : వసతి గృహ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ డీడీ పెరిక యాదయ్య పేర్కొన్నారు. బుధవారం ఆకస్మికంగా ఎస్సీ బాలికల వసతి గృహాన్ని సందర్శించారు. విద్యార్థుల నుంచి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను ఆరా తీశారు. విద్యాసామర్థ్యాలను పర్యవేక్షించారు. వసతులను పరిశీలించారు. తగిన విధంగా రికార్డులను నమోదు చేస్తున్నారా అనే విషయాలను రాబట్టారు. వసతి గృహాన్ని పరిశీలించారు. అనంతరం టెట్రా హైస్కూల్ పాఠశాలలోని బెస్ట్ అవలెబుల్ విద్యార్థుల నుంచి పలువ వివరాలను అడిగి తెలుసుకున్నారు. వసతిగృహ సంక్షేమాధికారిణి రాజమణి, టెట్రా పాఠశాల యాజమాన్యం కె.సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న డీడీ యాదయ్య

# సావిత్రీబాయి పూలేకు ఘన నివాళి

తెలంగాణచౌక్, న్యూస్‌టుడే : దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు, మహిళలకు చదువు ఆవశ్యకతను తెలియజేసిన సావిత్రీబాయి పూలే జయంతిని బుధవారం కరీంనగర్‌లో వివిధ సంఘాలు, సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించారు. మహిళాభ్యున్నతికి ఆమె చేసిన కృషిని కొనియాడారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ ఛైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పూలే దంపతులు అభ్యుదయ విలువల కోసం, సమాజంలో మార్పు కోసం నిరంతరం శ్రమించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది సరిత, భూషణం, తెరాసవి నాయకులు భూక్యా తిరుపతి నాయక్, యం.డి.



సావిత్రీబాయి పూలేకు నివాళులు అర్పిస్తున్న గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రవీందర్‌రెడ్డి

ఫహద్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సింహాచలం కోదండరాం ఆధ్వర్యంలో తెలంగాణచౌక్‌లో సావిత్రీబాయి జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సంఘం జాతీయ కార్యదర్శి ఉప్పు రవీందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేశిపెద్ది శ్రీధర్ రాజు, యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ టి.రాజ్‌కుమార్, ఎ.భద్రయ్య, రేణుక, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. బీసీ సంక్షేమ సంఘం కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు కాయితోజు బ్రహ్మచారి ఆధ్వర్యంలో మంచిర్యాలచౌరస్తాలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు

## ఎన్టీపీసీలో అప్రెంటీస్‌షిప్‌కు దరఖాస్తుల ఆహ్వానం

జ్యోతినగర్, న్యూస్‌టుడే: డిప్లొమా పూర్తి చేసిన అభ్యర్థుల నుంచి రామగుండం ఎన్టీపీసీ విద్యుత్తు పరిశ్రమలో అప్రెంటీస్‌షిప్‌కు యాజమాన్యం దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఈ నెల 10 లోగా డిప్లొమా అభ్యర్థులు దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుంది. ఈఈఈ, మెకానికల్, సివిల్, కంప్యూటర్ ఇంజినీరింగ్, ఈసీఈ డిప్లొమా పూర్తి చేసిన వారు అర్హులు. బయోడేటా, ఎస్సెస్సీ మెమో, డిప్లొమా మెమో, ఆధార్‌కార్డు, కులధ్రువీకరణ, నాట్స్ ఎన్‌రోల్‌మెంట్ ప్రతులతో టీటీఎస్‌లోని ఉద్యోగ వికాస కేంద్రంలో దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుందని ఎన్టీపీసీ అధికారులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.

JUNIOR INTER Chemistry

One can expect 3 to 5 VSAQs from these 4 lessons in inter exams and 5 questions in competitive exams. Inorder to cover all the basics, one must go through all Chapter and VSAQs along with solved problems. List out all important formulas at one place and be perfect with logarithms & square root based calculations for excellent score.

ప్రతిభ

# What is critical temperature?

## States of Matter, Stoichiometry, Thermodynamics, Chemical Equilibrium and Acids - Bases

### 2 Marks Questions

**Q:** Calculate Kinetic energy (in SI units) of 4 g of methane at –73°C.

**A:** $K.E = \frac{3}{2}\,nTR$

$= \frac{3}{2} \times \frac{4}{16} \times (-73 + 273) \times 8.314$

$= 1.5 \times 0.25 \times 200 \times 8.314$

$= 623.6$ J

**Q:** Calculate Kinetic energy of 5 moles of $N_2$ at 27°C.

**A:** $K.E. = \frac{3}{2}\,nTR = \frac{3}{2} \times 5 \times (27 + 273) \times 8.314$

$= 1.5 \times 5 \times 300 \times 8.314 = 18706.5$ J

**Q:** Which of the gases diffuses faster among $N_2$, $O_2$ and $CH_4$? Why?

**A:** At constant P & T, the rate of diffusion of a gas is inversely proportional to its molecular mass. $CH_4$ diffuses faster as it has least molecular mass (16 g/ mole).

**Q:** Calculate RMS speed, most probable speed of $CO_2$ gas at 27°C.

**A:** $U_{rms} = \sqrt{\frac{3RT}{M}}$

$= \sqrt{\frac{3 \times 8.314 \times (27 + 273)}{\frac{44}{1000}}}$

$= 4.42 \times 10^2$ m/sec

$U_{mp} = 0.8166 \times U_{rms} = 0.8166 \times 4.42 \times 10^2 = 3.36 \times 10^2$ m/sec

**Q:** State Dalton's law of partial pressures.

**A:** At constant temperature and volume, the total Pressure exerted by the mixture of non reactive gases is equal to sum of partial pressures of component gases ($P_1$, $P_2$)

$P_{total} = P_1 + P_2$

**Q:** What are standard ambient temperature and pressure (S.A.T.P) conditions?

**A:** 298.15 K temperature & 1 bar Pressure.

**Q:** Give the ratio of most probable (M.P), Average (AV) and R.M.S speeds of gas molecules.

**A:** $U_{M.P} : U_{AV} : U_{R.M.S}$

$= \sqrt{\frac{2RT}{M}} : \sqrt{\frac{8RT}{\pi M}} : \sqrt{\frac{3RT}{M}}$

$= 1.000 : 1.128 : 1.224$

**Q:** What is critical temperature? Give its value for $CO_2$.

**A:** The temperature above which any gas can not be liquified by applying any pressure.

$T_C$ of $CO_2$ = 30.98°C

**Q:** What is Surface tension? Give its units in SI System.

**A:** The downward force acting per unit length perpendicular to the line drawn on the surface of liquid. Units : $Nm^{-1}$

**Q:** What is coefficient of viscosity? Give its units in SI system.

**A:** The Force, when velocity gradient $\left(\frac{du}{dz}\right)$ is unity and the area of contact is unit area (A). Units: NS $m^{-2}$

$F = \eta.A.\frac{du}{dz}$

**Q:** What is "Compressibility factor"?

**A:** The ratio of actual molar volume of gas to molar volume of an ideal gas. For ideal gas

$Z = 1.$ $\qquad Z = \frac{PV}{nTR}$

**Q:** What is "Boyle's temperature"?

**A:** The temperature at which a real gas obeys ideal gas equation over appreciable range of pressure.

**Q:** Give Vander Waals equation of state.

**A:** $\left(P + a\frac{n^2}{v^2}\right)(V - nb) = nTR$

a, b = Vander Waals constants

n = no. of moles, P = pressure, V = Volume,

T = absolute temp., R = Universal gas constant

**Q:** What is "disproportionation reaction"? Give 1 example.

**A:** The redox reaction in which an element undergoes oxidation as well as reduction.

$2\,H_2O_2 \rightarrow 2\,H_2O + O_2$

**Q:** State the "Law of multiple proportions".

**A:** When 2 elements combine to form 2 or more compounds, then the mass of one element that combines with a fixed mass of other element in the ratio of whole number.

eg. CO & $CO_2$

**Q:** Give 2 redox reactions related to environment.

**A:** ★ Use of liquid $H_2$ as fuel

★ Development of OZONE hole by CFCs.

**Q:** What do you mean by "Significant figures"?

**A:** Meaningful digits which are known with certainty. Eg: 4.007 has 4 significant figures.

**Q:** Calculate the no. of moles present in

a) 540 g. of glucose b) 200 g. of $CaCO_3$

**A:** (a) $n_{glucose} = \frac{mass}{g.m.mass} = \frac{540}{180} = 3$ moles

(b) $n_{CaCO_3} = \frac{mass}{g.m.mass} = \frac{200}{100} = 2$ moles

**Q:** The empirical formula (E.F.) of a compound is $CH_2O$. Its molecular weight is 90. Calculate the molecular formula of the compound.

**A:** E.F. = $CH_2O$

E.F.Wt. = 12 + 2(1) + 16 = 30

$n = \frac{M.F.Wt.}{E.F.Wt.} = \frac{90}{30} = 3$

M.F. = $(E.F.)_n = (CH_2O)_3 = C_3H_6O_3$

**Q:** Assign oxidation number of underlined elements

a) $\underline{Cr}_2O_7^{-2}$ b) $Ca\underline{O}_2$ C) $\underline{O}F_2$ d) $K_2\underline{Mn}O_4$

**A:** a) $\underline{Cr}_2O_7^{-2}$

2x + 7 (–2) = –2

∴ x = 6

b) $Ca\underline{O}_2$

+ 2 + 2x = 0

∴ x = –1

(c) $\underline{O}F_2$

x + 2 (–1) = 0

x = +2

d) $K_2\underline{Mn}O_4$

2 (+1) + x

+ 4 (–2 ) = 0

∴ x = +6

**Q:** Calculate normality of $H_2SO_4$ solution if 50 ml of it completely neutralises 250 ml of 0.1 N $Ba(OH)_2$ solutions.

**A:** $V_1N_1 = V_2\,N_2$

$N_1 = \frac{V_2\,N_2}{V_1} = \frac{250 \times 0.1}{50}$

= 0.5 N





**Q:** Calculate the volume of 0.1 M $KMnO_4$ required to react with 100 ml of $H_2C_2O_4.2H_2O$ solution in presence of $H_2SO_4$?

**A:** 2 Moles of $KMnO_4$

= 5 Moles of $H_2C_2O_4.2H_2O$

$\frac{V_1M_1}{n_1} = \frac{V_2M_2}{n_2}$

$V_1 = \frac{V_2M_2n_1}{n_2M_1} = \frac{100 \times 0.1 \times 2}{5 \times 0.1} = 40$ ml

**Q:** What is the sign conversion of a) work done on the system and b) work done by the system?

**A:** a) work done on the system = +Ve

b) work done by the system = –Ve

**Q:** What are "intensive" and "extensive" properties?

**A:** **Intensive property:** The property of a system which depends upon the total amount of the material. eg: Mass, Volume

**Extensive property:** The property of a system which doesn't depend upon the total amount of material. eg: Density, Viscosity

**Q:** The equilibrium constant for a reaction is 10. (T = 300 K). What will be the value of $\Delta$ G°?

**A:** $\Delta G° = -2.303\,RT\log K_c$

$= -2.303 \times 8.314 \times 300 \times \log 10$

$= -2.303 \times 8.314 \times 300 \times 1 = -5.744$ K.J

**Q:** State 3rd law of thermodynamics.

**A:** The entropy of a pure and perfect crystal is zero at absolute zero temperature.

$\lim_{T\to 0} S = 0$

**Q:** Define "Enthalpy".

**A:** The total heat content of a system at constant pressure & temperature.

**Q:** Define "Entropy", "Standard molar entropy".

**A:** **Entropy:** The degree of disorderness of molecules of the system.

**Standard molar entropy:** The entropy of 1 mole of a substance at 1 atom pressure & 25°C.

**Q:** What is "Gibbs energy"?

**A:** The amount of energy available from a system which can be converted to useful work at constant Pressure & Temperature.

**Q:** Enthalpies of formation of CO, $CO_2$, $N_2O$ and $N_2O_4$ are –110, –393, 81 and 9.7 K.J $mol^{-1}$ respectively. Find the value of $\Delta_rH$ for the reaction $N_2O_4 + 3CO \rightarrow N_2O + 3\,CO_2$.

**A:** $\Delta_rH = H_{products} - H_{reactants}$

$= [3\,H_{CO_2} + H_{N_2O}] - [H_{N_2O_4} + 3H_{CO}]$

$= [3 \times (-393) + 81] - [9.7 + 3(-110)]$

$= -778$ K.J

**Q:** What is "homogeneous equilibrium"?

**A:** The equilibrium in which all the reactants and the products are present in same phase

$N_2\,(g) + 3\,H_2\,(g) \rightleftharpoons 2\,NH_3\,(g)$



Writer:
ANS Sankara Rao
Subject Expert

**Q:** What is "heterogeneous equilibrium"?

**A:** The equilibrium in which reactants & products are present in different phase.

$CaCO_3\,(s) \rightleftharpoons CaO\,(s) + CO_2\,(g)$

**Q:** What is meant by "dynamic equilibrium"?

**A:** The reversible reaction in which the rate of forward reaction is equal to the rate of backward reaction and both are taking place even at equilibrium state.

**Q:** Calculate pH of 0.1825% HCl aqueous solution.

**A:** $[H^+] = N = \frac{0.1825}{37.5} \times \frac{1000}{100} = 5 \times 10^{-2}$

pH = –log [$H^+$]

pH = –log [$5 \times 10^{-2}$] = –[log 5 + log $10^{-2}$]

= –[0.6990 – 2] = 1.3010

**Q:** Calculate pH of $10^{-8}$ M NaOH.

**A:** $[OH^-] = [OH^-]_{NaOH} + [OH^-]_{H_2O}$

$= 10^{-8} + 10^{-7} = 10^{-7}\,(10^{-1} + 1)$

$= 1.1 \times 10^{-7}$

pOH = –log[$OH^-$]= –log[$1.1 \times 10^{-7}$] = 6.96

∴ pH = 14 – pOH= 14 – 6.96 = 7.04

**Q:** Calculate pH of 0.05 M $Ba(OH)_2$ solution.

**A:** $[OH^-] = N = 2 \times 0.05 = 0.1 = 10^{-1}$

pOH = –log[$OH^-$] = –log[$10^{-1}$] = –(–1) = 1

pH = 14 – pOH = 14 – 1 = 13

**Q:** Define pH.

**A:** Negative logarithm of $H^+$ ion concentration

pH = –log [$H^+$]

**Q:** What is "Solubility Product"?

**A:** The product of concentration of Cations & Anions present in saturated salt solution.

**Units:** $(moles/lit)^n$

**Q:** 50 ml of $NH_4OH$ & 25 ml of 2M $NH_4Cl$ were mixed to make a buffer. What is its pH if its $Pk_b$ is 4.8

**A:** $pOH = pk_b + \log\frac{M_sV_s}{M_bV_b}$

$= 4.8 + \log\frac{2 \times 25}{0.1 \times 50} = 4.8 + 1 = 5.8$

∴ pH = 14 – pOH

= 14 – 5.8 = 8.2

**Q:** All the bronsted bases are Lewis bases. Explain.

**A:** Bronsted base is proton acceptor.

$NH_3 + H^+ \rightarrow NH_4^+$. Lewis base is electron pair donor. Where $NH_3$ can accept a proton ($H^+$) and donates lone pair of electrons to $H^+$ ion. So $NH_3$ is Bronsted base as well as Lewis base.

**Q:** Classify the following solutions of salts into acidic and basic $AlCl_3$, $Na_2CO_3$, $CuSO_4$, $CH_3COONa$.

**A:** **Acidic:** $CuSO_4$ & $AlCl_3$

**Basic:** $CH_3COONa$ & $Na_2CO_3$

**Q:** What are 'London Forces'?

**A:** Forces of attraction between 2 temporary dipoles. Eg: n-pentane.

Send your feedback to...
pratibhadesk@eenadu.net




**ప్రపంచ వాణిజ్య సంస్థ అంతర్జాతీయ వాణిజ్యాన్ని నియంత్రించడానికి ఏర్పాటైంది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద అంతర్జాతీయ ఆర్థిక సంస్థ. భాగస్వామ్య దేశాల మధ్య జరిగే వస్తువులు, సేవలు, మేధోసంపత్తి హక్కుల వాణిజ్యాన్ని నియంత్రించడం, వాణిజ్య సంబంధాలను సమర్థంగా నిర్వహించేందుకు అనువైన కార్యాచరణను రూపొందించడం, వివాదాలను పరిష్కరించడం దీని ప్రధాన బాధ్యతలు. తాజాగా జరిగిన ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) 11వ మంత్రుల స్థాయి సదస్సు ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు ఏ పరిష్కారం చూపకుండానే ముగిసింది.**

ప్రతిభ

# ఆహారానికి ఏదీ భద్రత...?

## జనరల్ స్టడీస్

### డబ్ల్యూటీవో మంత్రుల స్థాయి సదస్సు - 2017

ప్రపంచ వాణిజ్య సంస్థ 11 వ మంత్రులు స్థాయి సదస్సు అర్జెంటీనా రాజధాని బ్యూనస్ ఎయిర్స్‌లో డిసెంబరు 10 నుంచి 13 వరకు నాలుగురోజుల పాటు జరిగింది. ఈ సదస్సులో 164 సభ్య దేశాలు పాల్గొన్నాయి. సేవా వాణిజ్యాన్ని సులభతరం చేయడం, ఈ-కామర్స్ సేవలు, మార్కెట్ సౌలభ్యం, దేశీయ నియంత్రణలు, ఆహారభద్రత, వాణిజ్యం - మహిళా సాధికారిత తదితర అంశాలపై చర్చ జరిగింది. ఈ సమావేశాల్లో ఆహారధాన్యాల నిల్వ, రాయితీల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశించినా ఎలాంటి పరిష్కారం చూపకుండానే చర్చలు ముగిశాయి. బహుళైచ్ఛిక వాణిజ్య విధానాల విషయంలోనూ ఎలాంటి పురోగతి లేదు. అయితే మత్స్య సంపదపై రాయితీల నిషేధం విషయంలో సభ్యదేశాలకు ఉన్న నిబద్ధతపై 2019 కల్లా పరిష్కారాన్ని చూపుతామనే భరోసా ఇచ్చేందుకు మంత్రుల స్థాయి సమావేశం ప్రయత్నించింది.

- ✦ భారత్, చైనా సహా పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు ఎలాంటి కఠినతర నిబంధనలు లేకుండా తమ తమ దేశాల్లో ఆహారభద్రతా కార్యక్రమాలను అమలు చేసేందుకు అమెరికా మోకాలడ్డింది. దీంతో చర్చలు విఫలమయ్యాయి. ప్రధాన విషయాలకు సంబంధించి నిర్ణయాలు తీసుకోవడంలో ప్రపంచ వాణిజ్య సంస్థలోని భాగస్వామ్య దేశాలన్నీ మూకుమ్మడిగా ఏకాభిప్రాయానికి రావాల్సి ఉంటుంది. కాబట్టి ఏ ఒక్క దేశమైనా కావాలనుకుంటే ప్రక్రియను ముందుకు సాగనీయకుండా చేయొచ్చు.
- ✦ 2001 లో ప్రపంచ వాణిజ్య సంస్థ ఆవిర్భావం నుంచి నేటి వరకు ఎన్నో అపరిష్కృత సమస్యలకు పరిష్కారాలను ప్రతిపాదించకుండానే 'కొత్త అజెండా'ను తెరమీదకు తెచ్చేందుకు యూరోపియన్ సమాఖ్య (ఈయూ) దేశాలు పావులు కదుపుతున్నాయి. ఆహారభద్రత సాధనలో అభివృద్ధి చెందుతున్న దేశాల హక్కులపై 2001 లో దోహాలో జరిగిన చర్చలు ఎటూ తేలకుండా ముగిశాయి. నాటి నుంచి నేటి వరకు ఆహారభద్రత హక్కుల విషయమై ఇతమిద్ధంగా తేలిందేమీ లేదు. సమావేశం అనంతరం వెలువరించాల్సిన మంత్రుల ప్రకటన కూడా రద్దయ్యింది. దీంతో భారత్ సహా పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు తీవ్ర నిరాశకు గురయ్యాయి.
- ✦ సభ్య దేశాలు నిరాశకు గురవడం కొంత కటువైందైనప్పటికీ అవి ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని డబ్ల్యూటీఓ డైరెక్టర్ జనరల్ రాబెర్టో అజ్వేడో వ్యాఖ్యానించడం గమనార్హం. ఈ సమావేశాలకు భారత్ తరఫున కేంద్రమంత్రి సురేశ్ ప్రభు హాజరయ్యారు. ఒక సభ్య దేశం వైఖరి కారణంగా ఎలాంటి నిర్ణయాలు లేకుండానే సమావేశాలు ముగిశాయని భారత్ ప్రకటించింది.

### భద్రతలేని ఆహార హక్కు

ప్రపంచ వాణిజ్య సంస్థ మంత్రులు స్థాయి సమావేశంలో అమెరికా వ్యతిరేకత చూపినా భారత్ మాత్రం ఆహార భద్రత హక్కు విషయంలో అభివృద్ధి చెందుతున్న దేశాల పక్షాన గట్టిగానే వాదించింది. గత దశాబ్ద కాలంగా తమ దేశాల్లోని వ్యవసాయోత్పత్తులకు మద్దతు ధరలను చెల్లిస్తూ రైతులకు అండగా నిలుస్తున్న అమెరికా, యూరోపియన్ సమాఖ్య దేశాలు ఇదే విషయంలో అభివృద్ధి చెందుతున్న దేశాలకు మాత్రం మోకాలడ్డుతున్నాయి.

- ✦ సంపన్న దేశాలకు అనుకూలంగా రూపొందించుకున్న డబ్ల్యూటీఓ నిబంధనలను సవరించాలని భారత్, చైనా ప్రతిఘటించినా అడుగు ముందుకు పడలేదు. ఆది నుంచి భారత్ ఈ దిశగా పట్టిన పట్టు విడవకుండా కృషి చేస్తోంది. సన్న, చిన్నకారు, అల్పాదాయవర్గ రైతుల నుంచి సరైన మద్దతు ధరకు ధాన్యాన్ని సేకరించి, తిరిగి దారిద్ర్యరేఖకు దిగువనున్న ప్రజలకు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేసే యంత్రాంగాన్ని మెరుగుపరిచి, పటిష్టవంతం చేసే దిశగా భారత్ సుదీర్ఘ కసరత్తు చేస్తోంది.
- ✦ డబ్ల్యూటీఓ నిబంధనల ప్రకారం రైతుల నుంచి సేకరించే వ్యవసాయ ఉత్పత్తులకు, ఆహార రాయితీల కింద ఇచ్చే మొత్తం సొమ్ము, ఆ దేశ మొత్తం ఆహార ఉత్పత్తుల విలువలో (1986-88 నాటి ధరల ప్రకారం) 10 శాతానికి మించకూడదు. ఒకవేళ అభివృద్ధి చెందుతున్న దేశాలు రైతులకు అంతకు మించి చెల్లించినట్లయితే దాన్ని వాణిజ్య నిబంధనల ఉల్లంఘనగా పరిగణిస్తారు. ఇలాంటి పరిమితులు తాము అమలు చేస్తున్న 'ఆహారభద్రత' కార్యక్రమానికి విఘాతం కలిగిస్తాయంటూ భారత్ తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేసింది. 2013 లో బాలిలో జరిగిన సమావేశంలో కూడా దీనిపై చర్చించారు. అప్పట్లో ఈ విషయమై ఒక అంగీకారానికి వచ్చి 'శాంతి నిబంధన' ప్రతిపాదించారు. ఇది ఒకరకంగా భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకు రక్షణ కవచం లాంటిది. దీని ప్రకారం ఏ దేశమైనా ఈ 10 శాతానికి మించి చెల్లించరాదనే నిబంధనను ఉల్లంఘిస్తే దాన్ని డబ్ల్యూటీఓలో సవాలు/ ఫిర్యాదు చేయకూడదనేది ప్రధాన సారాంశం. ఈ శాంతి నిబంధన ఉన్నా భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాల సార్వభౌమ హక్కులను కాలరాసి, రైతులకు ఆహార రాయితీలు ఇవ్వకుండా, కనీస మద్దతు ధర చెల్లించకుండా సంపన్న రాజ్యాలు ఒత్తిడి చేస్తున్నాయి. కాబట్టే భారత్ ఈ బ్యూనస్ ఎయిర్స్ సమావేశంలో 'శాంతి నిబంధన' లోని అంశాలను మరింత మెరుగుపరచి, ఆహార భద్రత సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని కనుక్కునేలా దీన్ని తీర్చిదిద్దాలని డిమాండ్ చేసింది. తృతీయ ప్రపంచ దేశాలు సైతం ఈ విషయంలో భారత్‌తో గొంతు కలిపాయి.
- ✦ నిజానికి అమెరికా, యూరోపియన్ దేశాలు ఉమ్మడిగా తమ రైతులకు ఏటా 16 వేల కోట్ల డాలర్లకు పైగా భారీ రాయితీలు ఇస్తున్నాయి. స్థూలదేశీయోత్పత్తిలో వ్యవసాయరంగం నుంచి సమకూరుతున్న వాటాలో అమెరికా తిరిగి సగభాగాన్ని రైతుల సబ్సిడీల కోసమే కేటాయిస్తోంది. అమెరికాతో పోలిస్తే భారత్ రాయితీల రూపంలో రైతులకు చెల్లిస్తున్నది అత్తెసరు మాత్రమే.

> *అమెరికా సేంద్రియ సాగు, పర్యావరణ పరిరక్షణ పేరు చెప్పుకుని వ్యవసాయ స్థూలదేశీయోత్పత్తి వాటాలో 40 శాతం నిధులను 'గ్రీన్ బాక్స్' పేరిట రాయితీల రూపంలో రైతులకు చెల్లిస్తోంది. అయినా ప్రపంచవాణిజ్య సంస్థ వీటిని మార్కెట్ విచ్ఛిన్నకర రాయితీలుగా పరిగణించకపోవడం దారుణం. అమెరికా లాంటి సంపన్న దేశాలు 'గ్రీన్ బాక్స్' పేరుతో డబ్ల్యూటీఓ నిబంధనలకు చిక్కకుండా తప్పించుకుంటున్నాయి.*

- ✦ సగానికిపైగా జనాభాకు వ్యవసాయమే జీవనాధారంగా ఉన్న, మూడోవంతు జనం అర్ధాకలితో అలమటిస్తున్న భారత్ లాంటి దేశంలోని పరిస్థితులు అమెరికాకు పూర్తి భిన్నం. రైతులకు మద్దతు ధరలు చెల్లించడంతో పాటు వ్యవసాయ ఉత్పాదకాలపై రాయితీలు ఇవ్వక తప్పదు. ఈ తరహా చర్యలు ప్రపంచ వాణిజ్య సంస్థ నిర్దేశించిన 'మార్కెట్ విచ్ఛిన్నకర' రాయితీల పరిధిలోకి వస్తాయని ఐరోపా, అమెరికా దేశాలు గొంతు చించుకుంటున్నాయి. ఈ రకమైన సంపన్న దేశాల దాష్టీకాన్ని భారత్ మొదటి నుంచీ అనేక వేదికలపై ఎప్పటికప్పుడు ఎండగడుతూనే వస్తోంది.
- ✦ 2013 లో బాలిలో, 2015 లో నైరోబీ సదస్సుల్లో వర్ధమాన దేశాలను కూడగట్టుకుని, న్యాయమైన తమ హక్కులు, బడుగు బలహీన వర్గాల ఆహార భద్రత కోసం, రైతులను ఆదుకోవడానికి భారత్ తన వాదనను గట్టిగానే వినిపించింది. ఆహార భద్రత హక్కుల కోసం కృషి చేస్తున్న అభివృద్ధి చెందుతున్న దేశాలపై 10 శాతం పరిమితి నిబంధనను ఎత్తేయాలని గతంలోనే 45 దేశాలను కూడగట్టుకుని డబ్ల్యూటీఓలో వాదించింది. కానీ అమెరికా, యూరోపియన్ సమాఖ్య దేశాలు భారత్ వాదనను తోసిపుచ్చాయి. ఈసారి మాత్రం వర్ధమాన దేశాల గళం మరింత పదునెక్కింది. చైనాతో సహా 100 కు పైగా దేశాలు మద్దతు ఇచ్చాయి. ఎలాంటి నిర్ణయం లేకుండా సమావేశాలు ముగిసినా అమెరికా తీరుపై ధిక్కార స్వరం మరింత పెరగడం ఆ దేశ వైఖరిలో మార్పు తెస్తుందేమో చూడాలి.

### ప్రపంచ వాణిజ్యం - మహిళా సాధికారత

ఆహారభద్రత విషయంలో ఎటూ నిర్ణయం తీసుకోలేకపోయిన డబ్ల్యూటీఓ - 17 సమావేశం 'మహిళా సాధికారత' పట్ల మాత్రం చారిత్రాత్మక నిర్ణయాన్ని ప్రకటించింది. ప్రపంచంలో నాలుగింట మూడోవంతు దేశాలు సభ్యులుగా ఉన్న డబ్ల్యూటీఓ వర్తక, వాణిజ్యాల్లో మహిళల భాగస్వామ్యంపై ఎదురవుతున్న అవరోధాలను తొలగించడానికి సత్వర చర్యలకు ఉపక్రమించాలని నిర్ణయించింది. లింగ సమానత, మహిళా సాధికారత కోసం విశేషంగా మద్దతు ఇస్తున్న భారత్ డబ్ల్యూటీఓలో మైనార్టీ వర్గంలో ఉన్నా, బాగా ప్రభావితం చేసేదిగా ఉండి కూడా ఈ విషయంపై సానుకూలంగా వ్యవహరించలేదు. లింగ భేదం వాణిజ్య సంబంధమైన విషయం కాదని, వాణిజ్య సంబంధిత అంశాలకు - మహిళా సాధికారకతకు లంకె పెట్టడం సమంజసం కాదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది.

- ✦ అభివృద్ధి చెందిన దేశాలు అవలంబిస్తున్న లింగపరమైన విధానాల్లో ఉన్నత ప్రమాణాలుగా పేర్కొంటున్నవి అభివృద్ధి చెందుతున్న దేశాల ఎగుమతులకు అడ్డుకట్ట వేయడమేకాక అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ మహిళలకు ప్రోత్సాహం కల్పించడాన్ని పరోక్షంగా నియంత్రిస్తున్నాయి. అలాగే లింగసంబంధమైన అంశాలపై చర్యలు చేపట్టడానికి డబ్ల్యూటీఓ వేదికగా, ఒక సరైన వేదిక అవసరమని భారత్ అభిప్రాయపడింది. ఎందుకంటే ప్రపంచ వాణిజ్య సంస్థ అనేది కేవలం వాణిజ్య సంబంధ సంస్థ. వాణిజ్యేతర అంశాలైన కార్మికులు, పర్యావరణం- ప్రమాణాలు మొదలైనవి చర్చించడానికి డబ్ల్యూటీఓలో మరొక విభాగాన్ని ఏర్పాటు చేయడం సమంజసమని భారత్ అభిప్రాయం.
- ✦ ప్రపంచ వాణిజ్య సంస్థ చరిత్రలోనే తొలిసారిగా 119 సభ్య దేశాలు 'మహిళలు - వాణిజ్యం' అనే బ్యూనస్ ఎయిర్స్ డిక్లరేషన్‌కు మద్దతు ఇచ్చేందుకు అంగీకరించాయి. మహిళల వాణిజ్య భాగస్వామ్యంలోని ప్రతిబంధకాలను తొలగించేందుకు, ఆర్థిక - వాణిజ్య రంగంలో మహిళా సాధికారతను వేగవంతం చేసేందుకు ఇది దోహదం చేస్తుంది. డిక్లరేషన్‌లో పొందుపర్చిన కార్యాచరణ మహిళలకు మరిన్ని మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని డబ్ల్యూటీఓ పేర్కొంది. లింగ సమానత ద్వారా సాధికారత సాధ్యమవుతుందని, తద్వారా ఐక్య రాజ్య సమితి నిర్దేశించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు ఇవి దోహదం చేస్తాయని పేర్కొంది.
- ✦ వాణిజ్యంలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచడం ద్వారా మహిళలకు సమానావకాశాలను కల్పించడం సాధ్యమవుతుందని, తద్వారా ప్రపంచ స్థూల దేశీయోత్పత్తికి 2025 నాటికి 28 ట్రిలియన్ డాలర్లు జతకూడతాయని ఇంటర్నేషనల్ ట్రేడ్ సెంటర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్చనా గోంజాలెజ్ అభిప్రాయపడ్డారు.
- ✦ ఈ డిక్లరేషన్ మహిళల అభ్యున్నతికి ప్రతిబంధకంగా నిలుస్తున్న డబ్ల్యూటీఓ నిబంధనలను గురించి వెల్లడించడంలో విఫలమైందని, దీనికి బదులు అసమానతలు, అణిచివేతలకు దోహదం చేస్తున్న డబ్ల్యూటీఓ విధానాలకు ముసుగువేసి చూపించినట్లు ఉందని 160 దేశాలకు చెందిన మహిళా హక్కుల సంస్థలు ఒక సంయుక్త ప్రకటనలో ఖండించాయి. ప్రపంచంలోని అన్ని మహిళా హక్కుల సంఘాలు ఈ డిక్లరేషన్‌ను తిరస్కరించాయని, డబ్ల్యూటీఓ అనుసరిస్తున్న హానికారక విధానాల నుంచి దృష్టి మళ్లించడానికి చేపపిల్లలకు వేసిన ఎరగా దీన్ని ప్రకటించారని మహిళల న్యాయం, సంక్షేమ విభాగం, ఆసియా ఎకనామిక్ ఫోరం, గ్లోబల్ కో-ఆర్డినేటర్ కేట్‌లాపిన్ అభిప్రాయపడ్డారు.

> *ప్రపంచ వ్యవసాయ వాణిజ్య నిబంధనలను ప్రజాస్వామికంగా సంస్కరించాలన్నదే భారత్ ప్రధాన ఆశయం. ఆకలి, దారిద్ర్యం నుంచి ప్రపంచానికి విముక్తి కల్పించాలనేది ఐక్య రాజ్య సమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో కీలకమైంది. ఆహారభద్రత కల్పనలో అభివృద్ధి చెందుతున్న దేశాల హక్కులను గౌరవించాల్సిన ఆవశ్యకత సుస్పష్టం.*

- ✦ డబ్ల్యూటీఓ సభ్య దేశాలు, మద్దతుదారులు మాత్రం వాణిజ్య, ఆర్థిక లావాదేవీల్లో మహిళల వెనుకబాటుతనాన్ని సరిదిద్ది, వారిని ప్రోత్సహించేదిగా ఉందని, మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇది దోహదం చేస్తుందని చెబుతున్నాయి. లింగ సమానత్వాన్ని దృష్టిలో ఉంచుకుని సభ్య దేశాలు విధానాలను రూపొందించి, మదింపు చేస్తాయని, దీని ప్రగతి నివేదిక 2019 లో విడుదల చేసే అవకాశం ఉందని ప్రపంచ వాణిజ్య సంస్థ పేర్కొనడం గమనార్హం. భారత్ మాత్రం ఈ చర్యను నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది.

### ఈ-కామర్స్

ఈ-కామర్స్ సేవలపై ప్రపంచవ్యాప్త నిబంధనలు ఉండకూడదని భారత్ వాదిస్తోంది. ఇలాంటి నిబంధనలకు తాము వ్యతిరేకం కాకపోయినా ఇవి తమకు ఇబ్బందికరంగా ఉంటాయని భారత్ అభిప్రాయం. ఈ-ట్రాన్స్‌మిషన్‌పై సభ్యదేశాలు కస్టమ్ డ్యూటీ విధించడాన్ని నిషేధించేందుకు ఉద్దేశించిన మారటోరియాన్ని విస్తరించడంపై అంగీకారం తెలిపేందుకు భారత్ ముందస్తు షరతులు విధించింది.

- ✦ 1998 లో జరిగిన రెండో మంత్రుల స్థాయీ సమావేశంలో 'గ్లోబల్ ఈ-కామర్స్ డిక్లరేషన్'లో ఈ మారటోరియాన్ని అమల్లోకి తెచ్చారు. దీని ప్రకారం సభ్య దేశాలు తమ ఈ-ట్రాన్స్‌మిషన్ కార్యకలాపాలపై కస్టమ్స్ సుంకం విధించడాన్ని కొనసాగించవచ్చని నిర్ణయించారు. ఇది తాత్కాలికమే అయినా ప్రతి రెండేళ్లకోసారి జరిగే మంత్రుల స్థాయీ సమావేశంలో దీన్ని పొడిగించుకుంటూ వస్తున్నారు. అభివృద్ధి చెందిన దేశాలు మాత్రం ఈ-ట్రాన్స్‌మిషన్ కార్యకలాపాలపై కస్టమ్స్ సుంకం విధించేందుకు 'శాశ్వత మారటోరియం' విధించాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ చర్య అభివృద్ధి చెందుతున్న దేశాలు చూపుతున్న చొరవను ప్రభావితం చేసేదిగా ఉందని భారత్ అభిప్రాయపడింది. ఇలాంటి చర్యలు భారత్ సహా పలు దేశాల్లోని దేశీయ ఔషధ తయారీ పారిశ్రామిక రంగానికి హాని కలిగించవచ్చునేది అభివృద్ధి చెందుతున్న దేశాల వాదన. ప్రపంచ వాణిజ్య సంస్థకు చెందిన విభాగాల్లో రూపొందించిన వర్క్ ప్రోగ్రామ్ మార్గదర్శకాలు, ప్రస్తుతం అమల్లో ఉన్న విధానాన్ని అనుసరించి ఈ-కామర్స్‌పై చర్చలు కొనసాగించడానికి ఇతర సభ్యదేశాల అంగీకారాన్ని, మద్దతును బట్టి మారటోరియంపై భారత్ తన నిర్ణయాన్ని వెల్లడిస్తుందని పేర్కొంది.
- ✦ మొత్తానికి ఈ-కామర్స్‌పై ప్రతిబంధకంగా పరిణమిస్తున్న నిబంధనలను ఎత్తివేయాలని భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు అభిప్రాయపడుతున్నాయి. అలాగే తమ దేశ సాఫ్ట్‌వేర్, అకౌంటింగ్ నిపుణులు, నర్సులకు ఇతర దేశాల్లో అవకాశాలు కల్పించాలని భారత్ కోరుతోంది.



రచయిత:
డాక్టర్ జి.వి.ఎల్. విజయ్‌కుమార్



రంగు రంగుల పేపర్ వెయిట్‌లు...
వాటి లోపల్లోపల చిత్రమైన ఆకారాలు...
మధ్య మధ్యలో గాలి బుడగలు...
అక్కడక్కడా అలంకారాలు...
అన్నీ కలిసి గుండ్రటి ఆ గాజులో...
ఎలా దూరాయి చెప్మా?

# పేపర్ వెయిట్.. తయార్!

తయారీ ఎలా?

మనం స్కూళ్లలో, కార్యాలయాల్లో గాజు పేపర్ వెయిట్‌లను చూస్తూనే ఉంటాం కదూ. పరీక్షించి వాటిని ఎప్పుడైనా చూశారా? లోపల బోలెడు రంగులుంటాయ్. ఆకులు, పువ్వుల్లాంటి డిజైన్‌లుంటాయ్. మధ్య మధ్య నీటి బిందువుల్లా కనిపించే గాలి బుడగలుంటాయ్. అవన్నీ లోపలికి ఎలా వెళ్లి ఉంటాయ్? ఎప్పుడైనా ఆలోచించారా? లోపలికి వెళ్లినట్టు ఎక్కడా దారి కనిపించదు. ఎక్కడా అతికినట్టూ అనిపించదు. మరి అంత అందంగా, గుండ్రంగా అవి ఎలా తయారవుతాయబ్బా?



◆ గాజు పేపర్ వెయిట్‌లను తయారు చేయడానికి మూల పదార్థంగా కరిగి ఉన్న గాజు ద్రవాన్ని వాడతారు. గాజు ముక్కల్ని 2000డిగ్రీల ఫారన్‌హీట్ దగ్గర మండించి ద్రవరూపంలోకి మారుస్తారు. అది ఒక కొలిమి దగ్గర ద్రవరూపంలో పై నుంచి కారుతుంటుంది. అక్కడ దూరం నుంచి గాలి ఊదడానికి వీలుగా ఉండేలా స్ట్రాలాంటి ఇనుప గొట్టాన్ని వాడతారు. దాని చివరను గాజు ద్రవం పడే దగ్గర పెట్టి గుండ్రంగా తిప్పుతూ ఉష్ణోగ్రతని తగ్గిస్తారు.



◆ అది కొంచెం కొంచెం గట్టి బడే సమయంలో చమ్కీల్లాంటివాటిని, రంగుల్నీ అద్దుతారు. పొడవు గొట్టాన్ని అటూ ఇటూ తిప్పుతూ మెత్తగా ఉన్న గాజును మెలికలు తిప్పి రకరకాల ఆకారాలు సృష్టిస్తారు.



◆ లోపలి డిజైన్ పూర్తయిన తర్వాత పైన మరోసారి గాజు ద్రవం పోసి గొట్టాన్ని గుండ్రంగా తిప్పుతారు. దాన్ని ఓ గుంట గరిటలాంటి దాంట్లో పెట్టి గుండ్రంగా తిప్పుతూ బంతి ఆకారం తెస్తారు.



◆ గొట్టానికి చివరిగా ఉన్న గాజు బంతిని చాకుతో కత్తిరించి అడుగుభాగాన్ని చదును చేస్తారు. అంతే. వేడి పూర్తిగా చల్లారే వరకూ పక్కన పెట్టి తర్వాత దాన్ని ప్యాక్ చేసేస్తారు. వాటినే మనం బజార్‌లో కొనుక్కుంటాం.

◆ ఇది సాధారణంగా గాజు పేపర్ వెయిట్ తయారీలో పాటించే విధానం. ప్రాంతాల్ని బట్టి ఈ విధానంలో కొన్ని మార్పులు ఉంటుంటాయి. కొన్నింటిని ఒక్కొక్కటిగా మనుషులే తయారు చేస్తే మరి కొన్ని ఫ్యాక్టరీల్లో పెద్ద ఎత్తున తయారవుతున్నాయి. గాజు పేపర్ వెయిట్‌లతోపాటు ఇప్పుడు ప్లాస్టిక్, రెజీన్‌లతో చేసిన పేపర్ వెయిట్‌లనూ ఎక్కువగా వాడుతున్నారు.


## పుట్టింది ఎప్పుడంట?

● 1845 నుంచి 1860ల మధ్యలో తొలిసారిగా యాంటిక్ పేపర్ వెయిట్‌లను తయారుచేశారు.
● జస్టిన్ స్కూబర్ట్ అనే ఆయన మొదటగా వీటిని తయారు చేశారని చెబుతారు. ఎక్కడంటే ఫ్రాన్స్‌లో.
● ఇప్పుడు మనం చూస్తున్న గాజు వెయిట్‌లు మాత్రం 1940ల తర్వాత పుట్టినవే.

## లోపల పువ్వులెలా?

● ద్రవపు గాజు మెత్తబడే సమయంలో ప్రత్యేకమైన పరికరాల్ని ఉపయోగించి చిన్న పువ్వులు, ఆకుల్లాంటి డిజైన్‌లను ముందే చేసి పెట్టుకుంటారు. వాటిని వెయిట్ తయారు చేసేప్పుడు లోపలే ముందు అందంగా పేరుస్తారు. రంగులు అద్దడం అయినా అంతే. నీటి బిందువుల్లా కనిపించాలనుకున్న చోట స్ట్రాలాంటి గొట్టంలో నుంచి గాలిని ఊదుతారు. దీంతో లోపల సన్నని గాజు బుడగలొస్తాయి.






## ఛత్తీస్‌గఢ్ రాజధాని ఏది?

### స్కూల్ సవాల్

1. మన దేశంలో సిపాయిల తిరుగుబాటు ఎప్పుడు జరిగింది?
2. వాస్కోడీగామా ఏ దేశస్థుడు?
3. ఛత్తీస్‌గఢ్ రాజధాని ఏది?



- షణ్ముఖరావు, తొమ్మిదో తరగతి
బి. నేతాజీ, ఏడో తరగతి,
జడ్‌పీహెచ్ స్కూల్, చల్లవానిపేట, శ్రీకాకుళం జిల్లా

## ఆణిముత్యం

మంచిపనిని మించిన పూజలేదు, మానవత్వాన్ని మించిన సంపద లేదు
- మదర్ థెరిసా





## నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.


Thumb - థమ్
Subtle - సటల్

## కవలలేవి?

ఒకేలా ఉన్న జతను పట్టుకోండి



## దారి కనుక్కోండి!



## సబ్జెక్ట్ ల్యాబ్ - సైన్స్

ఇక్కడున్న బొమ్మలు, వాక్యాల ఆధారంగా ఖాళీల్లో వచ్చే పదాలేంటో కనుక్కోగలరా?

1. We ______ with our
2. We ______ with our
3. We ______ with our
4. We ______ with our
5. We ______ with our

జవాబులు: స్కూల్ సవాల్: 1.1857 2.పోర్చుగల్ 3.నయా రాయ్‌పూర్
కవలలేవి: 2,4 సబ్జెక్ట్‌ల్యాబ్ - సైన్స్: 1.Smell 2.See 3.Listen 4.Taste 5.Touch




కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులు

## సమాజాన్ని మెలుకొల్పేలా కవితలు

**కోరుట్ల, న్యూస్‌టుడే** తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని సినారె కళాభవన్‌లో కవి సమ్మేళనం నిర్వహించారు. ఎన్నీల ముచ్చట్లు కవి సమ్మేళనంలో కవులు తమ రచనలను వినిపించారు. కవిత్వాలు సమాజాన్ని మేలకొల్పేలా, ఆదర్శప్రాయంగా ఉండాలని అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కవుల రచనలు ఆకట్టుకున్నాయి. నిర్వాహకులు బూర్ల చంద్రశేఖర్, చిందం సునీత, కవిత, విజయలక్ష్మి, కవులు పాల్గొన్నారు.

## సంఘాల ద్వారానే ప్రభుత్వ సాయం

**మెట్‌పల్లి, న్యూస్‌టుడే:** సంఘాల ద్వారానే పందుల పెంపకందారులకు ప్రభుత్వ సాయం లభిస్తుందని మెట్‌పల్లి పుర కమిషనర్ మహ్మద్ అయాజ్ అన్నారు. బుధవారం సాయంత్రం పుర కార్యాలయంలో పందుల పెంపకందారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెంపకందారులు సంఘాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. పట్టణానికి 2 నుంచి 5 కిలోమీటర్ల దూరంలో షెడ్లు ఏర్పాటు చేసి వసతులు కల్పిస్తామన్నారు. వీధుల్లో పందులు తిరగకుండా చర్యలు తీసికోవాలన్నారు. ఈ సమావేశంలో పశువైద్యాధికారి మనిష, పర్యావరణ అధికారి నగేశ్, ఇమ్రాన్ పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న కమిషనర్

## ఈటీవీలో ఈనాడు

**ఉదయం**

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: సొంతింటి కల నెరవేరాలంటే చేయాల్సిన దానాలు?, వాస్తురీత్యా విద్యుత్ ఉపకరణాలు ఏ దిశలో ఉండాలి?, 08-30: టాలీవుడ్ టైమ్స్, 09-00: ఈనాడు సినిమా: ఆడదే ఆధారం (సీత, విసు).

**మధ్యాహ్నం**

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'వంకాయ ఉలవకారం', మీ చేతివంట 'పన్నీర్ చెనా క్రీ', 'ఆలూ పాలక్‌రైస్', జస్ట్ ఎ మినిట్ 'కాజూ గోబీపకోడి' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

**సాయంత్రం**

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: జీన్స్–2 (రిపీట్), 06-00: ఒకరి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్).

**రాత్రి**

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: జబర్దస్త్ – సూపర్‌హిట్ కామెడీ షో, 10-30: జబర్దస్త్ జల్సాటైం...

## ఈటీవీ ప్లస్

**ఉదయం**

11:00 కిక్ రిపీట్

**మధ్యాహ్నం**

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 డీజే రిపీట్
01:15 స్టే..పూలిష్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 నా షో నా ఇష్టం రిపీట్

**సాయంత్రం**

04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

**రాత్రి**

07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 పోవే..పోరా
09:00 పటాస్
09:30 టాప్స్
10:00 క్రాక్ కిడ్స్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

## ఈటీవీ లైఫ్

- ★ మానస - బ్రహ్మకుమారి (ఉ. 6:00, రా. 11:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా. 6:00, రా. 10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 6:30, రా. 10:00)
- ★ అమృతం: డైరీ డిలైట్స్ (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 1:00, రా. 8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ. 1:30)
- ★ జీవనరేఖ చైల్డ్‌కేర్: మీ పిల్లలు ఆడుకునే బొమ్మలు - తీసుకోవాల్సిన జాగ్రత్తలు (ఉ. 9:30)
- ★ జీవనరేఖ చైల్డ్‌కేర్: మీ పిల్లలు తక్కువ బరువుతో పుట్టారా? (మ. 2:00, రా. 7:00)
- ★ సుఖజీవనం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. చెడు అలవాట్లు - కీళ్ల నొప్పులు, 2. నొప్పి నివారణ మాత్రలు - వాస్తవాలు, 3. చెవిలో శబ్దాలు (ఉ. 10:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. మీ జుట్టు తీరు - మీ ఆరోగ్య స్థితి, 2. బాడీ పెయిన్స్ రావడానికి కారణాలు - పరిష్కారాలు, 3. మీ పళ్ళు జుంమంటున్నాయా? (మ. 3:00, రా. 9:00)
- ★ డా. ఈటీవీ: క్యాన్సర్ కేర్ (ఉ. 11:00)
- ★ డా. ఈటీవీ: దంత సంరక్షణ (ఉ. 11:15)
- ★ డా. ఈటీవీ: అజీర్తి సమస్యలు (మ. 3:30, రా. 7:30)
- ★ డా. ఈటీవీ: జనరల్ హెల్త్ (మ. 3:45, రా. 7:45)

## ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలిషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: ఇద్దరు కొడుకులు (శోభన్‌బాబు, రాధ) 10-00: మార్నింగ్ షో: నిత్యాకల్యాణం పచ్చతోరణం (చలం) మధ్యాహ్నం: 1-00: మాటీనీ: దొంగమొగుడు (చిరంజీవి, రాధిక) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఒక సినిమాకథ (రాజేంద్రబాబు) రాత్రి: 7-00: ఫస్ట్ షో: వాడె వీడు (ఎన్టీఆర్, మంజుల) 10-00: ప్రముఖ దర్శకుడు పి.సి.రెడ్డితో గుర్తుకొస్తున్నాయి... (రెండవ భాగం).

## ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కీన్వ కాబూలినా టిక్కీ & జుకిని మిల్లెట్ మఫిన్స్, ఉ.8.45: బేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మసాలా ఎనగై, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - సగ్గుబియ్యం టిక్కీస్, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - బ్రొకోలి సూప్, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - జొన్న రొట్టె & పండుమిరపకాయ పచ్చడి, మ.12.00, సా.5.45: బెస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్డ్ వెజ్ సాగూ, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - చెనా ఘూర్ గరం, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ (మొగలై స్టైల్) - బెండకాయ మటన్ క్రీ, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - మేతి బార్లీ సూప్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ బిర్యానీ & పాలక్ ఈడ, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) వంకాయ బజ్జీ, మ.1.45, రా.7.30: పెరటి రుచులు - ఆయుర్వేదిక పెరటి మొక్కలు - ఇంటి చిట్కాలు, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - మటన్ ఖీమ బఠానీ రైస్ & గోంగూర మటన్, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - టమాటో అటుకులు, మ.2.45, రా.10.30: కారాలు, పొడులు - ఉసిరి కారం & రాగి తీపి అట్టు పొడి, మ.3.30: భళా మిస్టర్ బ్రహ్మచారి - చికెన్ ఫ్రైడ్ రైస్.

## ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

**ఉదయం:** 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 $^{0}$, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 $^{0}$, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: పిల్లలు.. అత్యవసర పరిస్థితులు, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ సాయిబాబా మందిరం, అలంపురం, పశ్చిమ గోదావరి జిల్లా, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం,07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 $^{0}$, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

## ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

**ఉదయం:** 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 $^{0}$, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 $^{0}$, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సాయిబాబా మందిరం, గంగారం, వికారాబాద్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: పిల్లలు.. అత్యవసర పరిస్థితులు, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 $^{0}$, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

## ఏ ఛానల్లో ఏముంది.. 04-01-2018

**SVBC (TTD):** **ఉదయం:** 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడ సేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకువేళాయె - దత్తాత్రేయస్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, **సాయంత్రం:** 04-30 యక్షప్రశ్నలు, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + స్పెషల్ న్యూస్ + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు నేను.. నా.. స్వామి, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - రామేశ్వరలక్ష్మణేశ్వర దేవస్థానం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

**భక్తి TV:** **ఉదయం:** 6-00 శ్రీసాయి హారతి, 6-30 సద్గురుస్తోత్రం, 7-00 అర్చన, 7-30 సాయి గీతామృతం, 8-00 పుణ్యక్షేత్రం, 8-30 జ్యోతి స్వరూపా అయ్యప్ప, 9-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 4-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనకధారస్తోత్రం, 5-30 సాయిగీతామృతం, 6-00 సద్గురుస్తోత్రం, 7-00 భక్తివిశేషాలు,7-30 అమృతకలశం, 8-00 పరిహారం, 8-30 శ్రీమద్భగవద్గీత 9-00 దుర్గాసప్తశతి, 9-30 మహాభారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11-00 గోదామృతం.

**ZEE తెలుగు:** **ఉదయం:** 06-30 ఎంజాయ్ ఎవ్రిడే లైఫ్, 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: నాగవల్లి 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్ 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 కల్యాణ వైభోగం (రిపీట్), **సాయంత్రం:** 04-00 బిగ్ సెలబ్రిటి చాలెంజ్ ఇంటర్‌నేషనల్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్),11-00 బిగ్ సెలబ్రిటి ఛాలెంజ్ ఇంటర్‌నేషనల్ (రిపీట్).

**మా (Star Maa):** **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: చంద్రలేఖ, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: యమదొంగ, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్రబంధం, 10-00 నీలికలువలు, 10-30 దసరా వచ్చిందయ్య (రిపీట్).

**GEMINI:** **ఉదయం:** 06-00 టెలిషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: దేవుళ్లు, 11-30 నాగిని -2 (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: ఆ నలుగురు, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 బోల్ బేబీ బోల్ - సీజన్ 10, 10-30 సినిమా: ఆర్య.

**HBO:** ఉదయం: 06-00 స్టార్ ట్రెక్ 2: ది రాత్ ఆఫ్ ఖాన్, 07-56 ది కరాటే కిడ్ పార్ట్ 2, 09-59 బ్యాక్ టు ది ఫ్యూచర్ పార్ట్ 3, మధ్యాహ్నం:12-03 మ్యాన్ ఆఫ్ స్టీల్, 02-27 పుష్ ఇన్ బూట్స్, సాయంత్రం: 04-03 వే ఆఫ్ ది డ్రాగన్, 5-53 ది డిక్టేటర్ రాత్రి: 07-08 ది లాస్ట్ ఎయిర్‌బెండర్, 09-00 కుంగ్ ఫూ పాండా 2, 10-40 పాల్.

**ఈటీవీ అన్నదాతలో...** రేపు ఉదయం 6.30 గం.లకు.

1. రబీ వరి పొలాల్లో ఎలుకల నిర్మూలన
2. వేరుశనగలో జిప్సం ఆవశ్యకత
3. పసుపు సాగులో ఇందూరు యువ రైతు ఆదర్శం

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు.

# రైతేరాజు

**ఈటీవీ తెలంగాణ జైకిసాన్‌లో...** నేటి సాయంత్రం 6.30 గంటలకు.

1. గుర్రపుడెక్కతో సేంద్రియ ఎరువు ప్రయోగాత్మకంగా ప్రారంభించిన ఐఐసిటి
2. ఆటోమేటిక్ స్టాటర్ల స్థానంలో 'కిసాన్‌రాజా' కొత్త పరికరం పనితీరుపై రైతుల హర్షం

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

## ఆరుతడి పైర్లలో సూక్ష్మనీటి పద్ధతులు

ప్రస్తుత పరిస్థితుల్లో నీటిని పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఉంది. రబీ పంటల్లో నీటి యాజమాన్యం- పంటల పెరుగుదల, దిగుబడి, నాణ్యతలపై ప్రభావం చూపుతుందని వ్యవసాయాధికారి రవీందర్ తెలిపారు.



వ్యవసాయంలో నీటి వినియోగ సామర్థ్యం తక్కువగా ఉంది. వినియోగించే నీటిలో దాదాపు 60-70 శాతం వృథా అవుతోంది. దీని వల్ల సాగునీటి వృథా, భూసారం క్షీణించడం వంటి సమస్యలు వస్తున్నాయి. అధునాతన నీటి పారుదల విధానాలైన బిందు, తుంపర్ల సేద్య పద్ధతుల వల్ల దిగుబడి పెరగడమే గాకుండా, నీటి వినియోగ సామర్థ్యం పెరుగుతుంది.

నీరు ఎక్కువగా లభ్యమయ్యే చోట ఆ నీటిని విచ్చలవిడిగా వాడటం వల్ల సారవంతమైన భూములెన్నో చౌడు భూములుగా మారి పంటల దిగుబడి క్రమేణా తగ్గుతున్నాయి. నేలలు కోతకు గురవుతున్నాయి. ఆశించిన దిగుబడులు సాధించాలంటే నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలి. నీటిని పెట్టిన మొదటి మూడు రోజులలో నేల లోపలి పొరలు నీటితో నిండిపోయి పొరలలో ఉన్న గాలి బయటికి వెళ్ళిపోతుంది. దీనివల్ల నేలలో సామర్థ్యం కంటే ఎక్కువ నీరు నిల్వ ఉంటుంది. మొక్కలకు కావల్సిన పోషకాలు భూమిలో ఉన్నా మొక్కలకు లభ్యం కావు. దీని వల్ల మొక్కల పెరుగుదల ఆగిపోతుంది. కానీ బిందు సేద్య పద్ధతిలో నీటిని ప్లాస్టిక్ గొట్టాలు, ఇతర పరికరాలతో బిందువుల రూపంలో అన్ని మొక్కలకు సమానంగా మొక్క వేరు భాగానికి కావల్సినంత అందించవచ్చు. ఈ విధానం ద్వారా భూమిలో ఎప్పుడు తేమ మాత్రమే ఉండేలా చేయవచ్చు.

★ మొక్కజొన్న జల్లు వేసేటప్పుడు, పాలు పోసుకునేటప్పుడు, గింజ గట్టిపడే సమయంలో నీరు చాలా అవసరం. వేసవిలో 7-10 రోజులకొకసారి నీటితడి ఇవ్వాలి.

★ వేరుశనగలో విత్తిన వెంటనే ఒకతడి, తరువాత 20-25 రోజులకు, ఆ తరువాత పూత, కాత దశలో ప్రతి 10-15 రోజులకు ఒక తడి ఇవ్వాలి.

★ పొద్దుతిరుగుడు పువ్వులో ఆశించిన దిగుబడులు సాధించాలంటే మొగ్గతొడిగే దశ, పువ్వు వికసించే దశ, గింజ కట్టే దశలలో నీటితడి అవసరం.

★ నువ్వు పంటకు పూత, కాయ పెరుగుదల, గింజకట్టు దశల్లో తడులు తప్పక ఇవ్వాలి.

★ శనగ పంటలో విత్తిన 20-25 రోజులలో తడి ఇవ్వాలి. శనగ పంట ఎక్కువ నీటిని తట్టుకోదు. అవసరాన్ని బట్టి నీటి తడులు అందించాలి.

★ కుసుమ పంటకు తేమ ఉన్న బలమైన నేలల్లో సకాలంలో వేసిన పంటకు నీరు ఇవ్వాల్సిన అవసరం లేదు. తేలిక నేలలకు, ఆలస్యంగా విత్తిన పంటకు ఒకటి, రెండుసార్లు తడులు ఇవ్వాలి. పూత మొదలైన తరువాత నీరు పెట్టవద్దు.

– న్యూస్‌టుడే, జైనథ్
(ఆదిలాబాద్ వ్యవసాయం)

## పాడి పరిశ్రమలో పాకల ప్రాధాన్యం

పాడి పశువులను విధిగా పాకల్లో ఉంచి పోషించడాన్ని ప్రతి రైతు కర్తవ్యంగా భావించాలి. వాతావరణ ప్రభావాల నుండి పశువులను కాపాడే పాకలను ఒక వరుసలో కానీ, రెండు వరుసల్లో కానీ కట్టేసేలా నిర్మించుకోవచ్చు. ఈ పాకల నిర్మాణానికి ప్రభుత్వం- ఉపాధి హామి పథకం ద్వారా తోడ్పాటునిస్తోంది. గాలి, వెలుతురు ధారాళంగా వచ్చేలా పాకలను గడ్డితో గానీ, షెడ్ రేకులతో గానీ కప్పి నిర్మించుకోవచ్చు. పాకల్లో దాణా, పశుగ్రాసం తినేందుకు 'మేంజర్', పశువుల నుండి వెలువడే మూత్రం, పేడ వెళ్లడానికి కాలువలు నిర్మించాలి. పాకల్లో నేల జరుడుగా కాక, కాస్త గరుకుగా ఉండాలి. పాడి పశువులు కూర్చున్నప్పుడు, శరీర బరువులో సగానికిపైగా వాటి మోకాళ్ళపై పడుతుంది కాబట్టి ప్రస్తుతం మార్కెట్లో లభించే రబ్బర్ మ్యాట్లను పరచడం మంచిది.

తక్కువ ధరలో పాకల నిర్మాణం చేపట్టాలి. నిర్ణీత కాల వ్యవధిలో సున్నం వేయించాలి. పశువుల మలమూత్రాలు నీటితో జారిపోయేలా వాలు ఉండేలా పాకలు నిర్మించాలి. ఒకే వరుస కానీ, రెండు వరుసలు కానీ పశువులను కట్టి మేపడం, పాలు పిండటం వల్ల పశువులు వాతావరణ తీవ్రతకు గురికావు. వ్యాధుల నివారణ కూడా సులభం అవుతుంది.

షెడ్‌లు కట్టే రైతులను ప్రోత్సహించేలా షెడ్‌లకు బీమా సౌకర్యం కల్పించేందుకు రైతులను ప్రోత్సహించాలి. షెడ్‌కు దగ్గరలోనే నీటి సౌకర్యం ఉండాలి. షెడ్‌నుండి వచ్చే పశువుల మూత్రం, పేడ, దగ్గరలోని పశుగ్రాస క్షేత్రాలకు మళ్ళించాలి. దీనిద్వారా పశుగ్రాసాలకు సహజంగా ఎరువు లభిస్తుంది. ఒకటి, రెండు పశువులున్నా పాక నిర్మాణం చేపట్టాలి. అగ్ని ప్రమాదాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు కల్పించాలి. పాకల వల్ల చలి, ఎండబారి నుండి పశువులకు రక్షణ లభిస్తుంది. పశువుల ఆరోగ్యం మెరుగ్గా ఉండి, పాల దిగుబడి పెరుగుతుంది.

– మధుసూదనరావు,
విజయ డెయిరీ, ఆదిలాబాద్

# ఆత్మవిశ్వాసమే ఆయుధం..!

**మెట్‌పల్లి పట్టణం, న్యూస్‌టుడే:**

## అంధుడైనా... ఆదర్శ బోధన

స్ఫూర్తి

**కళ్లు లేవని కలత చెందకుండా, ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలనే లక్ష్యంతో ఆత్మవిశ్వాసమే ఆయుధంగా ముందుకెళ్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడు అంధ ఉపాధ్యాయుడు. తనకు రెండు కళ్లూ లేకున్నా విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠాలు చెబుతూ... తాను బోధించే సబ్జెక్టులో శతశాతం ఉత్తీర్ణత సాధిస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నాడు. నేడు లూయిస్ బ్రెయిలీ జన్మదినం సందర్భంగా ఆదర్శ ఉపాధ్యాయుడిపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.**

కరీంనగర్ జిల్లా వీణవంకకు చెందిన శ్రీధరస్వామి తాను ఏడో తరగతి చదువుతున్న సమయంలో కంటి నరాలు బలహీన పడి రక్త సరఫరా నిలిచిపోయింది. దీంతో రాత్రాను చివరకు కంటి చూపును కోల్పోయారు. కళ్లు లేకున్నా హైదరాబాద్‌లోని అంధుల వసతి గృహంలో పదో తరగతి ప్రైవేటుగా పూర్తి చేశాడు. అంధుల విభాగంలో కుర్చీలు అల్లుతూ ఓపెన్ వర్సిటీలో బీఏ పూర్తి చేసుకుని కాకతీయ యూనివర్సిటీలో బీఈడీ పట్టా పొందారు. డీఎస్సీ ద్వారా 1994లో మల్లాపూర్ జెడ్పీహెచ్‌ఎస్ ప్రభుత్వ పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్‌జీటి)గా విధుల్లో చేరారు. 2010 జూన్ వరకు వివిధ పాఠశాలల్లో విధులు నిర్వహించిన అనంతరం 2010 జులైలో మెట్‌పల్లి పట్టణంలోని బంటుపేట బాలుర ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతిపై వచ్చి విధులు నిర్వహించిన అనంతరం 2015 జులైలో నూతన ఉన్నత పాఠశాలకు బదిలీపై వచ్చి విద్యార్థులకు సాంఘిక శాస్త్రం బోధిస్తున్నారు.



తోటి ఉపాధ్యాయుని సహకారంతో...

### విద్యార్థులకు అర్థమయ్యేలా బోధన...

కళ్లు లేకున్నా విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠం బోధిస్తూ వారిని తన సబ్జెక్టులో ఉత్తీర్ణులయ్యేలా తీర్చిదిద్దుతున్నాడు. ఇంటి వద్ద సీడీల ద్వారా పాఠాలను విని వాటిని పాఠశాలకు వచ్చిన తర్వాత విద్యార్థులచే చదివించి అది వింటూ వాటికి అర్థం చెబుతూ సబ్జెక్టు పరంగా విద్యార్థులకు అన్ని విషయాలపై అవగాహన కల్పిస్తున్నారు. శ్రీధరస్వామి బోధించే సమయంలో విద్యార్థులు క్రమశిక్షణతో వింటూ అన్ని అంశాల్లో అవగాహన పెంచుకుంటూ పరీక్షల్లో మంచి మార్కులు సాధిస్తున్నారు. శ్రీధరస్వామి బోధించే సబ్జెక్టులో గత సంవత్సరం పదో తరగతి విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణులయ్యారు.



విద్యార్థి సహకారంతో పాఠాలు బోధిస్తున్న శ్రీధరస్వామి

### అలసట లేకుండా పాటలు

పాఠాలు బోధిస్తున్న సమయంలో విద్యార్థులకు అలసట రాకుండా వినూత్న రీతిలో కంజెర కొడుతు దేశ భక్తి గీతాలు, జానపద పాటలు పాడుతూ విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపుతున్నారు. వారిలో అలసట పోయేందుకు వారికి నచ్చిన పాట పాడుతూ పాఠ్యాంశంపై విద్యార్థులు శ్రద్ధ వహించేలా దృష్టి సారిస్తున్నారు. తన జీవితాన్ని విద్యార్థులకు వివరిస్తూ ఎందులోనూ నిరాశ చెందకుండా ఉన్నత శిఖరాలకు ఎదిగే వరకు శ్రమించాలని వారిని చైతన్య పరుస్తున్నాడు.

### సహోపాధ్యాయుల సహకారం

శ్రీధరస్వామి విధులు నిర్వహించే పాఠశాలలో సహోపాధ్యాయుల సహకారం ఎంతగానో ఉంది. శ్రీధరస్వామిని కుటుంబీకులు ఇంటి నుంచి పాఠశాలకు తెచ్చి దిగబెడితే పాఠశాలకు వచ్చిన తర్వాత సహోపాధ్యాయులు, విద్యార్థుల సహకారంతో తరగతి గదులకు వెళ్లి పాఠాలు బోధిస్తూ అందరితో కలిసిమెలసి ఆనందంగా తన జీవితాన్ని కొనసాగిస్తున్నాడు. కళ్లు లేవని కలత చెందకుండా అందరితో కలిసి నిత్యానందాన్ని పొందుతూ ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు శ్రీధరస్వామి.



కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తున్న టీ.ఎం.ఆర్.పీ.ఎస్ నాయకులు

## కలెక్టరేట్ ముందు టి.ఎం.ఆర్.పి.ఎస్ ధర్నా

**జగిత్యాల విద్యానగర్, న్యూస్‌టుడే:** వర్గీకరణతోనే మరింత అభివృద్ధి సాధ్యమని టి.ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు పేర్కొన్నారు. బుధవారం జగిత్యాల పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా ర్యాలీ చేపట్టారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. మాదిగ వర్గాలకు న్యాయం చేసి ప్రభుత్వం ఆండగా నిలవాలని కోరారు. మాదిగలు డప్పుకొట్టి దండోరాతో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లిన మాదిగల పాత్రను ప్రభుత్వం గుర్తించి అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. వర్గీకరణకు ప్రభుత్వం మద్దతుగా నిలవడంతో పాటు, కులవృత్తుల వారికి జీవనభృతి ఇచ్చినట్లుగానే డప్పు కొట్టి ఉపాధి పొందుతున్న తమకు సైతం వర్తింపజేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా టి.ఎం.ఆర్.పి.ఎస్ అధ్యక్షుడు రామెల్ల లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి లింగంపల్లి లక్ష్మణ్, గంగాధర నరేశ్, రవి, వంతడుపుల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చర్యలు

### ఎస్పీ అనంతశర్మ పరిశీలన

**జగిత్యాల గ్రామీణం, న్యూస్‌టుడే:** జిల్లాలోని పలు ప్రాంతాల్లో చోటు చేసుకుంటున్న అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు దృష్టిసారించారు. జగిత్యాల మండలం హస్నాబాద్‌లో గత వారం క్రితం ప్రేమికులు అటవీ ప్రాంతంలో ఉండగా హస్నాబాద్‌కు చెందిన ముగ్గురు ఆకతాయిలు వారిని బెదిరించడమేకాకుండా నగదు, బంగారం అపహరించుకోగా సదరు యువతిపై అత్యాచారానికి యత్నించారు. ఈ సంఘటన జిల్లాలో చర్చానీయాంశమైంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు పత్రిల్లో వచ్చిన వార్తలు, గ్రామస్థుల ద్వారా ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు సుమోటగా కేసు నమోదు చేశారు. ఈ సంఘటనపై జిల్లా ఎస్పీ అనంతశర్మ ఆధ్వర్యంలో విచారణ కొనసాగుతుండగా బుధవారం హస్నాబాద్ గ్రామాన్ని జిల్లా ఎస్పీ అనంతశర్మ సందర్శించి వివరాలను సేకరించారు. యువతిపై దాడి జరిగిన స్థలాన్ని పరిశీలించి వివరాలను సేకరించారు. అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిన హస్నాబాద్, లింగంపేట రైల్వే స్టేషన్, తదితర ప్రాంతాలను పరిశీలించిన ఆయన రైల్వే స్టేషన్ సమీపంలో హోమ్‌గార్డులను కాపలాగా ఉంచుతున్నట్లు తెలిపారు. ప్రేమికులు ఈ మార్గం వైపు ఎవరు రాకూడదని, ఆకతాయిలు ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఆయన వెంట ఏఆర్ డీఎస్పీ ప్రతాప్, సీఐ ప్రకాశ్, ట్రాఫిక్ ఎస్ఐ అంజయ్య, ఏఆర్ ఎస్ఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



పరిశీలిస్తున్న ఎస్పీ అనంతశర్మ

## అథ్లెటిక్స్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

**మెట్‌పల్లి గ్రామీణం, న్యూస్‌టుడే:** హైదరాబాద్‌లోని జీఎంసీ స్టేడియంలో ఈ నెల 8, 9 తేదీల్లో జరిగే సబ్‌జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలకు 25 మంది క్రీడాకారులను ఎంపిక చేశామని జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ఏలేటి ముత్తయ్యరెడ్డి బుధవారం తెలిపారు. డిసెంబర్‌లో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చిన వారిని అండర్-10, 12, 14 విభాగంలో రన్నింగ్ 100మీ., 200మీ., 400 మీ., 600మీ., 800మీ., లాంగ్‌జంప్, షార్ట్‌పుట్ అంశాల్లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారుల జాబితాను వెల్లడించారు. ఎస్.విందుశ, టి.నాగేష్, టి.సుమలత, టి.వైష్ణవి, ఎస్.అశ్విత, డి.రవళి, జి.రితీష్‌కుమార్, ఆర్.ముఖేష్, వి.ప్రణీత్, బి.గణేశ్, ఎం.విష్ణువర్ధన్, ఇ.ప్రవీణ్, కె.సాయికృష్ణ, బి.శివమణి, జె.రవిచంద్ర, కె.దిలీప్, పి.గంగాధర్, కె.రమేష్, జి.వంశీ, టి.కోమలత, బి.అఖిల, ఎం.రమ్య, ఓ.నవ్య, ఎన్.అంజలి, ఎస్.వర్షలు ఎంపికయ్యారని, ఈ నెల 7న ఉదయం 7గంటలకు గ్రామ పంచాయతీ జారీ చేసిన జనన ధ్రువీకరణ పత్రంతో జగిత్యాల మినీస్టేడియానికి రావాలని ఆయన సూచించారు



పుష్పార్చనలో పాల్గొన్న భక్తులు



పుష్పాలంకరణలో వేంకటేశ్వర స్వామివారు

## కమనీయం..లక్ష పుష్పార్చన

**కోరుట్ల పట్టణం, న్యూస్‌టుడే:** కోరుట్ల పట్టణంలోని అతిపురాతన శ్రీవేంకటేశ్వరాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి పూలంగీ సేవ, లక్ష పుష్పార్చన కమనీయంగా జరిపారు. ఉత్సవ మూర్తులకు ప్రత్యేకంగా అలంకరించి లక్ష పుష్పార్చన, పూలంగీ సేవ నిర్వహించారు. వేంకటేశ్వర భజన మండలి వారు భజనలు చేశారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని శ్రీవారి నామస్మరణ, పారాయణం జరిపారు. కార్యక్రమంలో అర్చకులు నరసింహాచారి, ఛైర్మన్ కిరణ్, ధర్మకర్తలు రమేష్, గోపాల్, శ్రీపతి, వెంకటేశ్వర్లు, సుకన్య, అశోక్, నర్సయ్య పాల్గొన్నారు.

**కోరుట్ల పట్టణం:** కోరుట్ల పట్టణంలో బుధవారం దీక్షాస్వామి మేడిపల్లి తహసీల్దారు వెంకటేశ్ గృహంలో అయ్యప్ప పడిపూజ ఘనంగా జరిపారు. అర్చకులు పాలెపు రాముశర్మ గణపతి, సుబ్రమణ్యస్వామి, అయ్యప్పస్వామిలకు అభిషేకాలు జరిపారు. 18 మెట్లకు జ్యోతులు వెలిగించి పడిపూజ నిర్వహించారు. స్వాముల భజనలు, అయ్యప్పనామస్మరణలతో ఈ ప్రాంతం మార్మోగింది. జిల్లా పాలనాధికారి డా.శరత్, సబ్ కలెక్టర్ ముషారఫ్ అలీ, కోరుట్ల, కథలాపూర్ తహసీల్దార్లు సత్యనారాయణ, మధులు పాల్గొని పూజలు చేశారు.



కోరుట్లలో పడిపూజలో పాల్గొన్న జిల్లాపాలనాధికారి శరత్

## రాజేశంగౌడ్ నియామకంపై ఉత్తర్వులు

**జగిత్యాల, న్యూస్‌టుడే:** తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్‌గా గొడిసెల రాజేశంగౌడ్‌ను నియమిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులను జారీచేసింది. రాజేశంగౌడ్ నియామకానికి గవర్నర్ నరసింహన్ ఆమోదించడంతో రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి వికాస్‌రాజ్ ఉత్తర్వులను వెలువరించారు. ఈ మేరకు గురువారం రాజపత్రం విడుదల కానుంది. రాజేశంగౌడ్ ఈ పదవిలో రెండు సంవత్సరాలపాటు కొనసాగుతారు.

# చొప్పదండి

## మధ్యాహ్న భోజన సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

**గంగాధర:** పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం తయారు చేసే సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని వంట కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి దాసరి బాబాయి, జిల్లా అధ్యక్షురాలు బుర్ర మంజుల కోరారు. గంగాధరలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ వంట కార్మికులకు జీతం పెంచాలని స్థానిక ఎంపీ వినోద్‌కుమార్ పార్లమెంట్ సమావేశాల్లో కోరడం సంతోషకరమన్నారు.



మాట్లాడుతున్న తెదేపా అధ్యక్షుడు రాజేశం

## భాజపా అభ్యర్థికి తెదేపా మద్దతు

**గంగాధర, న్యూస్‌టుడే:** గంగాధర ఎంపీటీసీ స్థానానికి భాజపా అభ్యర్థిగా పోటీ చేస్తున్న పెరుక శ్రవన్‌కుమార్‌కు తెదేపా పూర్తి మద్దతు ఇస్తుందని మండలాధ్యక్షుడు మల్కాపురం రాజేశం తెలిపారు. గంగాధరలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెరుక మల్లారెడ్డి మృతితో ఆయన కుటుంబ సభ్యులకు ఎన్నికల్లో మద్దతు ప్రకటించినట్లు చెప్పారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేసి నియోజకవర్గంలోని చెరువులను నింపాలని కోరారు. వరదకాలువకు తూములు నిర్మించాలన్నారు. ఖరీఫ్‌లో నష్టపోయిన పంటలకు పరిహారం అందజేసి రైతులను ఆదుకోవాలని కోరారు. కమలాపురం శ్రీపతి రావు, ఇప్పలపెల్లి మధు, వేణుగోపాల్, పర్శరాములు, పానుగంటి సత్యం, రాజేశం, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.



సీఐకి విరాళం అందజేస్తున్న దాబా నిర్వాహకులు

## సీసీ కెమేరాలకు విరాళం అందజేత

**చొప్పదండి పట్టణం:** మండలకేంద్రంలోని మర్లవాడలో మూడు దాబాల నిర్వాహకులు సీసీ కెమేరాల ఏర్పాటుకు రూ.70 వేల విరాళాన్ని సీఐ రమేశ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సీఐ రమేశ్ మాట్లాడుతూ నేరాల నియంత్రణకు సీసీ కెమేరాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. దాతలు మరింత మంది ముందుకు వచ్చి మరిన్ని సీసీ కెమేరాల ఏర్పాటుకు సహకరించాలని కోరారు. అనంతరం దాబాల నిర్వాహకులను అభినందించారు. ఎస్సై చంద్రశేఖర్, హెడ్‌కానిస్టేబుల్ రాజమౌళి, సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రీగార్డుల ఏర్పాటుకు విరాళం

**నమిలికొండ(కొడిమ్యాల):** నమిలికొండ గ్రామంలో బుధవారం వాటరింగ్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో హరితహారంలో భాగంగా నాటిన మొక్కలకు జడ్పీటీసీ సభ్యురాలు ప్రశాంతి, సర్పంచి వేముల పద్మజ నీళ్లు పోయడం, మొక్కలు నాటడం, నాటిన మొక్కలకు ట్రీగార్డులను ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. జడ్పీటీసీ సభ్యురాలు ప్రశాంతి మాట్లాడుతూ గ్రామంలోని మొక్కల సంరక్షణకు ట్రీగార్డుల ఏర్పాటుకు తనవంతుగా రూ.7వేలు, సర్పంచి వేముల పద్మజ రూ.10వేల చొప్పున విరాళంగా అందజేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సమావేశం నిర్వహించి గ్రామంలోని సమస్యలపై చర్చించారు. ఎంపీటీసీ సభ్యుడు వి.నాగరాజు, కో-ఆప్షన్ సభ్యుడు చాంద్‌పాష, గ్రామ ప్రత్యేకాధికారి రమేష్, ఉపాధిహామీ సాంకేతిక సహాయకుడు భువన్, నాయకులు వేముల శివప్రసాద్‌రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



ట్రీగార్డును అమర్చుతున్న జడ్పీటీసీ సభ్యురాలు, సర్పంచి

## నేడు ఉద్యోగ మేళా

**చొప్పదండి పట్టణం, న్యూస్‌టుడే:** నిరుద్యోగ యువతీ, యువకులకు హైదరాబాద్‌లోని డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీలో సేల్స్ మేనేజ్‌మెంట్ ట్రైనీగా 100 ఉద్యోగాలున్నాయని ఐకేపీ ఏపీఎం నర్మద తెలిపారు. 2017లో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న 18-20ఏళ్లలోపు వారు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తిగల వారు గురువారం పదో తరగతి మార్కుల ధ్రువపత్రం, రెండు ఫొటోలు, ఆధార్, ఓటరు గుర్తింపుకార్డులతో కరీంనగర్ స్వశక్తి కళాశాలలో హాజరుకావాలని కోరారు.

# అంత్యక్రియలకు తొలగనున్న అవస్థలు

### ☛ తుది దశకు వైకుంఠధామం పనులు ☛ త్వరలోనే ప్రారంభించేందుకు ఏర్పాట్లు

**కురిక్యాల (గంగాధర), న్యూస్‌టుడే:** ఎవరైనా చనిపోతే మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించడం తలకు మించిన భారమవుతోంది. చాలా గ్రామాల్లో ఇప్పటికీ సరైన శ్మశానవాటికలు లేక ఊరవతల లేదా సొంత భూముల్లో అంత్యక్రియలు చేసి వ్యవసాయ బావుల వద్దకు స్నానాలు చేయాల్సి వస్తోంది. సమయానికి విద్యుత్తు సరఫరా ఆగిపోతే ట్రాక్టర్ ట్యాంకర్లు ఏర్పాటు చేసి స్నానాలు చేయాల్సిన దుస్థితి. దుస్తులు కూడా మార్చుకోకుండానే తడి వస్త్రాలతోనే ఇళ్లకు వెళ్తున్నారు. ఈ సమస్యల నుంచి బయటపడేందుకు అంత్యక్రియలకు అవరోధం కలగకుండా ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో వైకుంఠధామాలు నిర్మించేందుకు నిధులు కేటాయిస్తోంది. ఇందులో భాగంగా గ్రామ శివారులోని ప్రభుత్వ స్థలంలో రూ.10 లక్షలతో మహిళలు, పురుషులకు వేరువేరుగా స్నానాల గదులు, సామాగ్రి గది, మృతదేహాలను ఖననం చేసేందుకు రెండు ప్లాట్‌ఫారాలు, హాలు నిర్మించేందుకు ప్రాధాన్యమిస్తున్నారు. ఇప్పటికే చొప్పదండి నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో వైకుంఠధామాల పనులు ప్రారంభం కాగా గంగాధర మండలం కురిక్యాలలో పనులు పూర్తయ్యాయి. జనవరి 5న ఎమ్మెల్యే శోభ, జిల్లా పాలనాధికారి సర్ఫరాజ్ అహ్మద్, డీఆర్డీవో పీడీ వెంకటేశ్వర్‌రావు వీటిని ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.



మృతదేహాల దహనానికి ప్లాట్‌ఫారాలు

### ఆరు నెలల్లో పూర్తి

కురిక్యాల గ్రామానికి మంజూరు చేసిన వైకుంఠధామం నిర్మాణ పనులు సర్పంచి నేరేళ్ల భూమగౌడ్ కేవలం ఆరు నెలల్లోనే పూర్తి చేయించి జిల్లాలోనే ఆదర్శంగా నిలిచారు. రూ.10 లక్షలు మంజూరు కాగా రూ.9 లక్షల విలువైన పనులు జరగ్గా మిగులు పనులు కూడా పూర్తి చేస్తున్నారు. మహిళలు, పురుషులకు వేర్వేరుగా స్నానాల గదులు, మరుగుదొడ్లు, సామాను నిల్వ గది, క్షవరాలు తీసేందుకు హాలు, మృతదేహాల దహనానికి ప్లాట్‌ఫారాలు నిర్మిస్తున్నారు. సౌరశక్తితో విద్యుత్తు వెలుగులకు రూ.లక్ష కేటాయించగా స్థానికంగా ఉన్న విద్యుత్తు లైన్ నుంచి కనెక్షన్ ఏర్పాటు చేశారు. అయితే స్నానాల గదులు రెండు మాత్రమే ఉండగా అదనంగా నల్లాలతో స్నానం చేసేందుకు ప్రత్యేకంగా పనులు చేస్తున్నారు. పిల్లర్ నిర్మించి ట్యాంకుతో నీటి వసతి కల్పించారు. పలుసార్లు జిల్లా పాలనాధికారి, డీఆర్డీవో పీడీ, ఎమ్మెల్యే శోభ, ఉపాధి హామీ సిబ్బంది సందర్శించి పనులను పర్యవేక్షించారు. కాగా మండలంలోని గట్టుబూత్కూర్, కాచిరెడ్డిపల్లి, నారాయణపూర్ గ్రామాల్లోనూ వైకుంఠధామాలకు నిధులు మంజూరు కాగా పనులు ప్రారంభించారు. కురిక్యాలలోని వైకుంఠధామాన్ని నియోజకవర్గంలోని ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు వచ్చి చూసి వెళ్లారు.



కురిక్యాలలో పూర్తయిన వైకుంఠధామం

### *ఊరందరికీ సౌకర్యం*

*– నేరేళ్ల భూమగౌడ్, సర్పంచి, కురిక్యాల*



మృతదేహాన్ని అంత్యక్రియలు చేసేందుకు పడ్డ ఇబ్బందులు ఇక తీరనున్నాయి. ఊరంతా సౌకర్యం కలిగింది. ఈ పనిలో నష్టం వచ్చినప్పటికీ సవాల్‌గా తీసుకుని పనులు పూర్తి చేయించాను. అదనంగా డబ్బులు వెచ్చించి నీటి వసతి, స్నానాలు చేసేందుకు వసతులు కల్పిస్తున్నాను. త్వరలోనే ఎమ్మెల్యే శోభ చేతుల మీదుగా పనులు ప్రారంభించేందుకు మిగులు పనులు పూర్తి చేస్తున్నాం. ఎవరైనా దాతలు సిమెంట్ బెంచీలు సమకూర్చితే వైకుంఠధామం వద్ద ఏర్పాటు చేస్తాం.

## స్వయం ఉపాధికి అండగా స్త్రీనిధి రుణాలు

**చొప్పదండి పట్టణం, న్యూస్‌టుడే:** మహిళల స్వయం సమృద్ధికి, స్వయం ఉపాధికి స్త్రీనిధి రుణాలు అండగా ఉంటున్నాయని స్త్రీనిధి రీజినల్ మేనేజర్ రవికుమార్ అన్నారు. బుధవారం స్థానిక ఐకేపీ కార్యాలయంలో గ్రామైక్య సంఘాల అధ్యక్షురాళ్లు, వీవోఏలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో ఈ ఏడాదికి గాను రూ.6 కోట్లు రుణాలుగా ఇవ్వనున్నట్లు తెలిపారు. రుణాలు తీసుకోవడంతో పాటు చెల్లింపులు సక్రమంగా ఉంటే మరిన్ని రుణాలు తీసుకునే అవకాశాలుంటాయని పేర్కొన్నారు. అనంతరం డీపీఎం రమణయ్య మాట్లాడుతూ ఐకేపీ సిబ్బంది కార్యకలపాలను సక్రమంగా నిర్వర్తించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలు, పింఛను యోజన తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం నర్మద, మండల సమాఖ్య అధ్యక్షురాలు సునీత, సీసీలు సదానందం, చంద్రనారాయణ, శ్రీనివాస్, లక్ష్మన్, పర్శరామ్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న స్త్రీనిధి ఆర్‌ఎం రవికుమార్

## లక్ష్యసాధనకు నిరంతరం శ్రమించాలి

**చొప్పదండి పట్టణం, న్యూస్‌టుడే:** విద్యార్థి దశలో ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానిని సాధించేందుకు నిరంతరం శ్రమించాలని వ్యక్తిత్వ వికాస నిపుణుడు రాంటెంకి ఓమాజీ అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని జడ్పీ బాలికల పాఠశాలలో వారధి సంస్థ, ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన వ్యక్తిత్వ వికాసం సదస్సులో పాల్గొని మాట్లాడారు. జీవితంలో ఎదురయ్యే ఒడిదొడుకులను ఎదుర్కోవడానికి ప్రతి విద్యార్థికి మానసిక ధృడత్వం చాలా అవసరమని సూచించారు. కార్యక్రమంలో సంస్థ వలంటీర్ రాజు, ప్రధానోపాధ్యాయురాలు మంజుశ్రీ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఓమాజీ

## ఉప ఎన్నికల్లో అభ్యర్థుల ప్రచారం

**గంగాధర, న్యూస్‌టుడే:** గంగాధర, ఆచంపల్లి గ్రామాల ఎంపీటీసీ స్థానాలకు ఈ నెల 11న ఎన్నికలు జరుగుతుండగా బుధవారం అభ్యర్థులతో పాటు వారి మద్ధతుదారులు ఎన్నికల ప్రచారం చేశారు. గంగాధరలో తెరాస అభ్యర్థి మడ్లపల్లి శ్రీనివాస్ తరపున ఎంపీపీ బాలగౌడ్, తెరాస మండలాధ్యక్షుడు బాపురెడ్డి, నాయకులు సత్తు కనకయ్య, రేండ్ల రాజిరెడ్డి, తదితరులు దుర్గమ్మ గడ్డ, షానగర్ వెళ్లే కాలనీ, ఇతర వాడల్లో ప్రచారం చేశారు. భాజపా అభ్యర్థి పెరుక శ్రవన్‌కుమార్ తన మద్ధతు దారులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఆచంపల్లిలో అభ్యర్థులు మనోహర్, రాంరెడ్డి, సతీష్, రాజశేఖర్, లక్ష్మయ్య ఎవరికీ వారే ప్రచారంలో తలమునకలయ్యారు.

## విద్యార్థులకు సమదుస్తుల పంపిణీ

**మల్యాల, న్యూస్‌టుడే:** ఓబులాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలల్లో చదివే విద్యార్థులకు బుధవారం ఎంపీడీవో మల్హోత్ర సమదుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు తిరుపతి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉపాధి హామీ పథకం కింద గొర్రెల పాక నిర్మాణ పనులను ఎంపీడీవో ప్రారంభించారు. మల్యాల మండలంలోని ఆయా గ్రామాల్లో గొల్ల, కుర్మలు తమ గొర్రెలను కాపాడుకోవడానికి అవసరమైన పాకలను నిర్మించుకోవడానికి ఉపాధి హామీ పథకం కింద ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని ఎంపీడీవో మల్హోత్ర తెలిపారు. ఒక్కో పాక నిర్మాణానికి ప్రభుత్వం రూ.50వేలు అందజేస్తుందని వివరించారు. స్థానిక నాయకులతో పాటు సాంకేతిక సహాయకులు జలపతిరెడ్డి, క్షేత్రసహాయకుడు రాజు పాల్గొన్నారు.

# చొప్పదండి

## చొప్పదండి ఎంపీడీవోగా కల్పన

**చొప్పదండి, న్యూస్‌టుడే:** చొప్పదండి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా జి. కల్పన బుధవారం విధుల్లో చేరారు. పెద్దపల్లికి చెందిన కల్పన గ్రూప్-1కు ఎంపిక కాగా ఈ మేరకు చొప్పదండి ఎంపీడీవోగా నియమించారు. దీంతో బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా ఉన్న అన్వర్‌హుస్సేన్ ఈవోపీఆర్డీగా విధులు నిర్వర్తించనున్నారు.



# సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**గంగాధర, న్యూస్‌టుడే:** చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను గంగాధరలో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఎస్సై స్వరూప్‌రాజ్, మండలాధ్యక్షుడు కొలెపాక స్వామి, ద్యావ శ్రీనివాస్ సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తాళ్ల శ్రీనివాస్, లంకదాసరి కనకయ్య, చిలుముల రాజయ్య, ద్యావ సంజీవ్, మల్లయ్య, లక్ష్మి, శంకర్, వినోద్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. కురిక్యాలలోని ప్రభుత్వ పాఠశాలలో బసపా జిల్లా ఇన్‌ఛార్జి నల్లాల రాజేందర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. గుంటుకు మధు, ద్యావ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఇదే పాఠశాలలో ఉపాధ్యాయులను సన్మానించారు. బూర్గుపల్లి పాఠశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్వేరోస్ సంస్థ ఆధ్వర్యంలోనూ జయంతి వేడుకలు జరుపుకొన్నారు.

**మల్యాల, న్యూస్‌టుడే:** సావిత్రిబాయి పూలే దేశంలోనే ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలిగా సేవలందించడంతోపాటు మహిళా హక్కుల కోసం ఉద్యమించిన గొప్ప సంఘ సంస్కర్త అని పలువురు ఉపాధ్యాయులు కొనియాడారు. బుధవారం మల్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ఎంపీటీసీ మంద సుజాత ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తాటిపల్లి ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలలో కూడా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**చొప్పదండి పట్టణం, న్యూస్‌టుడే:** మహిళల అభ్యున్నతికి సావిత్రబాయి పూలే సేవలు మరువలేనివని తహసీల్దార్ రాజయ్య అన్నారు. సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ (స్వేరోస్) మండల అధ్యక్షుడు వడ్లూరి తిరుపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పురుషులకు సమానంగా మహిళలకు అన్నిరంగాల్లో సమాన అవకాశాలు రావాలని పూలే ఆకాంక్షించారని గుర్తు చేశారు. అనంతరం మహిళ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ో ప్రధానోపాధ్యాయురాలు మంజుశ్రీ, ఎస్ఎంసీ అధ్యక్షుడు నూనె చందు, తెరాసయు మండల అధ్యక్షుడు మాచర్ల వినయ్, స్వేరోస్ మండల ఉపాధ్యక్షుడు కల్లెపెల్లి అరవింద్, పెద్దెల్లి లక్ష్మన్, అనిల్‌కుమార్, హరీష్, నరేశ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



మహిళ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న తహసీల్దార్



గంగాధరలో సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎస్సై, నాయకులు

### మహిళలకు రక్షణలో ప్రభుత్వాలు విఫలం

**గోపాల్‌రావుపేట (రామడుగు):** మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని శాతవాహన విశ్వవిద్యాలయం ఆచార్యురాలు సూరపల్లి సుజాత ఆరోపించారు. బుధవారం గోపాల్‌రావుపేట ప్రగతి కళాశాల మైదానంలో దళిత విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలోనే మొట్టమొదటి సారిగా అణగారిన వర్గాల అభ్యున్నతికి పోరాడి విద్యనందించిన మహనీయురాలు సావిత్రీబాయిపూలే అని కొనియాడారు. సావిత్రిబాయిపూలే దంపతుల కృషి వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు కొందరు సమాజంలో ఉన్నత స్థాయిలో ఉన్నారన్నారు. కార్యక్రమంలో చొప్పదండి సీఐ రమేష్, ఎస్సై నరేష్‌రెడ్డి, దళిత విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనకం వంశీ, సర్పంచి సత్యరాజ్‌వర్మ, శేఖర్‌రావు, రేణికుంట బాపురాజు, మచ్చరమేష్, లంక మల్లేశం, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

**కొడిమ్యాల, న్యూస్‌టుడే:** తిప్పాయిపల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సావిత్రీబాయి పూలే జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలుగా నిలిచి విద్యార్థులు బొక్కెన శ్రీజకు రూ. వెయ్యి, తూడి నాగమణికి రూ.500, దండు అఖిలకు రూ.250 చొప్పున తెరాస మండల ఉపాధ్యక్షుడు దుబ్బాక శ్రీనివాస్ నగదు బహుమతులను అందజేశారు. అంబేడ్కర్ సంఘ సభ్యులు నరేష్, అజయ్, సుధాకర్, ప్రేమ్‌కుమార్, విద్యాసాగర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### న్యాయ విద్యార్థుల సంఘ ఆధ్వర్యంలో

మండల కేంద్రంలోని మండల వనరుల భవనం ఆవరణలో న్యాయ విద్యార్థుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుడికందుల మహేష్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. మహేష్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే బాలిక విద్యకోసం ఎంతో కృషి చేశారని, ఎంతో మంది మహిళలకు ఆమె ఆదర్శంగా నిలిచారన్నారు. . భాజపా నాయకులు కె. అంజయ్య, బసపా మండలాధ్యక్షుడు బి. రమేష్, దుర్గయ్య, అధ్యాపకులు రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

### కస్తూరిబాలో సావిత్రిబాయిపూలే జయంతి

**రుక్మాపూర్(చొప్పదండి):** మండలంలోని రుక్మాపూర్ కస్తూరిబా విద్యాలయంలో భారతదేశ తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలె జయంతి వేడుకలను బుధవారం నిర్వహించారు. విద్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పూలె మహిళల అభ్యున్నతికి చేసిన సేవలను కొనియాడారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి వై. భార్గవి, అధ్యాపకులు కె. పద్మ, స్వరూప, అస్మఫర్వీన్, టి. స్వప్న, జి. స్వప్న, స్వప్న, విద్యార్థులు పాల్గొన్నారు.

### స్వేరోస్ ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో

పూడూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వేరోస్ ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఉపాధ్యాయులకు సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర పుస్తకాలు, విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు.




నివాళులు అర్పిస్తున్న మంగళపల్లి పాఠశాల విద్యార్థులు

## నిరంతర విద్యుత్ సరఫరాపై సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

**మల్యాల, న్యూస్‌టుడే:** వ్యవసాయ రంగానికి 24 గంటలపాటు విద్యుత్ సరఫరా చేయనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించిన నేపథ్యంలో బుధవారం మల్యాల మార్కెట్ యార్డులో పలువురు నాయకులు, హమాలీలు సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. తెరాస నాయకుడు యాదయ్య, మార్కెట్‌కమిటి ఉపాధ్యక్షుడు మధుసూదన్‌రావు, తెరాస నాయకులు జనగం శేఖర్, మల్యాల లింగయ్య, పోచంపెల్లి రాయమల్లు, లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు

**వెదిర (రామడుగు):** గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు సర్పంచి భార్గవి తెలిపారు. ఎస్డీఎఫ్ నిధులు రూ.11 లక్షలతో దళిత కాలనీలో నాలుగు సీసీ రోడ్లు నిర్మించనున్నట్లు ఆమె తెలిపారు.

## నేడు దేశరాజ్‌పల్లిలో ఎమ్మెల్యే ప్రర్యటన

**దేశరాజ్‌పల్లి (రామడుగు):** గ్రామంలో గురువారం ఎమ్మెల్యే శోభ పర్యటిస్తారని తెరాస మండల అధ్యక్షుడు కరుణాకర్ తెలిపారు. సీసీ రోడ్ల నిర్మాణాలకు భూమి పూజ చేస్తారని అన్నారు. కార్యకర్తలు తరలిరావాలని ఆయన కోరారు.

## వైద్యులను నియమించాలని వినతి

**రామడుగు:** గుండి, గోపాల్‌రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు వైద్యులను నియమించి సేవలు మెరుగుపరచాలని కోరుతూ తెదేపా నాయకులు బుధవారం పాలనాధికారి కార్యాలయ పరిపాలన అధికారి రవిందర్‌కు వినతి పత్రం అందజేశారు. సమీప 10 గ్రామాలకు కూడలిగా ప్రసూతి, కుటుంబ నియంత్రణ సేవలకు పేరున్న ఆస్పత్రిలో గత కొంతగాలంగా వైద్యుల సేవలు తాత్కాలికంగా మారుతున్నాయన్నారు. కింది స్థాయి సిబ్బంది స్థానికత, వారి పనితీరుపై విచారణ జరిపించాలని కోరారు. పూర్తిస్థాయి వైద్యులను నియమిస్తే ప్రజలకు ఆర్థిక భారం తగ్గుతుందని పేర్కొన్నారు. తెదేపా మండల అధ్యక్షుడు సుధాకర్, యామ కిశోర్, బండ అజయ్‌రెడ్డి, వెంకటేశంగౌడ్‌లు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎంపీపీ, నాయకులు

## ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం

**కురిక్యాల (గంగాధర), న్యూస్‌టుడే:** గంగాధర మండలం కురిక్యాల ప్రధాన రోడ్డు నుంచి వయా బొమ్మలమ్మ గుట్ట మీదుగా న్యాలకొండపల్లిలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాల, పందికుంట గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే బొడిగ శోభ రూ.2.77 కోట్లు మంజూరు చేశారని ఎంపీపీ దూలం బాలగౌడ్ తెలిపారు. ఈ మేరకు బొమ్మలమ్మ గుట్ట వద్ద ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. సర్పంచి నేరెళ్ల భూమగౌడ్, మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు రేండ్ల పద్మ, తెరాస మండలాధ్యక్షుడు గుజ్జుల బాపురెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు సత్తు కనకయ్య, మాజీ సర్పంచులు రేండ్ల రాజిరెడ్డి, కర్ర విద్యాసాగర్‌రెడ్డి, ఉప్పుల గంగాధర్, స్థానికులు పాల్గొన్నారు.

**రుక్మాపూర్(చొప్పదండి):** రుక్మాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ ఆవరణలో కొలిమికుంట సర్పంచి నెరుమట్ల మల్లేశం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బొడిగ శోభ చిత్రపటానికి బుధవారం క్షీరాభిషేకం చేశారు. సర్పంచి, తెరాస నియోజకవర్గ బాధ్యులు మునిగాల చందు మాట్లాడుతూ కొలిమికుంట రాష్ట్ర రహదారి నుంచి గురుకుల విద్యాలయం వరకు బీటీరోడ్డు నిర్మాణానికి రూ.1.55కోట్లు మంజూరయ్యాయని పేర్కొన్నారు. విద్యాలయానికి సరైన రోడ్డు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని తెలిపారు. రోడ్డు నిర్మాణం వల్ల వందలాది విద్యార్థులకు, వారి తల్లిదండ్రులు, అధ్యాపకులు, మల్లన్నపల్లి గ్రామస్థులు, రైతులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. రోడ్డు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు రైతులు, అధ్యాపకులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. విద్యాలయ ప్రధానాచార్యులు లింగయ్య, తెరాస మండలశాఖ అధ్యక్షులు మంద నర్సయ్య, నాయకులు దొంతిసారపు సంపత్, దూస రమేష్, నరేష్, స్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

## రిమాండ్‌కు తరలింపు

**చొప్పదండి, న్యూస్‌టుడే:** గుమ్లాపూర్‌లో ఓ వివాహితపై అత్యాచార యత్నం చేసిన ఇద్దరిని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ సీహెచ్. రమేశ్ తెలిపారు. గ్రామానికి చెందిన ఓ వివాహితపై గతేడాది అక్టోబర్ 30న అదే గ్రామానికి చెందిన కోలపూరి అజయ్, కోలపూరి సాగర్‌లు అత్యాచారానికి యత్నించారు. ఈ ఘటనపై డిసెంబర్ 31న ఠాణాలో ఫిర్యాదు రావడంతో విచారణ అనంతరం వారిని రిమాండ్‌కు తరలించామని పేర్కొన్నారు. ఎస్సై చంద్రశేఖర్, హెడ్‌కానిస్టేబుళ్లు రాజమౌళి, శంకరయ్య, రాజయ్య, మధుసూదన్, కానిస్టేబుల్లు సంతోష్, రమేశ్ పాల్గొన్నారు.

## వైకుంఠధామం పనులు ప్రారంభం

**నమిలికొండ (కొడిమ్యాల):** నమిలికొండ గ్రామశివారులో ఉపాధిహామీ పథకంలో భాగంగా నిర్మించనున్న వైకుంఠధామానికి మండల జడ్పీటీసీ సభ్యురాలు పునుగోటి ప్రశాంతి, సర్పంచి వేముల పద్మజ భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. జడ్పీటీసీ సభ్యురాలు ప్రశాంతి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం నుంచి రూ.9.50లక్షలు ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. వైకుంఠధామాల పనులు త్వరగా ప్రారంభించి పూర్తిచేయాలని సూచించారు. ఎంపీటీసీ సభ్యుడు వి. నాగరాజు, పంచాయతీరాజ్ ఏఈ రమేష్, ఉపాధిహామీ సాంకేతిక సహాయకుడు భువన్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సీసీ కెమేరాల ఏర్పాటుకు సహకరించాలి

**చొప్పదండి, న్యూస్‌టుడే:** మండలంలోని సీసీ కెమేరాల ఏర్పాటుకు సహకరించాలని సీఐ రమేశ్ అన్నారు. బుధవారం మండలంలోని వెదురుగట్టలో గ్రామస్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలీస్ కమిషనర్ కమలాసన్‌రెడ్డి ఆధ్వర్యంలో కమిషనరేట్ పరిధిలోని అన్ని గ్రామాల్లో సీసీ కెమేరాల ఏర్పాటుకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామస్థుల నుంచి మంచి స్పందన రావడం హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో 12 సీసీ కెమేరాల ఏర్పాటుకు సహకరిస్తామని గ్రామస్థులు హామీ ఇచ్చినట్లు సీఐ తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై చంద్రశేఖర్, సర్పంచి పంతంగి ప్రభాకర్, ఎంపీటీసీ సభ్యుడు శ్యామ్, మాజీ సర్పంచులు గుడిపాటి వెంకట్‌రమణారెడ్డి, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ రమేశ్

### గోలిరామయ్యపల్లిలో సీసీ కెమేరాల ఏర్పాటు

**గోలిరామయ్యపల్లి (రామడుగు):** గ్రామంలో సీసీ కెమేరాల ఏర్పాటుకు కృషిచేస్తానని సర్పంచి ఉప్పు రాధమ్మ అన్నారు. బుధవారం పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఆమె అధ్యక్షతన గ్రామ సభ జరిగింది. గ్రామంలోని శుద్ధజల కేంద్రం మరమ్మతులు, రోడ్లపై గుంతల పూడ్చివేతకు చర్యలు చేపడతామన్నారు. మోతె వంతెన వద్ద తవ్వకాల మూలంగా ఆర్టీసీ బస్సుల రాకపోకలు నిలిచిపోవడంతో మూడు గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. డిపో మేనేజరు దృష్టికి తీసుకెళ్లి రాకపోకలు పునరుద్ధరించేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు మునయ్య, ఉప సర్పంచి అశోక్, ఆర్ లక్ష్మణ్, వీఆర్వో నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 7న రాష్ట్ర స్థాయి విద్యా సదస్సు

**పెగడపల్లి :** ఈ నెల 7న తెలంగాణ మోడల్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని భారతీయ విద్యాభవన్‌లో రాష్ట్ర స్థాయి విద్యాసదస్సు నిర్వహిస్తున్నట్లు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ ఆసిఫ్ అలీ, జిల్లా ఉపాధ్యక్షుడు ప్రేమ్‌సాగర్ ఓ ప్రకటనలో తెలిపారు. సదస్సుకు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# ధర్మపురి

## నేడు వికలాంగులకు రాయితీ బస్సు పాసుల పంపిణీ

**ధర్మపురి, న్యూస్‌టుడే:** ధర్మపురి గ్రామ పంచాయతీ వద్ద గురువారం ఉదయం 9 గంటల నుంచి దివ్యాంగులకు రాయితీ బస్సు పాసులను పంపిణీ చేస్తున్నట్లు జగిత్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ హన్మంతరావు తెలిపారు. నియోజకవర్గంలోని వికలాంగులు ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కోరారు. ప్రధానంగా దివ్యాంగుల ధ్రువీకరణ పత్రం, ఆధార్‌కార్డు, ఫొటోతో హాజరు కావాలని, దీనికి రూ.50 ఫీజు చెల్లించాల్సి ఉంటుదన్నారు.



# ఆధార్‌తో పారదర్శకతకు పెద్దపీట

### ఈ పోస్ యంత్రాలతో ఎరువుల విక్రయం ● అక్రమాలకు అడ్డుకట్ట పడతాయంటున్న వ్యవసాయ అధికారులు

**ఈ ఏడాది జనవరి 1 నుంచి ఎరువుల అమ్మకాలకు ఆధార్‌ను అనుసంధానిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ-పోస్ విధానం ద్వారానే ఎరువులను విక్రయించనున్నారు. దీంతో ఎరువులు కొనాలనుకునే రైతులు విధిగా ఆధార్ నెంబరుతో దుకాణానికి వెళ్లాల్సిందే. దీనివల్ల ఎరువుల కొనుగోలు, అమ్మకాల్లో అక్రమాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు కృత్రిమ కొరత, ధరల పెంపు వంటి చర్యలను నిరోధించడానికి అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో కొత్త విధానంపై నియోజకవర్గంలోని మండల వ్యవసాయాధికారులతో 'న్యూస్‌టుడే' ముఖాముఖి నిర్వహించింది. –న్యూస్‌టుడే, వెల్గటూరు, ధర్మారం, ధర్మపురి గ్రామీణం, పెగడపల్లి, గొల్లపల్లి.**



### ఇదీ ప్రశ్నావళి

1. మండలంలో ఎన్ని ఎరువుల దుకాణాలకు ఈ-పోస్ యంత్రాలు కేటాయించారు? గ్రామీణ ప్రాంతాల్లో అంతర్జాల సేవల లోపం వల్ల పని చేయకుంటే ప్రత్యామ్నాయ చర్యలేమిటి?
2. రబీలో ఎంత విస్తీర్ణంలో పంటలు సాగవుతున్నాయి. ఎంత మేరకు ఎరువుల వినియోగం అవసరమని అంచనా వేశారు?
3. భూసార పరీక్ష కేంద్రాలు ఎన్ని ఉన్నాయి. ఇప్పటివరకు ఎన్ని పరీక్షలు నిర్వహించారు? ఏయే ఎరువులు ఎంత అవసరమని నిర్ధరించారు?

### సంపూర్ణ పారదర్శకత -జ్యోతిర్మయి, ధర్మపురి, బుగ్గారం



1. ధర్మపురి మండలంలో 23 దుకాణాలకు గాను 18 దుకాణాలకు, బుగ్గారం మండలంలో 6 దుకాణాలకు గాను 3 దుకాణాలకు ఈ పోస్ యంత్రాలు కేటాయించాం. అందుబాటులో ఉన్న నెట్‌వర్క్‌తో అంతర్జాల సేవలు వినియోగించుకునేలా ఏర్పాటు చేశాం.
2. బుగ్గారం మండలంలో 180 హెక్టార్లలో వరి, 892 హెక్టార్లలో మొక్కజొన్న, 89 హెక్టార్లలో పెసర, ధర్మపురి మండలంలో 210 హెక్టార్లలో వరి, 42 హెక్టార్లలో మొక్కజొన్న, 17 హెక్టార్లలో పెసర పంటలు సాగవుతున్నాయి. ఈ మేరకు అవసరమైన అన్ని రకాల ఎరువులు అంచనా వేసి అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాం.
3. భూసార పరీక్షా కేంద్రాలు ధర్మపురిలో 3, బుగ్గారంలో 2 ఉన్నాయి. 60 నమూనాలు సేకరించాం. వీటి ఫలితాలను అంతర్జాలంలో నమోదు చేయాల్సి ఉంది.

### 17 దుకాణాలకు యంత్రాలు కేటాయించాం -కరుణ, గొల్లపల్లి

1. మండలంలో మొత్తం 20 ఎరువుల దుకాణాలుండగా 17 దుకాణాలకు ఈ పోస్ యంత్రాలు కేటాయించాం. యంత్రాలలో సమస్య తలెత్తితే సంబంధిత కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తాం.
2. రబీలో వరి 4200 హెక్టార్లు, మొక్కజొన్న 1500 హెక్టార్లు, పప్పు దినుసులు 1200 హెక్టార్లు, నూనెగింజలు 500 హెక్టార్లు, కూరగాయలు 100 హెక్టార్లు సాగవుతున్నాయి. వాటికి ఎరువులు యూరియా 4200 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 4000 మెట్రిక్ టన్నులు, డీఏపీ 2000 మెట్రిక్ టన్నులు, పొటాష్ 1000 మెట్రిక్ టన్నులు అవసరమని అంచనా వేశాం. ప్రస్తుతం ఎరువుల కొరత లేదు.
3. గొల్లపల్లి మండలంలో మూడు భూసార పరీక్ష కేంద్రాలున్నాయి. రాఘవపట్నం, గొల్లపల్లి, ఇబ్రహీంనగర్ కేంద్రాల పరిధిలోని ఇప్పటివరకు 40 పరీక్షలు చేశాం, 550 నమూనాలు ల్యాబ్‌కు పంపించాం. ఎరువులు యూరియా 4200 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 4000 మెట్రిక్ టన్నులు, డీఏపీ 2000 మెట్రిక్ టన్నులు, పొటాష్ 1000 మెట్రిక్ టన్నులు అవసరమని అంచనా వేశాం.

### అవసరానికి సరిపడా నిల్వలు -బి.సత్యం, వెల్గటూరు



1. వెల్గటూరు మండలంలో రిటైల్ డీలర్లు 12 మంది, ప్రాథమిక సహకార సంఘాలు-2, డీసీఎంఎస్ ద్వారా 1 చొప్పున 15 కొనుగోలు కేంద్రాలున్నాయి. వీటిలో నాలుగు దుకాణాలకు ఈ-పోస్ యంత్రాలు కేటాయించాం. గ్రామీణ ప్రాంతాల్లో నెట్‌వర్క్ అందుబాటులో ఉన్న సిమ్‌కార్డుల ద్వారానే యంత్రాలు పని చేసేలా ప్రత్యేక చర్యలు చేపట్టాం. ఒకవేళ వీటి ద్వారా అందుబాటులో లేకుంటే వైఫై ద్వారా పని చేసేలా చర్యలు చేపట్టాం.
2. రబీలో వరి-160 హెక్టార్లు, మొక్కజొన్న-310 హెక్టార్లు, పెసర-95 హెక్టార్లు, మినుము-45 హెక్టార్లు, వేరుశనగ-95 హెక్టార్ల చొప్పున సాగవుతుంది. వీటికి సరిపడా ఎరువులను అంచనా వేశాం. దుకాణాలు, సహకార సంఘాల్లో ఎరువులు అందుబాటులో ఉండేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం.
3. ప్రతి వ్యవసాయ విస్తరణాధికారి క్లస్టర్ పరిధిలో మినీ భూసార పరీక్షా కేంద్రాలు ఒక్కొక్కటి చొప్పున 4 కేంద్రాలు అందుబాటులో ఉన్నాయి. ప్రతి కేంద్రానికి 150 నమూనాల చొప్పున కేటాయించాము. మిగతా వాటిని కరీంనగర్ భూసార పరీక్షా కేంద్రానికి పంపించాం.

### నాలుగు కిట్ల ద్వారా భూసార పరీక్షలు

-సాయిశంతన్‌కుమార్, ధర్మారం



1. మండలంలో 19 ఎరువుల దుకాణాలున్నాయి. అన్నింటికీ ఈ-పోస్ యంత్రాలు పంపిణీ చేశాం. ఇప్పటికే పరీక్షించి చూశాం. యంత్రం మొరాయిస్తే సమాచారం ఎవరికి ఇవ్వాలో డీలర్లకు అవగాహన కల్పించాం. ఇందులో ఇబ్బందులేమీ లేవు.
2. రబీలో వరి మినహా ఇతర పంటలకు ఎరువులు పెద్దగా అవసరం లేదు. 12,000 నుంచి 14,000 ఎకరాల్లో వరి సాగవుతుందని అంచనా వేశాం. అవసరం మేరకు నిల్వలున్నాయి. ఎరువులకు ఎలాంటి కొరత లేదు.
3. మండలానికి ఆరు భూసార పరీక్షల కిట్లు కేటాయించారు. ఓ ఏఈవో పోస్టు ఖాళీగా ఉంది. గ్రామాల్లో భూసార పరీక్షలు చేపట్టేందుకు అవసరమైన మౌలిక వసతులు లేకపోవడంతో ధర్మారంలోనే నాలుగు కిట్ల ద్వారా పరీక్షలు చేస్తున్నాం. 1560 మట్టి నమూనాలు పరీక్షించాలని లక్ష్యం పెట్టుకున్నాం. ఇప్పటికే 50 నమూనాలను పరీక్షించి ఫలితాలను రైతులకు అందించాం. 900 నమూనాలను ధర్మారంలోనే కిట్ల ద్వారా పరీక్షిస్తాం. మిగతా 660 నమూనాలను కరీంనగర్‌లోని ప్రయోగశాలకు పంపిస్తాం.

### అందుబాటులో కంపెనీ ప్రతినిధులు -కరుణ, పెగడపల్లి



1. మండలంలో 7 దుకాణాలు, రెండు వ్యవసాయ సహకార సంఘాల ద్వారా ఎరువుల అమ్మకాలు జరుగుతుండగా, 5 దుకాణాలకు, రెండు సహకార సంఘాలకు ఈ-పోస్ యంత్రాలను సమకూర్చాం. ఏమైనా సాంకేతిక సమస్యలు వస్తే సదరు కంపెనీ ప్రతినిధులు పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నారు.
2. మండలంలో 8 వేల హెక్టార్ల సాగుభూమి ఉంది. ఇందులో ఈ సీజనులో వరి 4800, మొక్కజొన్న 1800, వేరుశనగ 200, కూరగాయలు 200, పప్పు దినుసులు 1000 హెక్టార్లలో సాగవుతుందని అంచనా వేస్తున్నాం. ఈ పంటల కోసం 4000 మెట్రిక్ టన్నుల యూరియా, వెయ్యి మెట్రిక్ టన్నుల పొటాష్, నాలుగు వేల మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు, 2000 టన్నుల డీఏపీ అవసరం అవుతుందని నివేదిక పంపించాము. ఎరువుల సమస్య ఉండదని భావిస్తున్నాం.
3. మండలంలో నాలుగు భూసార పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసి 160 మట్టి నమూనాలను పరీక్షించాం. కరీంనగర్ భూసార పరీక్ష కేంద్రానికి 950 నమూనాలు పంపించాము. వ్యవసాయ కార్యాలయంలో నీరు, విద్యుత్, గది సౌకర్యం సరిగ్గా లేకపోవడంతో స్థానికంగా భూసార పరీక్షలు పూర్తి స్థాయిలో జరగడం లేదు.

## చలో హైదరాబాద్ కరపత్రాల ఆవిష్కరణ

**లక్ష్మీపూర్(గొల్లపల్లి):** ఈ నెల 7న నిర్వహిస్తున్న రజకుల చలో హైదరాబాద్ కరపత్రాలను బుధవారం లక్ష్మీపూర్ గ్రామంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి వనపర్తి రాజేందర్ మాట్లాడుతూ రజక కులస్థులు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రజక సంఘం యువజన అధ్యక్షులు రాగల గణేష్, ఉపాధ్యక్షులు ఎనగందుల చంద్రమౌళి, కొండయ్య, వెంకటేశ్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల నైపుణ్యాల పరిశీలన



రికార్డులు పరిశీలిస్తున్న పరిశీలన బృందం

**ధర్మారం, న్యూస్‌టుడే:** ఆగస్టు నుంచి మూడు నెలల పాటు నిర్వహించిన చదవడం, రాయడం, గణిత నైపుణ్యాలపై విద్యార్థులకు నిర్వహించిన ప్రత్యేక శిక్షణలో విద్యార్థులు ఏ మేరకు నైపుణ్యాలను మెరుగుపరచుకున్నారనే అంశంపై రాష్ట్ర పరిశీలకుడు కటుకోజ్వల మనోహరాచారి బుధవారం ధర్మారం మండలంలోని వివిధ పాఠశాలలను పరిశీలించారు. విద్యార్థులను ప్రశ్నలు అడిగి అంచనా వేశారు. ఉపాధ్యాయులు నమోదు చేసిన ప్రగతి వివరాల రికార్డులను పరిశీలించారు. దొంగతుర్తి, ప్రకాష్‌నగర్ ప్రాథమిక పాఠశాలలు, నందిమేడారం ఉన్నత పాఠశాల, కేజీబీవీలను పరిశీలించారు. ఆయన వెంట రిసోర్సు పర్సన్లు నూతి మల్లన్న, జి.సంపత్‌రావు, అయిలయ్య ఉన్నారు. ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి, వేణుగోపాలచార్య, ఉమర్‌అలీ, విజయలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అభివృద్ధితోనే బంగారు తెలంగాణ సాకారం

### ప్రభుత్వ చీఫ్‌విప్ ఈశ్వర్

**గొల్లపల్లి, న్యూస్‌టుడే:** రాష్ట్రం ఏర్పడిన తరువాత అధికారంలోకి వచ్చిన తెరాస ప్రభుత్వం అనేక అభివృద్ధి పథకాలు అమలు చేస్తూ బంగారు తెలంగాణ దిశగా తీసుకెళ్తోందని ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. బుధవారం ఆయన గొల్లపల్లి మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. చిల్వాకోడూర్ గ్రామ సర్పంచి దాసరి మల్లవ్వ, ఉపసర్పంచి, గుంజపడుగు గ్రామ సర్పంచి కస్తూరి రాజు, పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు తెరాసలో చేరారు. చీఫ్‌విప్ ఈశ్వర్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎస్టీపీసీ నిధులతో దట్నూర్, చిల్వాకోడూర్, రాపల్లి, లొత్తునూర్, వెన్గుమట్ల, ఇబ్రహీంనగర్, గుంజపడుగు గ్రామాల్లో నిర్మిస్తున్న బస్‌షెల్టర్ల నిర్మాణానికి చీఫ్‌విప్ శంకుస్థాపన చేశారు. రాఘవపట్నం గ్రామంలో నిర్వహిస్తున్న ఎల్లమ్మ పట్నాలకు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం తెరాస జెండాను ఆవిష్కరించారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని నిర్మిస్తున్న శ్మశానవాటిక నిర్మాణం పనులను పరిశీలించారు. గుంజపడుగు గ్రామంలో మిషన్ భగీరథ ట్యాంకు నిర్మాణానికి భూమిపూజ, బేడ బుడగ జంగాల కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన చేశారు. లొత్తునూర్ గ్రామానికి ఎస్సారెస్పీ నీటిని అందించే డి63 కాలువను పరిశీలించారు. అనంతరం గొల్లపల్లిలో కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెరాస మండల అధ్యక్షులు ఎల్లాల రవీందర్‌రెడ్డి, నాయకులు కాంపెల్లి హన్మండ్లు, జలెందర్, ముస్కు లింగారెడ్డి, గంగాధర్, వివిధ గ్రామాల సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్

# ధర్మపురి

## వైకుంఠధామం పనుల పరిశీలన

**కీచులాటపల్లి(పెగడపల్లి):** కీచులాటపల్లిలో నిర్మిస్తున్న వైకుంఠధామం పనులను ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు, ఉపాధిహామీ సిబ్బంది బుధవారం పరిశీలించారు. ఉపాధిహామీ నిధులు రూ.10 లక్షలతో జరుగుతున్న నిర్మాణం కొంతకాలంగా చురుగ్గా జరుగుతుండటంతో త్వరలోనే వినియోగంలోకి రానుందని సిబ్బంది పేర్కొన్నారు. ఆయన వెంట సంకేతిక సహాయకులు రాజేశం, సర్పంచి స్వప్న, నాయకులు ఆనంద్ తదితరులున్నారు.



# సమన్వయంతో పని చేస్తేనే అభివృద్ధి

## మండల పరిషత్ సమావేశంలో ఎంపీపీ మమత ● ధర్మపురిలో నీటి సమస్యపై సభ్యుల ఆగ్రహం

**ధర్మపురి గ్రామీణం, న్యూస్‌టుడే:** అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులతో కలసి సమన్వయంగా పని చేయాలని ఎంపీపీ కొండపల్లి మమత అధికారులకు సూచించారు. బుధవారం నిర్వహించిన ధర్మపురి మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామాలకు అధికారులు పర్యవేక్షణకు వెళ్లినప్పుడు స్థానిక ప్రజాప్రతినిధులకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. సాధారణ సమావేశానికి సంబంధించి రూపొందించిన ఎజెండా అంశాలను ఎప్పటికప్పుడు కొత్తగా తయారు చేయాలన్నారు. సమావేశంలో చర్చించిన పలు సమస్యలపై తీర్మానాలు చేశామన్నారు. అన్ని శాఖల అధికారులు ఆయా శాఖలకు సంబంధించిన పని విషయంలో నిరంతరం పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో జడ్పీటీసీ సభ్యురాలు బాదినేని రాజమణి, మండల పరిషత్ పర్యవేక్షకురాలు రాణి, ఎస్ఆర్ఎస్పీ డీఈ ఛక్రూ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### సమావేశంలో చర్చించిన అంశాలు

● ధర్మపురి ప్రభుత్వ ఆస్పత్రిలో ప్లేట్‌లెట్ యంత్రం పని చేయడం లేదని మూడు నెలల క్రితం ఇదే సమావేశంలో చర్చించినప్పటికీ ఇప్పటికి సమస్యను పరిష్కరించలేదని ఎంపీటీసీ సభ్యులు స్థంబంకాడి రమేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో చర్చించిన సమస్యలు నెలల తరబడి పరిష్కారం కాకపోతే సమావేశమెందుకన్నారు. నేరెల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, ఉప కేంద్రంలో సేవలు అందేలా చూడాలని నేరెల్ల ఎంపీటీసీ సభ్యుడు ఇంద్రాల మల్లేశం కోరారు.

● ధర్మపురి పంచాయతీలోని నాలుగో వార్డు ఉర్దూ మాధ్యమం పాఠశాలను ఇతర చోటికి మార్చడంతో పాఠశాల ఉందో లేదో తెలియని పరిస్థితి నెలకొందని కోఆప్షన్ సభ్యుడు ఆసిఫ్ ప్రశ్నించారు. ఉపాధ్యాయుడు సెలవుపై వెళ్తే మరో ఉపాధ్యాయుడిని ఎందుకు నియమించడం లేదన్నారు. పాఠశాలను ఒక చోట నుంచి మరో చోటకు మార్చడానికి గల కారణాలను తెలుపాలని డిమాండ్ చేశారు. బుగ్గారంలో షాదిఖానా నిర్మాణానికి సత్వరమే భూమిని చూపించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

● ధర్మపురిలో ఉన్న ఇనుప స్తంభాలు, ఇళ్ల మీదుగా వేలాడుతున్న విద్యుత్తు తీగల సమస్యలపై ఎంపీటీసీ సభ్యులు సంగనభట్ల దినేష్ అధికారులను ప్రశ్నించగా తొందర్లోనే సమస్యను పరిష్కారిస్తామని విద్యుత్తుశాఖాధికారులు తెలిపారు.

● ఆరు రోజులుగా ధర్మపురిలో నల్లా నీరు రావడం లేదని తలాపున గోదావరి ఉన్నప్పటికి నీళ్లు లేని పరిస్థితి ఉందని ఎంపీటీసీ సభ్యులు రమేశ్, దినేష్ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారిని నిలదీశారు. ఫిల్టర్‌బెడ్ నుంచి నీటి నిర్వహణ సరిగా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్‌ను రద్దు చేసేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం తీర్మానం చేయాలని సర్పంచి సత్తమ్మ, ఎంపీటీసీ సభ్యులు ఎంపీపీని కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ మమత

● వసతిగృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, సరిగా పర్యవేక్షణ చేయాలని సర్పంచి సత్తమ్మ, వైస్ ఎంపీపీ అయ్యోరు రాజేష్ వసతిగృహ అధికారులను కోరారు. ఇటీవల ఓ వసతిగృహంలో జరిగిన భోజన విషయంలో వారిద్దరు ఆగ్రహం వ్యక్తం చేశారు.

● నేరెల్ల సెక్షన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో వేటగాళ్లు విద్యుత్తు తీగలను అమర్చుతూ వన్య ప్రాణులను వేటాడుతున్నప్పటికి నాలుగు సంవత్సరాల వ్యవధిలో ఎన్ని కేసులు నమోదు చేశారని నేరెల్ల ఎంపీటీసీ సభ్యులు ఇంద్రాల మల్లేశం సెక్షన్ ఆధికారి బాపిరాజును ప్రశ్నించారు. వన్యప్రాణులను హతమార్చుతున్న వారిపై కేసులు నమోదు చేయాలన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్

**గొల్లపల్లి, న్యూస్‌టుడే:** ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ చేపట్టిన దీక్షను భగ్నం చేస్తూ ఆయనను అక్రమంగా అరెస్టు చేశారని బుధవారం గొల్లపల్లి తహసీల్దారు కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్, ఎమ్మెఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దారు సుమకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ముల్కాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్న మంద క్రిష్ణ మాదిగను అరెస్టు చేయడం సరి కాదన్నారు. కేసులు ఎత్తివేసి పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టేలా చర్యలు తీసుకోవడంతో పాటు అఖిలపక్షాన్ని దిల్లీకి తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెఎస్ఎఫ్ మండల అధ్యక్షులు మద్దూరి అనిల్, ఉపాధ్యక్షులు చెవులమద్ది శేఖర్, నవీన్, విజయ్, వినేష్, వినోద్, తిరుపతి, శ్రీకాంత్, మహేస్, పవన్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థులకు సామగ్రి పంపిణీ

**నక్కలపేట(ధర్మపురి గ్రామీణం):** నక్కలపేట ప్రాథమిక పాఠశాలలోని 15 మంది విద్యార్థులకు, అంగన్‌వాడీ కేంద్రంలోని 30 మంది చిన్నారులకు గ్రామానికి చెందిన వేముల రవీందర్ బుధవారం బ్యాగ్‌లు, టిఫిన్‌బాక్స్‌లు, వాటర్ బాటిళ్లను అందజేశారు. స్వంత గ్రామం మీద మమకారంతో విద్యార్థులకు బ్యాగులు, ఇతర సామగ్రి పంపిణీ చేయడం అభినందనీయమని గ్రామస్థులు కొనియాడారు. సర్పంచి మొగిలి లక్ష్మీ, ఎంపీటీసీ సభ్యులు భూమయ్య, ప్రధానోపాధ్యాయులు మాదాసు దివాకర్ యాదవ్, ఉపాధ్యాయులు కాశెట్టి శ్రీనివాస్, చల్ల జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారం ఎంపీడీవోగా రాధ



**ధర్మారం, న్యూస్‌టుడే:** ధర్మారం ఎంపీడీవోగా గంభీరం రాధను నియమిస్తూ జిల్లా పరిషత్తు కార్యనిర్వాహణ అధికారిణి పద్మజారాణి ఉత్తర్వులు జారీ చేశారు. ఆమె స్వస్థలం కరీంనగర్. చొప్పదండి మండలం రుక్మాపురం గురుకులంలో అధ్యాపకురాలిగా పనిచేసిన రాధ 2016లో గ్రూప్-1 పరీక్షలు రాసి ఎంపీడీవోగా నియమితులయ్యారు. ఈ మేరకు ఆమెను ధర్మారం మండలానికి కేటాయిస్తూ జడ్పీసీఈవో ఉత్తర్వులు జారీచేశారు. బుధవారం విధుల్లో చేరేందుకు ఆమె ధర్మారం వచ్చారు. ఎంపీపీ మల్లేశ్వరి అందుబాటులో లేకపోవడంతో గురువారం చేరే అవకాశం ఉంది. 2013 నుంచి ధర్మారంలో ఇన్‌ఛార్జి ఎంపీడీవోల పాలనే సాగుతోంది. ప్రస్తుతం సుల్తానాబాద్ ఈవోపీఆర్డీ చంద్రప్రకాష్ ఎంపీడీవో, ఈవోపీఆర్డీగా పూర్తి స్థాయి అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. మరోవైపు కార్యాలయంలోనూ తగినంత సిబ్బంది లేరు. తాజాగా రెగ్యులర్ ఎంపీడీవోను కేటాయించడంతో మండలంలో అభివృద్ధి కార్యక్రమాల అమలు వేగం పుంజుకోనుంది.

## సంఘాలు-కార్యవర్గాలు

**కొత్తపేట(వెల్గటూరు):** కొత్తపేట మాల సంక్షేమ సంఘం అధ్యక్షునిగా ఎంపీటీసీ సభ్యులు కోడి గంగయ్య అయిదో సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా తరాల్ల అశోక్, కోశాధికారిగా ఆసాది తిరుపతి, కార్యవర్గ సభ్యులుగా జక్కుల బాబు, గోపాల రాజయ్య, తరాల్ల శేఖర్, నంబులాద్రి, కోడి రాజు, గోపాల మొగిలి, ఎనగంటి రాజయ్య, బండ రాజయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

**వెల్గటూరు:** తెలంగాణ ఎరుకల విద్యార్థి, యువజన సంఘం వెల్గటూరు మండల అధ్యక్షుడిగా కుతాడి నాగరాజు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు కెమసారం తిరుపతి నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు.

## పాతగూడూరులో గ్రామసభ

**పాతగూడూరు(వెల్గటూరు):** పాతగూడూరులో బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు అభివృద్ధి పనులు, పథకాలపై చర్చించారు. ఆదాయ, వ్యయాలు, పలు అంశాలపై తీర్మానాలు చేశారు. సర్పంచి కొంగల చంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన గ్రామసభలో వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



ధర్మపురిలో సావిత్రిబాయి జయంతి వేడుకల్లో తహసీల్దారు నవీన్



గొల్లపల్లిలో జాగృతి ఆధ్వర్యంలో ఉపాధ్యాయినులకు సన్మానం

# సావిత్రిబాయి జయంతి వేడుకలు

**ధర్మపురి, న్యూస్‌టుడే:** సామాజికవేత్త సావిత్రిపూలే జయంతి వేడుకలను బుధవారం నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ధర్మపురిలో డెమోక్రటిక్ ఫోరం జిల్లా కన్వీనర్ కూర్మాచలం ఉమామహేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తహసీల్దార్ నవీన్‌కుమార్ మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయమన్నారు. పారపల్లి రాజమల్లయ్య, కట్ట భువనేశ్వర్, పాల గణేష్, ప్రిన్సిపల్ అయ్యోరి సత్యనారాయణ, కవి, రాధ, నరేష్, రంజిత్, రణధీర్ పాల్గొన్నారు. ధర్మపురి కస్తూర్బాగాంధీ విద్యాలయంలో తెలంగాణ మాదిగ ఐకాస ఆధ్వర్యంలో బుధవారం వేడుకలు నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్షులు మెడపట్ల దుబ్బయ్య, ఎస్‌వో ఆర్‌శ్రీలత, పురుషోత్తం, శేఖర్, తార, రజని, శ్రీకాంత్, వజేందర్‌లు పాల్గొన్నారు.

**ధర్మారం, న్యూస్‌టుడే:** సావిత్రీబాయీ పూలే జయంతిని బుధవారం ధర్మారంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమే గొప్పదనాన్ని విద్యార్థులకు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సల్వాజీ మాధవరావు వివరించారు. అభిజిత్, మహేష్, గణేష్, స్వాతి, జమున, మానస తదితరులు పాల్గొన్నారు. సాయిమణికంఠ పాఠశాలలోనూ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కేకుకోసి మిఠాయిలు పంపిణీచేశారు. సావిత్రీబాయి జీవిత విశేషాలను ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి విద్యార్థులకు వివరించారు.

**గొల్లపల్లి:** తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో గొల్లపల్లిలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలో పని చేస్తున్న ఉపాధ్యాయినులను సన్మానించారు. బీసీ విద్యార్థి సంఘం, పద్మశాలీ సేవా సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయికి నివాళులర్పించారు. మల్లన్నపేట ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు,



ఎండపల్లి పాఠశాలలో సావిత్రిబాయి జయంతి వేడుకలు

విద్యార్థులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాగృతి సభ్యులు సిరంగి సంతోష్, తొగిటి గణపతి, కొమ్ము శ్రీనివాస్, జంగిలి వెంకటేష్, పద్మశాలీ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

**పెగడపల్లి:** పెగడపల్లి కస్తూర్బా బాలికల విద్యాలయం, నామాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. నామాపూర్‌లో ఈవోపీఆర్డీ జయశీల, ప్రధానోపాధ్యాయులు మల్లిఖార్జున్, కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఇన్‌చార్జీ సునిత, తదితరులు పాల్గొన్నారు.

**వెల్గటూరు:** సామాజిక ప్రతిబంధకాలను ఛేధించి తొలి ఉపాధ్యాయినిగా నిలిచిన సావిత్రిబాయి పూలే జీవితం మహిళలు సహా అందరికీ ఆదర్శప్రాయమని వెల్గటూరు ఇన్‌ఛార్జి తహసీల్దారు పొనగంటి నవీన్ పేర్కొన్నారు. బుధవారం గుల్లకోట ఉన్నత పాఠశాలలో జనం కోసం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జరిగిన జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. అలాగే రాజారాంపల్లి కూడలిలో నాయిని సత్యనారాయణ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఎండపల్లి, వెల్గటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు.

## నిరంతర విద్యుత్తు సరఫరాపై హర్షం

**బుగ్గారం, న్యూస్‌టుడే:** వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తు సరఫరాను స్వాగతిస్తూ బుధవారం బుగ్గారం పంచాయతీ ఆవరణలో కేసీఆర్, కొప్పుల చిత్ర పటాలకు తెరాస మండలాధ్యక్షుడు జోగినపెల్లి సుచేందర్ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. సర్పంచి శరత్‌చందర్, మైనార్టీ అధ్యక్షుడు జుబేర్, గ్రామ అధ్యక్షుడు పొన్నం సత్తయ్య గౌడ్, శంకర్, ఆర్ఎస్ఎస్ సమన్వయకర్త లింగన్న, గంగయ్య, రామగౌడ్, విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురి దేవస్థానానికి రూ.1.13 లక్షల ఆదాయం

**ధర్మపురి, న్యూస్‌టుడే:** ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి బుధవారం రూ.1,13,576 ఆదాయం సమకూరిందని ఈవో ఎన్.సుప్రియ తెలిపారు. టికెట్ల ద్వారా రూ.80,120, ప్రసాదాల ద్వారా రూ.27,295, అన్నదానం ద్వారా రూ.6,201, మొత్తం ఆదాయం రూ.1,13,576 వచ్చినట్లు చెప్పారు.

## ఎస్సీల ఏబీసీడీ వర్గీకరణ వెంటనే చేపట్టాలి

**ధర్మపురి, న్యూస్‌టుడే:** ఎస్సీల వర్గీకరణను కేంద్రం వెంటనే చేపట్టాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ధర్మపురి తహసీల్దార్ కార్యాలయం వద్ద సంఘం నాయకులు ఆందోళన చేసిన అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షులు కట్ట భువనేశ్వర్, దబ్బెట అశోక్, మోతె లచ్చయ్య, జిల్లపల్లి గంగారం, జిల్లపల్లి రవి, చందోలి శ్రీనివాస్, ఉప్పారపు రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ఎల్లమ్మ పండుగ

**రాఘవపట్నం(గొల్లపల్లి):** రాఘవపట్నంలో రెండు రోజులుగా ఎల్లమ్మ పట్నాలు వైభవంగా జరుగుతున్నాయి. మంగళవారం రాత్రి అమ్మవారికి కుల సంఘంలోని ప్రతి ఇంటి నుంచి బోనాలు సమర్పించారు. బుధవారం ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్, తెరాస నాయకులు, సీఎల్పీ ఉపనేత జీవన్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గౌడ సంఘం పెద్దలు, తెరాస, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## 5న మత్స్యకార మహాగర్జన

**ధర్మారం, న్యూస్‌టుడే:** ఈ నెల 5న శంషాబాద్‌లో నిర్వహించనున్న మత్స్యకార మహాగర్జనకు జిల్లాలోని మత్స్యకారులందరూ తరలిరావాలని సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యనిర్వాహక అధ్యక్షుడు తిరుమల రాజేశం, కార్యదర్శి బొల్లారపు రమేష్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మహాగర్జన గోడపత్రికలను బుధవారం ధర్మారంలో ఆవిష్కరించారు. నాయకులు పిట్టల లక్ష్మన్, ఎంపెల్లి ప్రకాష్, రేండ్ల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.